ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 179 పేజీలు: 10+4 వెల: 8.00


కేంద్రమంత్రికి లోక్‌సభ స్పీకర్ మందలింపు 5లో

విధిలేని పరిస్థితిలోనే స్మార్ట్ మీటర్లు: సిఎం 7లో

## పాతబస్తీ, ఎయిర్‌పోర్టుకు

# మెట్రో పక్కా

### ఇప్పటికే ఆరంభమైన భూ సేకరణ



శనివారం శాసనసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**పాతబస్తీ అంటే ఓల్డ్‌సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ**

2029 నాటికి మెట్రో రైల్ పూర్తి చేసి అక్బరుద్దీన్‌తో వస్తా..

ఆయన కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేస్తే గెలిపించి డిప్యూటీ సిఎం చేస్తా: సిఎం

చివరి శ్వాసదాకా ఎంఐఎంలోనే ఉంటా: అక్బరుద్దీన్

రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధానిని పెద్దన్న అన్నా: అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** పాత బస్తీ, ఎయిర్‌పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే పాతబస్తీకి రెండో దశ మెట్రో నిర్మాణంపై ఎల్‌అండ్‌టి కంపెనీతో చర్చలు జరుపుతున్నా మని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ మాట్లాడుతూ పాత బస్తీకి మెట్రో రైల్ అంశాన్ని లేవనెత్తారు. పాతబస్తీలో మెట్రో రైల్ నిర్మాణం ఎప్పుడు చేపడుతారు? ఎప్పటిలోగా ప్రారంభిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిస్తూ పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో రైల్ నిర్మాణం చేపడుతామన్నారు. రెండోదశకు ఇప్పటికే భూ సేకరణ మొదలుపెట్టామనీ, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కావాలని కోరితే కేంద్ర ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. పాతబస్తీ నిర్మాణాన్ని గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసిందనీ, స్థిరాస్థి సంస్థల భూముల ధరలు పెంచేందుకు ఆ మార్గంలో మెట్రో నిర్మాణం చేపడతామని చెప్పారనీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్డు ఉన్నాయన్నారు. గతబీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో అవసరంలేని మార్గంలో నిర్మాణానికి టెండర్లు పిలిచారనీ, అయితే, ఈ ప్రభుత్వం ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రోను నిర్మించి తీరతామని స్పష్టం చేశారు. 78 కి.మీ.ల మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక ఇచ్చామనీ, నిధులు సమకూరగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తిచేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి పాతబస్తీకి మెట్రో రైల్ నిర్మించి అదే మెట్రో రైల్‌లో అక్బరుద్దీన్‌తో కలిసి పాతబస్తీకి వెళతానని స్పష్టం చేశారు. చంద్రాయణగుట్టలో కాంగ్రెస్ తరఫున ఓబీసి అభ్యర్థిని బరిలో దింపి ఓట్లు అడుగుతానన్నారు. అక్బరుద్దీన్ ఒవైసి చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ బి ఫామ్‌పై కొడంగల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే >>2

## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

**అధికారికంగా వెల్లడి**



**వాషింగ్టన్, జులై 27:** డెమోక్రటిక్ పార్టీ నుంచి అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్ పోటీ ఖరారైంది. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని ఆమె 'ఎక్స్'లో అధికారికంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తుపై సంతకం చేసినట్లు ప్రకటన చేశారు. అన్ని ఓట్లూ పొందేందుకు కృషి చేస్తానని, నవంబరులో ప్రజాబలంతో నడుస్తున్న ప్రచారమే గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కమలాహారిస్ వివిధ పక్షాల మద్దతు కూడగట్టి పోటీలో నిలబడ్డారు. ఇక మాజీ అధ్యక్షుడు బరాక్‌ఒబామా దంపతులు >>2



పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతాకంతో పివి సింధు

## ఒలింపిక్స్‌లో చైనా బోణీ

### తొలి రోజే రెండు 'గోల్డ్'లు

బెల్జియం, జపాన్ సహా నాలుగు దేశాలకు కూడా స్వర్ణాలు

**పారిస్, జులై 27:** పారిస్ ఒలింపిక్స్ పతకాల వేటలోచైనా బోణీ కొట్టింది. పది మీటర్ల ఎయిర్‌రైఫిల్‌మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో చైనా బంగారుపతకం సాధించింది.చైనాకు చెందిన షూటర్లు హువాంగ్‌యుటింగ్, షెంగ్ లియావోలుగోల్డ్ మెడల్‌నున తమ ఖాతాలో వేసుకున్నారు. ఫైనల్ రౌండ్‌లో యుటింగ్; షెంగ్ లియావో జోడీ 16-12 స్కోరుతో దక్షిణకొరియా జంట కెయుమ్ జిహ్యోన్, పార్క్ హజున్‌లను ఓడించి స్వర్ణపతకం సాధించారు. ఈక్రమంలో రెండోస్థానంలో నిలిచిన కెయుమ్ జిహ్యోన్; పార్క్ హజున్ సిల్వర్ మెడల్ మూడోస్థానంతోసరిపెట్టుకున్న కజికిస్తాన్‌కు చెందిన అలెగ్జాండ్రా లీ, ఇస్లామ్ సత్‌పయేవ్‌లకు కాంశ్యపతకం దక్కాయి. మరోవైపు డైవింగ్‌లో కూడా చైనా >>2



## అది వందశాతం వాస్తవ బడ్జెట్

**వచ్చే 20 యేళ్లు అధికారం కాంగ్రెస్‌దే**

హైదరాబాద్‌కు వచ్చే నీళ్లకు గండిపెట్టి గజ్వేల్‌కు తరలించారు

అసెంబ్లీలో డి. సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై27:** అసెంబ్లీలో బడ్జెట్‌పై వివపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. మా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంకెల గారడీ లేదని, వందశాతం వాస్తవ బడ్జెట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరి,గొప్పలకు పోలేదని వివరించారు. పది సంవత్సరాలు పాలన చేసి చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పూర్తి చేయకుండా బిఆర్ఎస్ గాలికి వదిలేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.72వేల కోట్లకు పైగా ప్రతిపాదించామని, నభూతో నభవిష్యత్తుగా హైదరాబాద్ సిటీ అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించిన ఘనత >>2



## నీతి ఆయోగ్ నుంచి మమత వాకౌట్

మాట్లాడుతుండగా మైక్ ఆఫ్ చేశారని నిరసన

బిహార్ సిఎం నితీష్ కుమార్ గైర్హాజర్

సమావేశాన్ని బహిష్కరించిన 'ఇండియా కూటమి'

**న్యూఢిల్లీ,జులై 27:** ఇండియాకూటమినుంచి ఏకైక ముఖ్యమంత్రిగా పాల్గొన్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నీతిఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్ చేసారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్‌చేసారనిఆరోపిస్తూ ఆమెసమావేశంనుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపించారని రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు నా మైక్ ఆపేసారని నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారని, ఎందుకు వివక్ష చూపిస్తున్నారని తానుప్రశ్నించానని మమతా బయటకు వచ్చిన తర్వాత మాట్లాడారు. విపక్షాలనుంచి హాజరయింది తానొక్కరినేనని, తననుకూడా మాట్లాడకుండా వారు ఆపేసారని మిగతా సభ్యుల మాదిరిగానే నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమేనని మమతా ఆరోపించారు. ఇతర సభ్యులు 20 నుంచి 25 నిమిషాలవరకూ మాట్లాడారని తనను మాత్రం మాట్లాడనీయలేదని అన్నారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందకే వస్తుందని భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై బిజెపి స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్‌చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదికచేసుకున్నారని అన్నారు.రాష్ట్రపతిభవన్‌లోని కల్చరల్ సెంటర్‌లోశనివారం నీతి ఆయోగ్‌సమావేశం నిర్వహించారు. >>2

**కేంద్ర, రాష్ట్రాల సమష్టి కృషితోనే 'వికసిత్ భారత్': మోడీ** 5లో

## మేడిగడ్డ ఘటనపై అనుమానం కాంగ్రెస్‌పైనే

**కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై27:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయేలా కాంగ్రెస్ నేతలు ఏద్దైనా చేశారేమో అనే అనుమానం కలుగుతోందని కీలక ఆరోపణలు చేశారు. మూడు పిల్లర్లు కుంగటం అంటే అనుమానం వస్తోందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. నవంబర్‌లో వరద లేదు కదా, అంత పెద్ద వరద వచ్చినప్పుడు కూడా ప్రాజెక్టు ఏమీ కాలేదన్నారు. నా ఉద్దేశ్యం కాంగ్రెస్ నాయకులే ఏదైనా చేసి ఉండాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటిదాకా బాగున్న ప్రాజెక్టు సరిగ్గా నవంబర్‌లో కుంగటం ఏంటీ? అని ప్రశ్నించారు. నాకు ఈ అనుమానం >>2



భద్రాచలం వద్ద శనివారం 52 అడుగులకు చేరిన గోదావరి ప్రవాహం

## ముంపులోనే 50 ఊళ్లు

**భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక, ధవళేశ్వరం వద్ద రెండవ హెచ్చరిక**

ఏటిగట్లపై అధికారులు అప్రమత్తత.. 9 రోజులుగా తగ్గని వరద

రంగంలో దిగిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ దళాలు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

గత వారం రోజులుగా పరవళ్లు తొక్కుతున్న గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద 53 అడుగుల నీటిమట్టం రికార్డు కావడంతో మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా ప్రవహిస్తున్న నీరు భద్రాచలం పట్టణాన్ని ముంచెత్తింది. రాజమండ్రిలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 13 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ నీటి మట్టం 13.90 అడుగులుగా >>2







శనివారం న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ భేటీలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ బివిఆర్ సుబ్రహ్మణ్యం, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, నడ్డా, గడ్కరీ, చౌహాన్ తదితరులు

## మేడిగడ్డ ఘటనపై అనుమానం కాంగ్రెస్‌పైనే

>> ఎప్పటి నుంచో ఉందన్నారు. నిర్మాణంలో లోపం కారణంగా ఏదైనా ప్రమాదం జరిగితే మొత్తం ప్రాజెక్టుకు జరగాలి కదాఅని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ కట్టిన ప్రాజెక్టు కాబట్టి ఏం జరిగినా మరమ్మత్తులు చేయొద్దని ఫిక్స్ అయినట్లున్నారని ఎద్దేవా చేశారు. కేవలం అహం అడ్డొచ్చే మరమ్మతులు చేయడం లేదని మండిపడ్డారు. మేడిగడ్డ పని అయిపోయిందని,కాళేశ్వరం పనికి రాదన్నారని గుర్తు చేశారు. కానీ పంపులు పని చేస్తున్నాయని తెలిపారు. కన్నెపల్లి నుంచి రోజు 3 టిఎంసీలు పంప్ చేయవచ్చని చెప్పారు. ఎన్డీఎస్ఏ నివేదిక పేరు చెబుతూ పంప్ చేయబోమని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. 10 లక్షల క్యూసెక్కుల తాకిడిని తట్టుకొని మేడిగడ్డ నిలబడలేదా? అని ప్రశ్నించారు. 28లక్షల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకుందని చెప్పారు.ఇప్పుడు ఎన్నికలు కూడా లేవని, ఇంకా తమను టార్గెట్ చేస్తే కాంగ్రెస్‌కు ఏమీ లాభమని,రైతుల కోసం ఆలోచించి నీరు విడుదల చేయాలని హితవు పలికారు.

## పాతబస్తీ, ఎయిర్‌పోర్టుకు మెట్రో పక్కా

>> గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని, చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి అక్బరుద్దీన్‌ను గెలిపించుకుంటామనీ, అక్బరుద్దీన్‌కు డిప్యూటీ సిఎం పోస్ట్ ఇచ్చి ఇదే శాసనసభలో నా పక్కనే కూర్చోబెట్టుకుంటానని, ఆయనతోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు, ఈ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ మజ్లీస్ పార్టీలో నేను సంతోషంగానే ఉన్నానని స్పష్టం చేశారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, చివరి శ్వాస వరకు ఎంఐఎం పార్టీలోనే కొనసాగుతానని చెప్పడంతో సభలో సభ్యులు ఆసక్తిగా విన్నారు. పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదనీ, అదే ఒరిజినల్ సిటీ అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకొచినచ హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని, వరంగల్‌ను లండన్‌గా మారుస్తామనీ, కరీంనగర్‌ను న్యూయార్క్‌గా చేస్తామని అబద్దాలు చెప్పి మోసం చేయబోమన్నారు. అంతేకాకుండా తెలంగాణ అభివృద్ధికి నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందనీ, నిధులన్నీ యూపీ, బీహార్, గుజరాత్ రాష్ట్రాలకే కేటాయిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి కేవలం 43 పైసలు మాత్రమే ఇస్తున్నారనీ, అదే బీహార్ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే ఆ రాష్ట్రానికి 7.16 రూపాయలు, యూపీకి 6 రూపాయలు ఇస్తోందని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూసే బాధ్యత ప్రధానిగా మోదీపై ఉందనీ, అందుకే ప్రధాని హోదాలో అధికారిక కార్యక్రమానికి వచ్చినప్పుడు బహిరంగ సభ వేదికగా ఆయనను పెద్దన్న అని సంబోధించానన్నారు. రాష్ట్రానికి నిధులు సాధించడం కోసమే మోదీని పెద్దన్న అని అన్నాననీ, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎవరు ఔనన్నా, కాదన్నా మోదీ దేశానికి ప్రధానమంత్రి...ఆయన అన్ని రాష్ట్రాలకు పెద్దన్న లాంటి వారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని పొగిడితే తనకు వార్డు మెంబర్ బీ ఫాం కూడా రాదనీ, నన్ను ముఖ్యమంత్రిని చేసింది తెలంగాణ ప్రజలు, మా పార్టీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ అని వ్యాఖ్యానించారు. భారతదేశం ఫెడరల్ వ్యవస్థ అనీ, ఈ సిస్టంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవాలంటే చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేయాల్సిందే అన్నారు. కేంద్రం నిధులు ఇవ్వనంత మాత్రాన రాష్ట్రాభివృద్ధి ఆగదనీ, చాలా ఫైనాన్షియల్ సంస్థలు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో హోం శాఖ మంత్రి అమిత్ షా చిన్న పిల్లలను ప్రచారానికి వాడుకున్న అంశంపై ఫిర్యాదు చేసిందే తమ పార్టీ అనీ, పోలీసులు నమోదు చేసిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుందని అక్బరుద్దీన్ చేసిన ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఆయన ఆరోపణల్లో వాస్తవం లేదనీ, కేసును ఉపసంహరించుకున్న అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి తెలిపారు.

## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

>> సైతం హారిస్ మద్దతు ప్రకటించారు. అమెరికాకు ఆమె అద్భుతమైన అధ్యక్షురాలు అవుతారని ఒబామా ప్రశంసించారు. ఈ మేరకు శుక్రవారం ఒబామా, ఆయన సతీమణి మిషెల్.. హారిస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఒక విడియో విడుదలచేశారు. నవంబరులోజరిగే ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించడానికి చేయగలిగినంత సహాయాన్ని చేస్తామని, ఈ పదవికి ఆమె అర్హురాలని తెలిపారు. తొలుత హారిస్‌కు ఒబామా మద్దతు ప్రకటించకపోవడంతో ఆయన ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, ఒబామా దంపతుల మద్దతుతో ఆ ప్రచారానికి చెక్ పడినట్లయింది. మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే.

### నీతి ఆయోగ్ నుంచి
## మమత వాకౌట్

>> ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగినీ సమావేశంలో రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్‌గవర్నర్లు, కేంద్ర మంత్రులతోపాటు నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలే ఈ భేటీకి ప్రధాన అజెండా. విపక్ష పార్టీలకు చెందిన పలువురు సీఎంలు బాయ్‌కాట్ చేయగా మమత మాత్రం హాజరయ్యారు. మరోవైపు ఎన్డీయేలో కీలకభాగస్వామి అయిన జెడియు అగ్రనేత బీహార్‌సీఎం నితీశ్‌ఖుమార్ కూడాఈసమావేశానికి గైర్హాజ రయ్యారు. తనకు బదులుగా డిప్యూటీ సిఎంలను పంపించారు. తన గైర్హాజరుకు గలకారణాలు మాత్రం వెల్లడించలేదు. అయితే మమతాబెనర్జీ మాట్లాడుతున్న సమయంలో గడియారం టైమ్ అయిపో యిందని సూచిస్తోందని మైక్ తనంతతానే ఆగిపోయిందని మైక్ కట్‌చేసారనడం అర్థ రహితమని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తొమ్మిదవ నీతి ఆయోగ్ సమావేశానికి పలువురు విపక్ష పార్టీలకు చెందిన సీఎంలు బాయ్‌కాట్ చేస్తున్నట్లుప్రకటించారు. తొలుత తమిళనాడు సీఎం ఎంకెస్టాలిన్ బాయ్‌కాట్ ప్రస్తావన తీసుకురాగా తర్వాత హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యలు కూడా అదే దారిలో నడిచారు. ఇక ఆమ్ ఆద్మీపార్టీ పంజాబ్ సీఎం భగవంత్‌మాన్; జార్ఖండ్ సీఎంహేమంత్‌సోరెన్, కేరళసీఎం పినరయి విజయన్‌లు సమావేశానికి హాజరుకావడం లేదని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ముంపులోనే 50 ఊళ్లు

>> నమోదైంది. ఇది క్రమంగా పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే చింతూరు పరిధిలోని శబరి నది పొంగి ప్రవహిస్తుండటంతో అనేక గ్రామాలు ముంపులోనే ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం నుంచి వస్తున్న ప్రవాహం పలు గ్రామాలను ముంచెత్తింది. సుమారు 45 గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి. ఉభయగోదావరి జిల్లాల్లో లంకగ్రామాలు వరదపోటుకు గురయ్యాయి. ఏలూరు జిల్లాలో మంత్రులు అనిత, అచ్చెంనాయుడు, నిమ్మలనాయుడు, కొలను పార్థసారధిలో వరద ప్రాంతాల్లో పర్యటించారు. దువ్వ ప్రాంతంలో నీట మునిగిన పంట చేలను మంత్రులు పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. విశాఖ, తూర్పుగోదావరి ఏజన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. అనేక ప్రాంతాల్లో రహదారులపై నుంచి నీరు ప్రవహిస్తోంది. మారుమూల ప్రాంతాలకు తిరిగే ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. బొబ్బర్లంక జలాశయానికి రికార్డు స్థాయిలో నీరు చేరడంతో ఏ క్షణంలోనైనా ఏటిగట్టుకు గండిపడే ప్రమాదం పొంచి ఉందని అధికారులు ప్రకటించారు. గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలను ముందు జాగ్రత్తతో వేసి ఉంచారు. ఈ ప్రాంతంలోని లోతట్టు గ్రామ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. డొంకరాయి జలాశయానికి నీటి ప్రవాహం గణనీయంగా పెరిగింది. దీనితో నాలుగు గేట్లు ఎత్తివేసి పదివేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లపై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దిగువ పోలవరానికి సుమారు 14 లక్షల 12 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. భద్రాచలం కూనవరం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి, తాలిపేరుకు రికార్డు స్థాయిలో నీరు చేరుతోంది. బూర్గంపహాడ్ రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఇల్లెందు, కోయగూడెంలలో కురుస్తున్న భారీ వర్షాలకు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ గనుల్లో వర్షం నీరు చేరడంతో పనులకు అంతరాయం కలిగింది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 13 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తి నిల్వ సామర్థ్యం 20 టిఎంసిలు ఉండగా శనివారం సాయంత్రానికి 17 టిఎంసిల మేర నీరు చేరింది. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో ఇళ్లలోకి నీరుచేరడంతో 200 మంది పునరావాస కేంద్రాలకు తరలించారు. నంది మేడారానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నాలుగు మోటార్ల సహాయంతో గాయత్రి పంప్‌హౌస్‌కు 12 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్న అధికారులు. గాయత్రి పంప్ హౌస్ నుంచి మిడ్‌మానేరుకు ఆరువేల క్యూసెక్కుల జలాలు తరలింపు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు వరద ప్రత్యేక విధుల్లో పాల్గొంటున్నారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూంలు ఏర్పాటుచేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నివారణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని. సహాయక కార్యక్రమాల్లో వారు నిమగ్నమయ్యారని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు వరద బాధిత ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలకు తరలించిన బాధితులకు ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు. వరద ప్రభావం తగ్గే వరకు వారి స్వగ్రామాలకు వెళ్లరాదని హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇక్కడ పలు గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. పడవలను ఏర్పాటుచేసి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రెవెన్యూ. నీటిపారుదల, భారీ నీటి ప్రాజెక్టులు. పంచాయితీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా ఏటి గట్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.



శనివారం కాళేశ్వరం ప్రాజెక్టునుంచి నీటిని మోటార్ల ద్వారా ఎత్తిపోస్తున్న దృశ్యం

## వారం - వర్జ్యం

తేది : 28-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.28
అశ్వని ఉ.11.47
వర్జ్యం ఉ.9.02-10.34,
సా.9.02-10.34
దు.ఉ.సా.5.03-5.55
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**మిథునం:** ఇంటా బయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** - కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది.

**తుల :** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నెమ్మదిగా సాగుతుంది.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**మీనం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వాస్తవ బడ్జెట్

>> కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీ,ఎస్టీల జనాబా దామాషా ప్రకారం ఎన్ని నిధులు వారికి వెళ్తాయో ఈ బడ్జెట్‌లో అన్ని నిధులు కేటాయించామన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.33,124 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.17,056 కోట్లు కేటాయించామని తెలిపారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని పదేళ్ల అధికారంలో ఉన్న గత ప్రభుత్వం చిత్తశుద్దితో అమలు చేసి ఉంటే ఎస్సీ,ఎస్టీల జీవితాలు ఎప్పుడో మారిపోయేవన్నారు. గత ప్రభుత్వం ఇందిరా కాంతి పథకాన్ని గాలికి వదిలేసిందని, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని, రుణాలే లేకుండా చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున వడ్డీలేని రుణాలు ఇవ్వాలని,ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల రుణాలు ఇప్పించాలని ముందుకు వెళ్తున్నామన్నారు. మైక్రో స్మాల్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేసి వారిని అందులో భాగస్వాములు చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో 32,410 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. మరో 35వేల ఉద్యోగాలకు పోటీ పరీక్షలు నిర్వహించేందుకు ప్రక్రియ నడుస్తుందన్నారు. గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 పరీక్ష తేదీలు ప్రకటించామని, ఖాళీలన్నింటిపై జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అసాధ్యం అన్న రుణమాఫీ విషయాన్ని సుసాధ్యం చేశామని, రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పాం,బడ్జెట్‌లో ప్రతిపాదించామన్నారు. ఐదేళ్ల ఆషామాషీగా అధికారంలో ఉండటానికి రాలేదని, ప్రజలకు చెప్పిన ప్రతి వాగ్దానం నెరవేరుస్తామని, మరో 10 ఏళ్లు,ఇంకో 10 ఏళ్లు కూడా కాంగ్రెస్ పార్టీనే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో 2035 వరకు ఎంత కరెంట్ అవసరమో అంత రెడీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను తయారు చేసి ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించాలని సూచించారు. ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదని, రైతు భరోసా అంశాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లామన్నారు. ప్రజలు చేసిన సూచనలతో మార్గదర్శకాలు తయారు చేసి కచ్చితంగా వందశాతం రైతు భరోసాను అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా వాస్తవానికి దూరంగా ఆలోచించి ఉంటే మేము బడ్జెట్ మూడున్నర లక్షల కోట్లకు పైగా పెట్టాల్సి ఉండేదన్నారు.

హైదరాబాద్‌కు రావాల్సిన నీళ్లను మధ్యలోనే గండిపెట్టి గజ్వేల్‌కు తరలించుకుపోయినా ఆనాటి బిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. హైదరాబాద్‌కు వచ్చే నీళ్లను పైపులైన్‌కు రంధ్రం పెట్టి అప్పటి సిఎం కెసిఆర్ గజ్వేల్‌కు తరలించుకుపోయారని డిప్యూటీ సిఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. కొబ్బరి నీళ్లలాగా హుస్సేన్‌సాగర్‌ను ప్రక్షాళన చేసి మారుస్తామని చెప్పి ఎందుకు మార్చలేదని,బిఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీలైన నెరవేర్చారా అని ప్రశ్నించారు. దావోస్‌లో జరిగిన ఎంఒయుల ద్వారా హైదరాబాద్‌లో 45వేల కోట్లకు పైగా పెట్టుబడులు ఈనాడు రావడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకో సిస్టంను అభివృద్ధి చేయడమేనన్నారు. హైదరాబాద్‌కు మణిహారంగా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును 35ఏళ్లకు లీజ్‌కు ఇచ్చి ఆ డబ్బు మొత్తాన్ని ఒకేసారి తీసుకొని బిఆర్ఎస్ పాలకులు దోపిడి చేశారన్నారు. ఔటర్ రింగ్‌రోడ్ లీజ్‌పై విచారణ చేయిస్తామని, అవసరమైతే క్యాన్సిల్ చేస్తామని, బిఆర్ఎస్ నాయకులు వర్రీ కావద్దన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉండి రూ.600 కోట్లు రాజీవ్ ఆరోగ్యశ్రీకి బకాయి పడిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బకాయిలు చెల్లించామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకి రూ.1065 కోట్లు నిధులు కేటాయించామని, ఆరోగ్యశ్రీకి ఎప్పుడూ సరైన నిధులు కేటాయించని బిఆర్ఎస్ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డిసెంబర్ నుంచి ఈనెల జూలై వరకు రూపాయి పెండింగ్ లేకుండా ఆసరా పింఛన్ల నిధులను ప్రతినెల విడుదల చేస్తున్నామన్నారు. కేవలం మూడు నెలల్లోనే రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం సివిల్ సప్లయ్‌లో ఉన్న రూ.500 కోట్లను వసూలు చేస్తున్నామన్నారు. ఎఫ్‌సిఐలో పెండింగ్‌లో ఉన్న రూ.3561 కోట్ల బకాయిలను ప్రజా ప్రభుత్వం తెచ్చుకుందన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీనీ మేము హెరిటేజ్ సంపదగా భావిస్తున్నామని, చారిత్రక కట్టడాలను శుద్ధి చేసి ప్రపంచానికి చూపెట్టబోతున్నామన్నారు.

## చైనా బోణీ

>> స్వర్ణపతకం సాధించింది. కాగా ఒలింపిక్స్‌లోభారత్ ఇంకా ఏ ఒక్క ఈవెంట్‌లోనూ కూడా బోణీ కొట్టకపోగా చైనా మాత్రం రెండు స్వర్ణ పతకాలు సాధించింది. చైనాకు రెండు స్వర్ణంరాగా బెల్జియం రెండు, జపాన్‌కు ఒకటి, కజకిస్తాన్‌ఒకటి, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్‌లు చెరొక పతకం గెలుచుకున్నాయి. మొత్తంగాచూస్తే ఆరుదేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు లభించాయి.

| దేశాలపేర్లు | క్రీడలపేర్లు | స్వర్ణం | రజతం | కాంస్యం |
|---|---|---|---|---|
| భారత్ | | 0 | 0 | 0 |
| చైనా | (డైవింగ్, షూటింగ్) | 2 | 0 | 0 |
| బెల్జియం | (సైక్లింగ్ రోడ్) | 1 | 0 | 1 |
| జపాన్ | (జూడో) | 1 | 0 | 2 |
| కజకిస్తాన్ | (జూడో,షూటింగ్) | 1 | 0 | 1 |
| ఆస్ట్రేలియా | (సైక్లింగ్‌రోడ్) | 1 | 0 | 1 |
| ఫ్రాన్స్ | (జూడో) | 0 | 1 | 2 |
| గ్రేట్‌బ్రిటన్ | (డైవింగ్, సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| యునైటెడ్ స్టేట్స్ | (డైవింగ్,సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| ఇటలీ | (సైక్లింగ్ రోడ్) | 0 | 1 | 0 |
| మంగోలియా | (జూడో) | 0 | 1 | 0 |
| రిపబ్లిక్ ఆఫ్ కొరియా | (షూటింగ్) | 0 | 1 | 0 |
| దక్షిణాఫ్రికా | (రగ్బీ సెవెన్స్) | 0 | 1 | 1 |
| స్పెయిన్ | (జూడో) | 0 | 0 | 1 |
| స్వీడన్ | (జూడో) | 0 | 0 | 1 |

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 601648
2nd Prize Rs.7000/- 29847
3rd Prize Rs.3500/-
10592 29592 30246 45228 45384
47894 62443 64865 78210 91702
4th Prize Rs.200/-
0402 0809 3161 3484 3878
4977 5450 6254 8246 8744
5th Prize Rs.100/-
0010 1869 3174 3524 4372
4460 7182 7306 8332 8527
6th Prize Rs.50/-
0118 1654 3652 6041 7100 8365
0130 1892 3807 6126 7141 8490
0188 2016 3837 6167 7275 8516
0321 2066 3853 6196 7378 8529
0335 2125 3945 6212 7422 8575
0447 2141 4149 6273 7561 8656
0610 2208 4373 6303 7638 8771
0683 2323 4525 6447 7765 8778
0811 2393 5101 6501 7803 8797
0968 2526 5459 6595 7857 9221
0974 2594 5495 6606 7892 9256
1252 2724 5510 6620 7911 9292
1257 2841 5611 6678 8146 9894
1411 2943 5702 6882 8164 9931
1497 2959 5741 6975 8171 9960
1599 3507 5823 6992 8184
1632 3584 5868 7065 8208

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 127314
2nd Prize Rs.7000/- 36428
3rd Prize Rs.3500/-
08043 20453 20739 29888 34443
34751 43416 56222 88052 92985
4th Prize Rs.200/-
1699 1712 3135 4377 4645
6323 6476 7637 7708 9621
5th Prize Rs.100/-
0419 0717 3101 3945 4573
5161 5569 7127 8597 9184
6th Prize Rs.50/-
0013 2376 4965 6252 7869 8966
0186 2537 5004 6301 7897 9009
0537 2979 5125 6391 7907 9040
0561 3023 5151 6392 8004 9055
0591 3034 5306 6567 8029 9073
0710 3103 5371 6593 8100 9116
0780 3170 5452 6621 8135 9129
0928 3182 5498 6849 8269 9321
1031 3344 5513 6915 8301 9490
1449 3451 5580 7303 8317 9495
1472 3848 5633 7377 8383 9561
1616 4030 5700 7417 8472 9749
1691 4222 5758 7503 8579 9807
1833 4487 6025 7546 8605 9839
1885 4571 6087 7556 8628 9927
1966 4746 6224 7657 8671
2267 4958 6248 7676 8768

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 485777
2nd Prize Rs.7000/- 68457
3rd Prize Rs.3500/-
10925 13457 16949 30974 44467
59715 75579 80542 83747 87118
4th Prize Rs.200/-
1216 1922 2253 2586 4234
4441 4459 7483 8098 9083
5th Prize Rs.100/-
1826 3269 3540 5728 5966
6453 7734 8159 8589 9245
6th Prize Rs.50/-
0056 1442 2725 4771 6326 8058
0116 1579 2931 4885 6382 8187
0135 1594 3021 4911 6420 8202
0138 1595 3045 4917 6594 8214
0283 1668 3159 4963 6676 8333
0332 1723 3374 5073 6703 8429
0430 1782 3442 5703 6938 8467
0473 1902 3444 5709 7054 8662
0601 2153 3546 5735 7095 8810
0639 2242 3623 5801 7125 8896
0717 2260 3678 6077 7148 8946
0888 2379 4406 6100 7284 9051
1037 2382 4421 6143 7330 9253
1097 2435 4447 6201 7590 9354
1181 2444 4475 6214 7691 9856
1230 2446 4576 6282 7989
1350 2523 4664 6306 8021

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 754269
2nd Prize Rs.7000/- 40122
3rd Prize Rs.3500/-
01448 03497 21301 25450 27618
62864 78026 84055 93070 97057
4th Prize Rs.200/-
1983 2194 2392 2869 5470
5680 8276 8520 8953 9576
5th Prize Rs.100/-
0501 1991 4560 4711 6500
6566 6965 7024 7735 8425
6th Prize Rs.50/-
0032 1569 2904 4335 6505 8696
0104 1601 3086 4375 6701 8754
0256 1845 3209 4597 6778 8820
0381 1847 3287 4618 7124 8908
0450 1897 3336 4669 7165 8949
0544 1963 3375 4728 7267 9078
0546 1977 3381 4762 7324 9095
0616 2112 3422 4954 7369 9340
0648 2169 3532 5043 7470 9429
0720 2192 3680 5045 7582 9432
0781 2217 3720 5359 7599 9590
0878 2330 3839 5406 7613 9661
1095 2424 3853 5492 7792 9706
1124 2460 3941 5566 8513 9778
1163 2534 4002 5829 8528 9965
1330 2603 4156 6109 8666
1553 2776 4320 6456 8685

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 426721
2nd Prize Rs.7000/- 81876
3rd Prize Rs.3500/-
02356 02993 04760 28870 37105
52750 55570 71266 73915 81422
4th Prize Rs.200/-
0060 1364 2021 3340 4201
5069 5983 6621 7478 7577
5th Prize Rs.100/-
1115 1120 3098 3959 4918
5755 7259 7770 8584 8983
6th Prize Rs.50/-
0016 1807 3758 5311 6709 8470
0176 1845 3807 5325 6803 8490
0241 2003 3965 5326 6810 8501
0256 2051 4050 5520 6977 8551
0308 2197 4060 5523 7125 8558
0311 2231 4086 5550 7148 8723
0378 2418 4299 5600 7154 8820
1107 2507 4487 5706 7210 8883
1135 2668 4491 5711 7416 8933
1183 2759 4606 5746 7540 9016
1285 2843 4682 5834 7580 9099
1310 2921 4880 6133 7739 9416
1366 2969 4940 6260 7901 9712
1404 2991 4997 6299 8210 9826
1589 3048 5021 6404 8244 9937
1663 3212 5058 6418 8384
1697 3665 5092 6599 8457

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 757344
2nd Prize Rs.7000/- 03031
3rd Prize Rs.3500/-
10153 15661 19155 32861 45583
61554 74982 76573 77045 80413
4th Prize Rs.200/-
0150 0810 0972 3221 3648
4762 5161 7324 8219 9620
5th Prize Rs.100/-
1349 1654 5561 6440 6844
6992 7347 8195 9182 9438
6th Prize Rs.50/-
0390 1925 3486 5286 7043 8733
0405 1959 3494 5375 7064 9040
0789 2240 3589 5447 7090 9085
0808 2264 3665 5635 7092 9087
0859 2566 3931 5694 7138 9128
1107 2679 3996 5698 7151 9131
1151 2855 4062 5848 7487 9206
1162 2909 4217 5866 7686 9242
1180 3126 4269 6021 7787 9276
1203 3136 4303 6025 7980 9461
1220 3186 4316 6153 8256 9610
1233 3202 4754 6261 8335 9625
1528 3217 4902 6554 8413 9878
1537 3264 4959 6608 8436 9961
1588 3265 4975 6918 8448 9969
1638 3279 5028 6935 8452
1723 3430 5196 6984 8490

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 826603
2nd Prize Rs.7000/- 43316
3rd Prize Rs.3500/-
06107 07761 11515 29674 37322
38564 40183 43936 44945 59929
4th Prize Rs.200/-
0674 3228 3396 6723 7252
7356 7384 8750 9061 9395
5th Prize Rs.100/-
0854 0975 1222 3842 4538
5581 6064 8757 9129 9503
6th Prize Rs.50/-
0098 1859 3676 5520 7106 8667
0140 1942 3686 5569 7138 8780
0222 1948 3848 5574 7271 8959
0236 1956 4100 5617 7318 8982
0376 2068 4779 5677 7382 9017
0612 2071 4902 5699 7471 9098
0789 2176 4905 5773 7495 9119
0870 2288 4969 5808 7545 9254
1106 2570 4999 6324 7650 9420
1113 2830 5052 6385 7656 9429
1189 2967 5055 6399 7763 9552
1332 3142 5088 6418 7863 9858
1541 3360 5101 6557 8173 9951
1547 3412 5154 6592 8240 9955
1651 3635 5306 6663 8295 9994
1652 3666 5326 6926 8406
1810 3670 5345 7071 8440

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 482630
2nd Prize Rs.7000/- 67736
3rd Prize Rs.3500/-
04194 12242 24973 29953 42517
48366 57692 61599 71109 71838
4th Prize Rs.200/-
1013 2200 2365 3359 4281
4566 5512 7096 7772 9793
5th Prize Rs.100/-
0592 1634 1841 2972 3872
6194 7129 8412 8839 9562
6th Prize Rs.50/-
0013 2070 3709 5261 7194 8954
0178 2210 3736 5269 7239 9033
0258 2223 3803 5399 7321 9104
0293 2225 3979 5405 7580 9146
0435 2335 4034 5442 7587 9152
0550 2397 4137 5447 7631 9520
0572 2417 4290 5556 7788 9529
0585 2543 4378 5654 7839 9581
0961 2631 4379 5699 8192 9661
0973 2707 4634 5778 8238 9668
0986 2969 4677 5810 8263 9723
1153 3110 4715 5988 8266 9805
1268 3119 4813 6003 8499 9811
1443 3480 4859 6160 8734 9925
1519 3486 4960 6192 8781 9945
1798 3606 5041 7011 8788
1799 3625 5125 7098 8865

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 126905
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15228 26205 37455 48233 59534
59836 61687 72786 83962 94505
4th Prize Rs.200/-
0043 1321 1523 3953 4313
6734 6785 6932 7025 8072
5th Prize Rs.100/-
3827 4706 5385 5616 5920
6257 8232 8356 8477 9011
6th Prize Rs.50/-
0126 2094 3474 4722 6445 8234
0190 2129 3481 4753 6658 8267
0256 2321 3513 4889 6821 8328
0263 2366 3595 4918 6894 8364
0353 2487 3629 4931 6955 8559
0374 2585 3739 4936 7046 8684
0440 2611 3817 5066 7163 8847
0585 2653 3926 5140 7239 8848
0821 2962 4041 5390 7332 8958
0863 2999 4110 5494 7438 9084
0915 3049 4295 5515 7459 9284
1193 3287 4303 5534 7717 9422
1207 3328 4461 5547 7770 9643
1334 3345 4496 5912 7915 9678
1642 3434 4552 5921 8093 9946
1778 3444 4572 6136 8213
1904 3471 4720 6444 8214

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 836866
2nd Prize Rs.7000/- 69501
3rd Prize Rs.3500/-
14975 25611 36210 47367 58746
69729 71775 82144 82571 93280
4th Prize Rs.200/-
1702 2783 3417 6001 6118
6215 6589 7526 9721 9778
5th Prize Rs.100/-
0111 1186 3387 4505 4709
5987 7785 8136 8446 9985
6th Prize Rs.50/-
0058 1178 2913 5342 6780 8876
0215 1179 3298 5450 6943 9058
0346 1189 3318 5555 7052 9097
0404 1255 3597 5561 7068 9235
0410 1301 3831 5626 7497 9319
0461 1394 3978 5666 7601 9368
0478 1465 4053 5730 7675 9390
0491 1548 4078 5909 7760 9434
0536 1594 4263 5984 7880 9481
0602 1604 4279 5990 8195 9619
0679 1743 4404 6064 8304 9693
0706 2065 4425 6373 8310 9748
0784 2154 4522 6426 8353 9777
0804 2223 4537 6451 8458 9837
0815 2395 4568 6459 8468 9963
0895 2657 5192 6720 8550
0921 2749 5201 6741 8630

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:27/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 375677
2nd Prize Rs.1000000/- 274205
3rd Prize Rs.7000/- 93310
4th Prize Rs.3500/-
02952 11931 12785 14951 22748
60573 80362 82625 83880 87252
5th Prize Rs.200/-
0787 2326 2374 3061 3540
4750 6129 7783 7875 8135
6th Prize Rs.100/-
0957 1288 1362 2126 2694
4411 6063 6637 8227 8950
7th Prize Rs.50/-
011 142 256 319 415
541 655 771 823 947
8st Prize Rs.100000/- 375677
9st Prize Rs. 50000/- 75677
10st Prize Rs. 30000/- 5677
11st Prize Rs. 1000/- 677
12st Prize Rs. 100/- 77
13st Prize Rs. 10/- 7

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 108054
2nd Prize Rs.1000000/- 691471
3rd Prize Rs.7000/- 74787
4th Prize Rs.3500/-
18221 29903 31862 34439 52790
62010 65054 73850 91752 94998
5th Prize Rs.200/-
0276 2500 2996 3028 4338
4623 4918 5470 7786 9045
6th Prize Rs.100/-
0184 2203 2779 3316 5456
5586 5640 5644 5840 6001
7th Prize Rs.50/-
011 190 230 380 478
506 671 760 823 990
8st Prize Rs.100000/- 108054
9st Prize Rs. 50000/- 08054
10st Prize Rs. 30000/- 8054
11st Prize Rs. 1000/- 054
12st Prize Rs. 100/- 54
13st Prize Rs. 10/- 4

# దేశ ప్రజలందరి అభివృద్ధి, సంక్షేమమే కేంద్రం లక్ష్యం

## బడ్జెట్‌లో రైతుల శ్రేయస్సుకు ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** దేశప్రజలందరి అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ 2024-25 రూపొందించడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రధాని మోడి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్ఎంఈలు, మధ్యతరగతిపై ప్రధాని దృష్టి సారించారన్నారు. దేశ ప్రజలందరి అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం ప్రధాని మోడి కృషి చేస్తున్నారని, బడ్జెట్‌లోన రైతుల శ్రేయస్సు కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. గత యుపిఎ ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అ మలు చేయ లేదన్నారు. తెలం గాణలో బిఆర్ఎస్ ప్ర భుత్వం పిఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదన్నారు. దేశంలోనే అతి పెద్ద పథకం పిఎం గరీబ్ కళ్యా ణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్‌ను మరో ఐదు సంవత్స రాలకు పొడగించడం గొప్ప విషయం అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వాతావరణానికి అనుగుణంగా కొత్తగా 109 అధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతుల సాగుకోసం విడుదల చేయబడతాయన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.5,336 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్‌లు అమృత్ భారత్ స్టేషన్‌లుగా అభివృద్ధి చేయబడుతాయన్నారు. గేమ్ చేంజర్‌గా నిలిచే హైదరాబాద్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుతో సహా రూ.60వేల కోట్ల విలువైన రహదారులను తెలంగాణ నిర్మించడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్ల విస్తరణ చేస్తామన్నారు. రామగుండంలో ఎరువుల కర్మాగారాన్ని పునరుద్దించామన్నారు. గతంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పిఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదన్నారు. తెలంగాణ సిఎం నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రికి ఏవైనా విబేధాలు ఉంటే తన అభిప్రాయాన్ని నీతి అయోగ్ సమావేశానికి హాజరై తెలిపాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించినందునే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వారి స్థానం ప్రజలు తెలియజేసేలా తీర్పు నిచ్చారన్నారు.

# పదోన్నతులు పొందని 600 మంది పండిట్, పిఇటిలకు ప్రమోషన్లు ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టరేట్ ముందు ఉపాధ్యాయుల ధర్నా

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల్లో భాగంగా పదోన్నతులు పొందని 600 మంది పండిట్, పీఈటీలకి ప్రమోషన్స్ ఇవ్వాలని పండితులు, పీఈటీలు డిమాండ్ చేశారు. పదోన్నతులు పొందని పండిట్స్, పీఈటీలు శనివారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. బి సురేష్, మల్లేష్‌ల అధ్వర్యంలో ధర్నా జరగగా.. టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మద్ధతుగా పాల్గొన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను చిన్నచూపు చూస్తే ఇపుడు రేవంతన్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకి గత 10 సంవత్సరాలలో జరగని న్యాయాన్ని చేసి చూపిస్తుందన్నారు. ఒకటవ తేదిన జీతాలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేయని సాహసం చేసి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులకి పదోన్నతులు, బదలీలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 10,500 మంది పండిట్, పీఈటీ పోస్టులు అప్‌గ్రేడ్ చేసి 8500 మంది పండిట్, పీఈటీలకి పదోన్నతులు ఇవ్వగా.. మరికొంత మంది మిగిలారని గుర్తు చేశారు. రోస్టర్ పాయింట్ల కారణంగా సుమారు 600 మంది పండిట్, పీఈటీలు పదోన్నతులు పొందలేకపోయారని అన్నారు.

# అప్పుడే ప్రభుత్వం పడిపోవాలని కోరుకోవడం సరికాదు

### తల తాకట్టు పెట్టయినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### అసెంబ్లీలో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందనీ, అప్పుడే ప్రభుత్వం పడిపోవాలని కోరుకోవడం సరికాదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు ప్రస్తుతం కాంగ్రెస్ చేయదని భావిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలకు నిధులను సమకూర్చే బాధ్యత సైతం సీఎం రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ గుర్రంపై స్వారీ చేస్తున్నారనీ, ఆయన దానికి వాత పెడతారా ? లేక దానిపై నుంచి కింద పడతారా ? అన్నది వేచి చూడాల్సి ఉందని వ్యాఖ్యానించారు. తల తాకట్టు పెట్టయినా సరే ఇచ్చిన హామీలను సీఎం నెరవేర్చాల్సిందేనన్నారు. ప్రతీ ప్రభుత్వానికి ఒక సాగునీటి ప్రాజెక్టు ఏటీఎం మాదిరి తయారైందనీ, అయితే, గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఖర్చును పెంచడం చూస్తే అది నిజమేనని అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో ఎంతో మంది నష్టపోయారనీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సవరించి ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కూనంనేని విజ్ఞప్తి చేశారు.



**హరీశ్‌రావు.. నా వర్జినాలిటీ మీకు తెలియదు.. నా జోలికి రాకండి!**

కాగా, కూనంనేని మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు లేచి కూనంనేనికి ఎంత సమయం ఇచ్చారు? ఆయన ఎంతసేపు మాట్లాడారో వివరాలు వెల్లడించాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. దీంతో కూనంనేని జోక్యం చేసుకుని అది మీకు అనవసరం.. నేనే మాట్లాడేటప్పుడు మీరు జోక్యం చేసుకోవద్దని సునిశితంగా హెచ్చరించారు. హరీశ్‌రావు నా వర్జినాలిటీ ఇంకా మీకు తెలియదు, నేను ఇంకా అన్ని విషయాలు మాట్లాడితే బాగుండదు.. నా జోలికి రాకండి, నీకే నష్టం అని అనడంతో వెంటనే స్పీకర్.. హరీశ్‌రావును కూర్చోమని అనడంతో కూనంనేని తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# కేంద్ర మంత్రులు ఏం తెచ్చారు?

### హైదరాబాద్ నగరాభివృద్ధికి నిధులు తీసుకురాలేని వాళ్లకు కేంద్రమంత్రులుగా ఉండే అర్హత లేదు

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. అందుకే నీతిఆయోగ్ బహిష్కరణ

### రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** తెలంగాణ వార్షిక బడ్జెట్‌లో హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించడం హర్షణీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. హైదరాబాద్ నగరం నుంచి కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా తేలేకపోయారని విమర్శించారు. రెండు సార్లు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు తేవడంలో విఫలమయ్యారనీ, అలాంటి వారికి కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదని పేర్కొన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వడం లేదని మేం అంటుంటే బీజేపీ నేతలు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారనీ, కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ అభివృద్ధికి ఇప్పటికైనా నిధులు కేటాయించాలని ప్రధాన మంత్రి మోదీపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వంపై ఉందనీ, ఇప్పటికైనా కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరాభివృద్ధికి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిన నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలిపామని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తయిందనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగిందన్నారు. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు బీఆర్ఎస్ నేతలు వెళ్లారనీ విమర్శించారు. రైతులను కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని సెలవుదినంగా ప్రకటించాలి

### సిఎం రేవంత్‌రెడ్డిని కోరిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9వ తేదిన ప్రత్యేకంగా సెలవుదినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంత్రి సీతక్క కోరారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రిని రేవంత్‌రెడ్డిని మంత్రి సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఆదివాసుల హక్కులు పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. Protecting the Rights of Indigenous Peoples in Voluntary Isolation and Initial Contact థీమ్ 2024లో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జరుకోనున్నారు.

# 13 మంది డిఎస్‌పిలకు అదనపు ఎస్‌పిలుగా పదోన్నతులు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో డిఎస్‌పిలుగా వున్న 13 మందికి అదనపు ఎస్‌పిలుగా పదోన్నతులు కల్పిస్తూ హోం శాఖ ప్రత్యేక కార్యద ర్శి రవి గుప్తా శనివారం ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతులు అందుకున్న వారిలో సిఐడిలో వున్న కె. శంకర్, ఉపేంద్ర రెడ్డి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో వున్న ప్ర తాప్ కుమార్, విశ్వప్రసాద్, ఎసిబిలో వున్న శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, పిటిసి అంబర్‌పేట్‌లో వున్న వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో వున్న నర్సయ్య, నిజామాబాద్ సిసిఎస్‌లో వున్న కిషన్, పోలీసు అకాడమిలో వున్న మహమ్మద్ మజీద్, ఆర్మూర్ ఎసిపిగా వున్న బసవా రెడ్డి, సైబరాబాద్ సిఐ సెల్‌లో వున్న పుల్లయ్య లు వున్నారు. వీరందరిని డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కాగా పదోన్నతులు అందుకున్న వారంతా 1995 బ్యాచ్ ఎస్ఐలు కావడం గమనార్హం.

# లైంగికదాడుల కేసుల్లో 12 మంది నేరగాళ్లకు కఠిన శిక్షలు

### ఇద్దరికి జీవిత ఖైదు, ఒకడికి 25 యేళ్లు, ఐదుగురికి 20 యేళ్ల శిక్ష

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడుల కేసుల్లో ఈ ఏడాది ఇప్పటి వరకు 12 మంది నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) విజయం సాధించింది.

ఇందులో ఇద్దరు నేరగాళ్లకు జీవిత ఖైదు, మరొకడికి 25 సంవత్సరాలు, ఐదుగురికి 20 ఏళ్లు, ఒకడికి ఐదేళ్లు, ముగ్గురికి ఏడాది పాటు జైలు శిక్షలు పడ్డాయని డబ్ల్యుఎస్‌డబ్ల్యు అదనపు డిజి శిఖా గోయల్ శనివారం మీడియాకు తెలిపారు.

శిక్ష లు పడ్డ కేసుల్లో హైదరాబాద్‌లో ఆరు కేసులు (ఇందులో రెండు కేసుల్లో జీవిత ఖైదు, ఒక కేసు 25 ఏళ్ల ఖైదు, ఒక కేసులో 20 ఏళ్లు, రెండు కేసుల్లో ఏడాది జైలు శిక్ష), జగిత్యాలలో మూడు (ఇవి 20 ఏళ్ల జైలు శిక్ష), కరీంనగర్ ఒక కేసు (25 ఏళ్ల ఖైదు), రాచకొండ ఒక కేసు (ఏడాది జైలు శిక్ష) వున్నట్లు ఆమె తెలిపారు.

నేరగాళ్లకు శిక్షలు పడేలా చేసిన పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఈ సందర్భంగా శిఖా గోయల్ అభినందించారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తమ విభాగం అంకిత భావంతో పనిచేస్తోందని ఆమె తెలిపారు.

# కేంద్రం పదేళ్లలో తెలంగాణకు రూ.10లక్షల కోట్లు కేటాయించింది

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించిందని కొందరు అవాక్కులు చవాక్కులు పలుకుతున్నారు ... కేంద్రం గత 10ఏళ్ళలో రూ.10లక్షల కోట్లకు పైగా తెలంగాణకు



నిధులిచ్చింది వాస్తవం కాదా ..? అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బండి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌పై, రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు కేటాయించి నిధులను వివరించారు. 11వేల కోట్ల వ్యయంతో యూనిట్లు పూర్తి చేసి ఇప్పటికే 1600 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేస్తోంది నిజం కాదా అని, మరో 3 యూనిట్ల నిర్మాణం కోసం పవర్ పర్చేస్ అగ్రిమెంట్ (పీపీపీ) చేసుకోవాలని కోరుతున్నా నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. కమీషన్‌ల కోసం కక్కుర్తి పడి ప్రైవేటు సంస్థల నుంచి కరెంటు కొనుగోలు చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. రూపాయి కరెంట్‌కు రూ.6 ఖర్చు చేసి ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయానికి, వ్యయానికి పొంతన లేకుండా ఉన్న రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదని ఆరోపించారు. రైతు భరోసా సొమ్ము, నేతన్నల ఆకలి మరణాలు, ఆటోడ్రైవర్‌లకు రూ.12వేల ఆర్థిక సహాయం మాటేంటని ప్రశ్నించారు. కేసిఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని, ఆరు గ్యారెంటలను అమలు చేయలేక కేంద్రాన్ని బదనాం చేసే కుట్ర పన్నుతుందని, రానున్న రోజుల్లో కేసిఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని బండి సంజయ్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. నీతి అయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి దుమ్మా కొట్టడం దుర్మార్గమని అన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలా డుతున్నారని ఎద్దేవా చేశారు. హిందూ సనాతన ధర్మాన్ని అవమానించేలా కేటీఆర్ ప్రవర్తిస్తున్నాడని, దేవుడిని అవమానించడం తప్ప బీఆర్ఎస్ నేతలు సాధించిందేమి లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులిస్తున్న పథకాలకు మోడీ ఫోటో పెట్టి తీరాల్సిందేనని హితవు పలికారు.

# తల్లిని చంపిన తనయుడు

### అనంతరం ఉరేసుకొని తానూ ఆత్మహత్య

### విచారణ చేపట్టిన డిఎస్పీ, త్రీటౌన్ సిఐ



తులజా కుమారి పాసి (ఫైల్)



వినయ్‌కుమార్ పాసి (ఫైల్)

**కొత్తగూడెం క్రైం, జులై 27, ప్రభాతవార్త:** 'గత ఏడాది నుంచి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న యువకుడు తనకు సర్జరీ చేసే సమయంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తన తర్వాత తల్లిని ఎవరు చూసుకుంటారని మనోవేదనకు గురైన యువకుడు... తన తల్లి ఆరోగ్య పరిస్థితిని మనసులో ఉంచుకొని ఉంటే నేనూ... నా తల్లి ఉండాలి... లేకపోతే ఇద్దరం పోవాలి అని నిర్ణయించుకొని... నిద్రలో ఉన్న తల్లిని హత్య చేసిన తర్వాత తాను కూడా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.." నవమాసాలు కనిపెంచిన తల్లిని ఒంటరిగా వదిలి వెళ్లాలంటే మనస్సొప్పుకోక... తాను ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన తల్లిని ఎవరూ చూడటం లేదని, ఒకవేళ తనకేమైనా అయితే ఎవరు చూస్తారని ఎప్పుడు దిగాలు పడేవాడు. తన తల్లిని ఎలా అనాధగా వదిలి ఈ లోకం నుంచి వెళ్లిపోవాలి... ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తల్లిని కూడా వెంట తీసుకెళ్లాలని దృడంగా అనుకొని ఉంటాడు ఆ కొడుకు. అందుకే ఒక్కక్షణం కసాయిగా మారాడు. అసలు తాను ఏం చేస్తున్నాడో కూడా తెలియని పరిస్థితికి వచ్చేశాడు.... తల్లికంటే ముందు తాను చనిపోతే ఎలా అనుకున్నాడో ఏమో కానీ... నిద్రలోనే తల్లిని చంపేసి... ఆ తర్వాత తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇదంతా శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. శనివారం తెల్లవారు జామున ఇది చూసిన వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి...

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డకు చెందిన తులజా కుమారి పాసీ (55) గత ఐదేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతున్నాడు. ఆమె కుమారుడు వినయ్‌కుమార్ పాసి (28) తల్లి వద్దనే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. అయితే గత ఏడాది నుంచి వినయ్‌కుమార్ పాసి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపద్యంలో వినయ్‌కుమార్‌కు చిన్న సర్జరీ చేస్తే ఆరోగ్యం బాగుపడుతుందని డాక్టర్లు చెప్పగా మృతుడు ఆ మాటలు విన్నాడు. అప్పటి నుంచి సర్జరీ చేస్తే తాను బ్రతుకుతానో, చస్తానో తెలియదు కానీ ఒకవేళ చచ్చిపోతే నా తల్లిని ఎవరు చూసుకుంటారని ఎన్నో రోజులుగా మనోవేదన చెందుతున్నాడు. అయితే గత రెండు మూడు రోజులుగా బస్తీలోని వారితో ఒక వేళ తనకు ఏమైనా జరిగితే తన తల్లిని ఎవరు చూసుకుంటారని, ఉంటే ఇద్దరం ఉండాలని, లేకపోతే ఇద్దరు పోవాలని చెప్పు ఉండేవాడు. ఈ నేపద్యంలోనే శుక్రవారం రాత్రి తల్లిని హతమార్చి తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై డీఎస్పీ రెహమాన్, త్రీటౌన్ సీఐలు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడి అక్కడ హారతి పాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగస్టు 8 నుంచి ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్

### 31న నోటిఫికేషన్ జారీ

### ఆగస్టు 30న సీట్ల కేటాయింపు

### అడ్మిషన్ల కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సె లింగ్ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 31న జారీ చేయనున్నారు. ఎడ్ సెట్, పీఈ సెట్‌ల అడ్మిషన్ల కమిటీ సమావేశం శనివారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు హాజరయ్యారు.

**ఆగస్టు 8 నుంచి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్**

ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 31న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఆగస్టు 8 నుంచి 20 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఆగస్టు 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు.

కౌన్సెలింగ్‌కి అర్హుల వారి జాబితాను ఆగస్టు 21న ప్రకటిస్తారు. ఆగస్టు 22, 23 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 24న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఆగస్టు 30న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు.

# భద్రాద్రి వద్ద గోదావరి ఉగ్రరూపం

### మూడో ప్రమాద హెచ్చరిక జారీ

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మూడో ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. శనివారం ఉదయం 6 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి 50.9 అడుగుల వద్ద ఉంది. మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగు పెరిగింది. సాయంత్రం 4 గంటలకు గోదావరి 53 అడుగులు చేరడంతో మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ఇది క్రమేపీ పెరుగుతూ వచ్చిరాత్రి 7 గంటలకు 53.6 అడుగులకు చేరుకుంది. గోదావరి ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో భద్రాచలం స్నానఘట్టాలు నీటమునిగాయి. కళ్యాణకట్ట చుట్టూ వరద నీరు చేరింది. భద్రాచలం పట్టణంలోని లోతట్టు ప్రాంత కాలనీవాసులను అధికారులను పునరావాస ప్రాంతాలకు తరలించారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఎటపాక ప్రధాన రహదారిపై కూడా వరద నీరు చేరింది. దుమ్ముగూడెం మండలం తూరుబాక, బుర్రవేముల, పర్ణశాల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో భద్రాచలం - దుమ్ముగూడెం - చర్ల తదితర మండలాలకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో ఆయా మండలాల ప్రజలు సమీప అటవీ ప్రాంతాల గుండా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. బూర్గంపహాడ్ మండలం సారపాక, నాగినేనిప్రోలు మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకుంది. దీంతో సారపాక, బూర్గంపహాడ్ మధ్య రాకపోకలు స్థంభించాయి. అదేవిధంగా బూర్గంపహాడ్ - కుక్కునూరు మధ్య పలు చోట్ల రహదారిపైకి వరద నీరు రావడంతో ఆయా మార్గాల గుండా రాకపోకలు స్తంభించాయి. కుయ్యుగూరు, కళ్ళేరు మధ్య రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ - ఆంధ్ర - ఒడిస్సా మధ్య రాక పోకలు స్తంభిం చాయి. చింతూరు మండలం చట్టి వద్ద కూడా రహదారిపైకి వరద నీరు చేరుకోవ డంతో ఆంధ్ర, తెలంగాణ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. కూన వరం, వీ.ఆర్.పురం తదితర మండలాలకు రాకపోకలు సాగలేదు. ఇలా భద్రాచలం ఏజెన్సీతో పాటు సమీప ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ తదితర సరిహద్దు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రజలు ఎక్కడికక్కడ ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో శనివారం ప్రాజెక్టు అధికారులు 25 గేట్ల ఎత్తి 1,25,381 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. దీంతో చర్ల మండలం తాలిపేరు లో లెవెల్ చప్టా నీట మునిగింది.

# సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేయడం శుభపరిణామం

### ఎపి సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ ఉద్యోగులపై గత వైసిపి ప్రభుత్వం నమోదు చేసిన కేసులను ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రక టన చేయడం శుభపరిణామమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయ కులు అన్నారు. గత ప్రభుత్వ హయాం లో తీసుకువచ్చిన జిపిఎస్ చట్టాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పున:ప్రవేశ పెట్టాలని తద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చినట్లువుతారన్నారు. నాలుగులక్షలమంది సిపిఎస్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల శనివారం సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చీర్లకిరణ్, వంకీ పురం పవన్, మురళి, గుంటూరురేఖ, హేమంత్, మణికంత, చలపతి, సునీల్‌కుమార్‌యాదవ్, ధరణికుమార్, గోపీకుమార్‌రెడ్డి, అంకయ్య, తేజస్విని, ఉష,భాను తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సంక్షేమానికే పెద్దపీట

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

కేంద్ర,రాష్ట్ర పూర్థి స్థాయి బడ్జెట్‌ల ప్రతిపాదనలలో సంక్షేమ, అభివృద్ధిలకే పెద్దపీఠ వేశారు. వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా మోడీసర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో మూడో విడత ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో నవ సూత్రావళిని ఆవిష్కరించింది. ఉద్యోగ, ఉపాధి కల్పన నేటి లక్ష్యమని ఉద్ఘాటించింది. తొమ్మిది ప్రాధాన్యాంశాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా అన్నివర్గాల ప్రజలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది.ఈ మేరకు 48.2లక్షల కోట్ల అంచనాలతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి వార్షిక పద్దును ఈనెల 23న కేంద్రం పార్లమెంటుకు సమర్పించింది. మూడో విడత మోదీ సర్కార్ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ,ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూరాబడులు 31.3లక్షల కోట్లుగా పేర్కొన్న ఆర్థిక మంత్రి మూలధన రాబడులను రూ.16.9లక్షల కోట్లుగా వివరించారు.రెవెన్యూ వ్యయాన్ని రూ.37.1లక్షల కోట్లుగా వివరించారు. మూలధన వ్యయం రూ.15లక్షలు కోట్లు అని పేర్కొన్నారు. రెవెన్యూలోటు జీడీపీలో 4.9శాతంగా ఉంటుందని వివరించారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణరంగానికి రూ.4,54,773 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలోఉత్పాదకత, ఉద్యోగకల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం,పట్టణాభివృద్ధి,ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను భారీగా పెంచేందుకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. వచ్చేఐదేళ్లలో సుమారు నాలుగు కోట్ల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించిన మంత్రి సామాజిక న్యాయాన్ని, బలోపేతం చేసేందుకు పలు చర్యలను ప్రతిపాదించారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోని పేద,మధ్యతరగతి వర్గాల అర్బన్ హౌసింగ్‌కు ఆర్థిక చేయూత అందించేందుకు రూ.2.2లక్షల కోట్లప్యాకేజీని ప్రకటించారు. ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై వడ్డీరాయితీని అందిస్తామని పేర్కొన్నారు. రుణ మంజూరు వ్యవస్థలు,ఎంఎస్‌ఎంఈ సర్వీసుల వంటి మొత్తం 7విభాగాల కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా అప్లికేషన్లను డెవలప్‌చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందన్నారు. మహిళల పేరు మీదనే కొనే ఆస్తులపై పన్నును తగ్గిస్తామని పేర్కొన్నారు. ఇంటి అద్దెల ద్వారా వచ్చే




ఆదాయాన్ని ఇకపై 'ప్రాఫిట్స్ అండ్ గెయిన్స్ ఆఫ్ బిజినెస్ ఆర్ ప్రొఫెషన్' విభాగంలో పరిగణించరని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. వాటిని 'ఇన్‌కమ్ ఫ్రం హౌస్ ప్రాపర్టీ' అనే ప్రత్యేక విభాగంలో చేరుస్తారని వెల్లడించారు. స్థిరాస్తిని విక్రయించే వ్యక్తుల సంఖ్య దాన్ని కొనుగోలు చేసే వ్యక్తుల సంఖ్య ఆధారంగా మొత్తం లావాదేవీపై టిడిఎస్‌ను ఇకపై విధిస్తారని నిర్మల ప్రకటించారు. బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్స్ నిషేధ చట్టం-1988లోనూ కీలక సవరణలను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. బినామీదారుడిగా ఉన్నవ్యక్తి దర్యాప్తు సంస్థల ఎదుట నిజాన్ని ఒప్పుకుంటే జరిమానా,శిక్షల నుంచి మినహాయింపు కల్పించే నిబంధనను చట్టంలో చేరుస్తామని ఆమె ప్రతిపాదించారు. బినామి ఆస్తులను దర్యాప్తు సంస్థలు అటాచ్ చేసే విషయంలో హేతుబద్ధమైన కాల పరిమితిని కూడా కొత్తగా నిర్దేశించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట వేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కార్ కట్టుబడి ఉందని పేర్కొంటూ ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు ప్రకటించారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని



మంత్రి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇక, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామని తెలిపారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించామని వివరించారు. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు జరిపి,తెలంగాణపై వివక్ష చూపించారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏపీకి ఎందుకు ఇచ్చారని మేం అడగం, తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు? అని మాత్రమే అడుగుతున్నామన్నారు. పోలవరా నికి నిధులు ఇచ్చినట్లే పాలమూరు ప్రాజెక్టుకు ఎందుకు ఇవ్వరో చెప్పాలన్నారు. ఇప్పటికే 18సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి, హోంశాఖమంత్రి, ఇతర కేంద్ర మంత్రులను,ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి అన్యా యమే చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నిర్ణయం వల్లే మోడీ ప్రధాని అయ్యారని, 35శాతం ఓట్లు,8 ఎంపీ సీట్లు వచ్చిన ప్రజల పట్ల కృతజ్ఞత చూపించలేదని దుయ్యబట్టారు.కేవలం కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్ ఉందని, సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారని ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్‌లో బిహార్,ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులివ్వలేదని సిఎం విమర్శించారు. విభజనచట్టం కేవలం ఏపీకే కాదు, తెలంగాణ కూడా వర్తిస్తుందని వెల్లడించారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే, ఆయన మాత్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనేపదాన్ని కూడా ప్రస్తావన చేయలేదని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం ఇవ్వాలి,మోడీ కేబినెట్ నుంచి తప్పుకోవాలి, మౌనంగా ఉండ టం సరికాదన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందన్న సిఎం రేవంత్.. ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధి జరగాలని ఏపీవిభజన చట్టంలో పొందుపరచిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపించిందనీ,రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒకటే అన్న ఫెడరల్‌స్ఫూర్తిని దెబ్బతీసిందని ఆరోపించారు.తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రధాని మోదీ నిధుల కేటాయింపు విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహ రిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణపై కేంద్రం వివక్ష వైఖరికి తొలి నిరసనగా ఈనెల27న ప్రధాని మోడీ నేతృత్వంలో జరుగనున్న నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం అంశంపై 24వ తేదీన అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. •

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమం,వ్యవసాయానికి,హైదరాబాద్ నగరాభివృద్ధికి అగ్రతాంబూలంఇచ్చింది. 2024-25 సంవత్సరానికి రూ.2.91 లక్షలకోట్ల బడ్జెట్‌ను ఆర్థికమంత్రి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.సంక్షేమ, వ్యవసాయ రంగాలకే 1.10లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి తమప్రాధమ్యాలను చాటింది.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీల సంక్షేమ పథకాలకు రూ.63వేల ఓట్లు కేటాయించడంద్వారా సంక్షేమం, అభివృద్ధే తమలక్ష్యమని ప్రభుత్వం వివరించింది. ఇక ఎన్నికల్లో రైతులకుఇచ్చిన భరోసాప్రకారం వ్యవసాయరంగానికి భారీగా నిధులుకేటాయించింది.ఆరుగ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపును సర్కార్‌ప్రాధాన్యత అంశంగా చేపట్టింది.వీటికే ప్రత్యేకంగా రూ.47,167కోట్లను ఇవ్వడం ఇందుకు నిదర్శనం,రాష్ట్ర ఆదాయానికి కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపైనా శ్రద్ధచూపుతూరూ.10వేలకోట్లను ప్రత్యేకించింది. రోడ్లు,విద్యుత్ వంటి మౌలికసదుపాయాల అభివృద్ధికి కొత్తపాలసీలు తీసుకురానున్నట్లుప్రభుత్వం స్పష్టంచేసింది. 'ఏ పనైనా జరిగేవరకు అది అసాధ్యంగానే గోచరిస్తుంది' అనినెల్సన్ మండేలా చెప్పిన మాటరాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వ రుణమాఫీకి అక్షరాలా వర్తిస్తాయి.ఏదోఅరకొరగా కాకుండా సంకల్పబలంతో ఒకేసారి రూ. 31వేల కోట్ల మేర రైతుల రుణాలనుమాఫీ చేస్తున్నామని భట్టివిక్రమార్క వెల్లడించారు. 'కేవలం సంపదవల్ల మాత్రమే సమర్థతరాదు,కానీ సమర్థతవల్లవచ్చే సంపద, మిగతా విషయాలు సంతృప్తిని కలిగిస్తాయి' అనిసోక్రటీస్ చెప్పినవిధంగా రాష్ట్రంలో అన్ని రంగాల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రయత్నాలుచేస్తున్నామని డిప్యూటీ సిఎంతన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ పథకాలకు రెండులక్షల తొంభైఒకవేలకోట్ల బడ్జెట్‌ప్రతిపాదనలు కీలకంగామారనున్నాయి.

# ప్రై'వేటు' రగడ..

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

ఉద్యోగాల రగడ కర్ణాటకలో ఉచినికి చినికి గాలివానలా మారుతోంది. ప్రైవేట్ రంగంలో కూడా కన్నడిగులకు ప్రత్యేక రిజర్వేషన్ నూరుశాతం అమలు చేయాలంటూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తాత్కాలికంగా సద్దుమణిగినా, మళ్లీదానిపై ఉవ్వెత్తున ఆందోళనలు చెలరేగుతున్నాయి. సరిగ్గా పదిరోజుల క్రితం అంటే జులై 17న కర్ణాటక కేబినెట్ ఈ నిర్ణయం తీసుకొంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో75శాతం స్థానికులకే ఇవ్వాలనీ, మేనేజ్‌మెంటు ఉద్యోగాల్లోనూ 50శాతం ఇవ్వాలనీ కేబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పరిశ్రమల్లో సి,డి గ్రూపు ఉద్యోగాలు 100 శాతం కన్నడిగులకే తప్పనిసరి చేస్తూ కేబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై గట్టిగానే ఒత్తిడి తెచ్చాయి. ఆ కారణంగా తీర్మానాన్ని బిల్లు రూపంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసుకొంది. అయితే ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేదనీ, అమలు చేయడానికే నిర్ణయించుకొందనీ మళ్లీ వార్తలు రావడంతో గత రెండు రోజులుగా బెంగళూరు, ధార్వాడ, మరికొన్ని ప్రాంతాలలో భారీగానే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఒకవేళ అమలుచేస్తే అది ఎలా సాధ్యమవుతుందని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ప్రైవేట్ ఉద్యోగాల్లో సింహభాగం కన్నడిగులకే లభించాలంటూ డాక్టర్ సరోజినీ మహిషి గతంలో సమర్పించిన నివేదికను ప్రభుత్వం పేర్కొంటుండగా, అటువంటి విధానం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని పారిశ్రామిక వర్గాలు వాదిస్తున్నాయి. ఐటి కంపెనీల్లో ఈ నిబంధనను అమలు చేస్తే నాణ్యతా ప్రమాణాలు లోపిస్తాయనీ, తాము భారీగానే ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందనీ కొన్ని ఐటిసంస్థలు ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించాయి. ఇలాంటి నిర్ణయం ఇతర రాష్ట్రాలు కూడా తీసుకుంటే ఎక్కడివారు అక్కడే ఉండిపోతారనీ, అభివృద్ధి వెనక్కి వెడుతుందనీ వారు అంటున్నారు. ఈ వాదన కూడా నిజమే అని చెప్పాలి. 'స్థానికులకే ఉద్యోగాలు' అని ప్రతిరాష్ట్రం తీర్మానిస్తే ఏ రాష్ట్రం వారు ఆ రాష్ట్రంలో ఉండిపోవాల్సి వస్తుంది. ఉద్యోగాల లభ్యత రానురాను క్షీణిస్తుంది. దానివల్ల ఆ రాష్ట్రానికి, అక్కడి ప్రజలకే నష్టం కలుగుతుంది. నిబంధనను ఎవరైనా ఉల్లంఘిస్తే 25వేల దాకా జరిమానా కూడా విధిస్తామంటూ ముఖ్యమంత్రి సిద్దరామయ్య హెచ్చరించడంతో ఇది మరింత వివాదాస్పదంగా మారింది. అయితే ఈ విషయంలో సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్ మధ్య కూడా భిన్నాభిప్రాయాలున్నట్లు తెలుస్తోంది.తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సిద్దరామయ్య భావిస్తుండగా, ప్రజల నాడిని తెలుసుకొని నడవాలంటూ శివకుమార్ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. వారిద్దరి భిన్నాభిప్రాయాలు కూడా వివాదాస్పదంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి సీటు అధిష్ఠించాలని భావిస్తున్న శివకుమార్ స్థానిక కోటా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండడంతో మిగిలిన రాజకీయ వర్గాలు కూడా రెండుగా చీలిపోతున్నాయి. 'మాది కన్నడ ప్రభుత్వం, కన్నడిగుల భద్రత మాకు ముఖ్యం. కన్నడిగులు కర్ణాటకలోనే ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకొన్నాం'అని సిద్దరామయ్య ప్రకటించగా కన్నడిగుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగాలంటూ శివకుమార్ పేర్కొంటున్నారు. బయోకాన్ చీఫ్ కిరణ్ మజుందార్ మరికొందరు పారిశ్రామికవేత్తలతో కలిసి నేరుగా సిద్దరామయ్యను కలుసుకొని చర్చలు జరిపారనీ, సిఎం పూర్తిహామీ మాత్రం ఇవ్వలేదనీ తెలుస్తోంది. టెక్ కంపెనీలకు స్థానికత కంటె ప్రతిభే ముఖ్యమని మజుందార్ సిఎంకు చెప్పారని అంటున్నారు.కర్ణాటక వ్యాప్తంగా ప్రైవేట్ ఉద్యోగాలలో ఉత్తరాది వారికే ఎక్కువ అవకాశాలు లభిస్తుండడంతో కొన్నాళ్లుగా రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయి. స్థానిక వనరులు, మౌలిక వసతులు వినియోగించుకొంటున్న ప్రైవేట్‌సంస్థలు, పరిశ్రమలు అందుకు తగినట్లుగా స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే డిమాండ్ పదేళ్లక్రితం నుంచే వినిపిస్తోంది. అయితే ఏ పార్టీ అధికారంలో ఉన్నా, అందుకు సుముఖంగా లేకపోవడంతో ఆ ఆలోచన కూడా వెనక్కి వెళ్లింది. ఈ మధ్య కొన్ని ఉత్తరాది సంస్థలు తమ ప్రాంతంవారికే ఉద్యోగాలు ఎక్కువగా ఇస్తున్నాయని వెలుగులోకి రావడంతో మెజారిటీ ప్రజల ఆలోచనకు తగినట్లుగా 'స్థానిక రిజర్వేషన్' అమలు చేయాలని సిద్దరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లులో పేర్కొన్న కొన్ని అంశాలు కూడా తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. అసలు కన్నడిగులంటే ఎవరు? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఈ విధానంపై తొలుత సిఎంకే స్పష్టత లేదనీ,అయినా బిల్లును రూపొందించారనీ కొందరు విమర్శిస్తున్నారు. కన్నడిగులు లభించకపోతే ఏం చేయాలని కూడా పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఇప్పటికి రెండుసార్లు సమావేశమై విధానంలోని సాధకబాధకాలను కూలంకషంగా చర్చించింది. స్థానిక కన్నడ అభ్యర్థులు లభించని పక్షంలో ప్రభుత్వానికి ఆ విషయం తెలియచేసి ఉద్యోగ నియామకాలు జరపాలని ప్రభుత్వం ఆనిబంధనల్లో పేర్కొనడం సమంజసంగానే ఉంది. ఈ విధానం అమలుచేసే ముందు గతంనుంచి అమలులో ఉన్న నిబంధనలు మార్చాలని కూడా కొందరు పేర్కొంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం తన తాజా ప్రతిపాదనను అమలు చేస్తే తాము కోర్టుకు వెడతామని కూడా కొన్ని సంస్థలు అంటున్నాయి. ఏదిఏమైనా సిద్దరామయ్య తేనెతుట్టెను కదిలించినట్లే కనిపిస్తుంది. ఎవరు లోకల్? అనే ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం కూడా ఇవ్వవలసి ఉంది. కర్ణాటకలో జన్మించిన వారు మాత్రమే స్థానికులు! లేక కన్నడ భాష మాట్లాడేవారు స్థానికులా, లేక ఇంకేమైనా కొలమానాలు ఉన్నాయా? అనేది ముందు తేలవలసి ఉంది. ప్రతిభ మరుగునపడే అవకాశం ఉంది గనుక, స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకొంటేనే మంచిదనిపిస్తుంది. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయినా, ఇటువంటి కీలక విధానాలను ఎంతో ఆలోచించి రూపొందించడం మంచిది. •




సిద్ధరామయ్య

# 'ఆక్స్‌ఫర్డ్' పై ఇమ్రాన్ ఫోకస్!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

జైలు జీవితం గడుపుతున్న రాజకీయ వేత్త అందులోనూ మాజీ ప్రధానిగా కొనసాగిన నాయకుడు ప్రపంచంలోనే అత్యున్నత విద్యా సంస్థకు ఛాన్సలర్‌గా పోటీచేయవచ్చా? పోటీ చేసేందుకు ఉన్న అర్హతలు పక్కనపెడితే ఆయనపై నమోదైన లెక్కలేనన్ని కేసులు ఈ ఛాన్సలర్ పదవి పోటీకి నైతిక నియమాలుగా అడ్డురావా?ఇందుకు బ్రిటన్ చట్టాలు ఏంచెపుతున్నాయి? హఠాత్తుగా జరిగిన ఈ పరిణామం వెనుక ఈ మాజీ ప్రధాని రాజకీయ వ్యూహం ఏదైనా ఉందా? అన్నఅనుమానాలు తలెత్తక మానవు.పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి పాకిస్థాన్ తెహ్రీక్ ఇఇన్‌సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సలర్ పదవికి పోటీచేస్తున్నట్లు ఆపార్టీ నేతలు ప్రకటించారు.ప్రస్తుతం పాక్‌లోని రావల్పిండి అడియాలా జైలులో అత్యంత భద్రత మధ్య జైలు జీవితం గడుపుతున్న ఇమ్రాన్‌ఖాన్ సుముఖత వ్యక్తంచేసిన వెంటనే దరఖాస్తు చేస్తామని పిటిఐ నాయకులు వెల్లడించారు.71ఏళ్ల ఖాన్ గతఏడాది ఆగస్టు నుంచి జైలు శిక్షను అనుభవిస్తున్నారు. పాక్‌లో అల్లర్లను రెచ్చగొట్టారని, మిలిటరీ స్థావరాలపై దాడులకు ప్రేరేపించారని, తోషాఖానాకు చెందాల్సిన విలువైన బహుమతులను అతితక్కువధరకు కొనుగోలు చేసి బయటి మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవడంద్వారా అవినీతికి పాల్పడ్డారని పాకిస్థాన్ అకౌంటబిలిటీ శాఖ కేసులు నమోదుచేసి విచారణలు ప్రారంభించింది. ఇలాంటి తరహాలోనే మొత్తం 120కి పైగా ఇమ్రాన్‌పై కేసులు నమోదయి ఉన్నాయి. ఇవన్నీ విచారణ ప్రారంభిస్తే మాజీ ప్రధాని జీవితం మొత్తం జైలుకే పరిమితం అవుతుందనడంలో సందేహంలేదు.కానీ కొన్నికేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరైనా ఇతరత్రా కేసుల దృష్ట్యా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది.ఇంగ్లండ్‌లో ఉన్న ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కెబెల్ కళాశాలలోనే ఇమ్రాన్‌ఖాన్ 1972లో ఆర్థికశాస్త్రం,రాజనీతిశాస్త్రాలు అభ్యసించారు.అంతేకాకుండా 1971లో పాకిస్థాన్‌తరపున క్రికెట్‌కూడా ఆడారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా కొనసాగారు. 2005లో ఏకంగా బ్రాడ్‌ఫోర్డ్ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా కూడా ఎంపికైన ఖాన్ 2014 వరకూ కొనసాగారు. ఇప్పుడు జైలులో ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లోనే ఇమ్రాన్ దరఖాస్తులు చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు.క్రికెట్‌రంగం నుంచి రాజకీయాల్లోకి అరంగేట్రం చేయడం ప్రత్యేక పార్టీగా పిటిఐని స్థాపించి ఎన్నికల్లో పోటీచేసి ఏకాఏకిన ప్రధానమంత్రి అయి పాక్ రాజకీయాల్లో చరిత్రసృష్టించిన రికార్డు ఇమ్రాన్‌కు ఉంది. అయితే అంతేవేగంగా ఆయన్ను క్రిమినల్ కేసులు కూడా వెంటాడాయి.అయితే ఇవేమీ అడ్డురావని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఖాన్ అంతర్జాతీయ వ్యవహారాల్లో సలహాదారుగా ఉన్న సయ్యద్ జుల్ఫీ బుఖారి మాట్లాడుతూ ప్రజామోదంతోనే ఇమ్రాన్‌ఖాన్ ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ ఛాన్సలర్‌పదవికి పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. మొట్టమొదటిసారిగా సాంప్రదాయ పద్ధతిని వదిలి వర్సిటీ ఛాన్సలర్ పదవికి ఆన్‌లైన్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు వర్సిటీ పాలకవర్గం ముందుకువచ్చింది.ఈ ఎన్నికల్లో సాంప్రదాయంగా జరిగితే గ్రాడ్యుయేట్లు వారికి నిర్దేశించిన సాంప్రదాయ వస్త్రధారణతో హాజరుకావాల్సి ఉంటుంది. ఈవర్సిటీ ఛాన్సలర్‌షిప్ సహజంగానే విద్యావేత్తలు,రాజకీయ నాయకులు ఎక్కువమంది పోటీపడుతుంటారు. ఇప్పటివరకూ ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్‌గాపనిచేసిన 80ఏళ్ల లార్డ్ ప్యాటెన్ రాజీనామా చేసారు.21 ఏళ్లపాటు ఆయన వర్సిటీఛాన్సలర్‌గా పనిచేసి వైదొలగడంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమైంది. ఇమ్రాన్‌కు పోటీగా బ్రిటన్ మాజీ ప్రధానమంత్రులు టోనీ బ్లెయిర్, బోరిస్‌జాన్సన్‌లు కూడా బరిలో నిలిచారు. ఒక స్నాతకోత్సవం నిర్వహణ ద్వారా ఇప్పటివరకూ ఎన్నికల్లో ఛాన్సలర్‌ను ఎన్నుకున్నారు. పూర్వ విద్యార్థులు, శాశ్వతసభ్యుల సమ్మేళనం, పదవీ విరమణ చేసిన సిబ్బంది వంటివారు ఈ ఎన్ని కల్లో కీలకంగా వ్యవహరిస్తారు.వీరిఓట్లే ఛాన్సలర్ ఎన్నికకు కీలకం అవుతాయి. ఈసారి ఆన్‌లైన్ నిర్వహణ అని చెపుతుండటంతో పోటీలో ఎవరు ఎవరికి ప్రాధాన్యతనిస్తారన్నది కూడా చెప్పడం కష్టమే. వాస్తవానికి అత్యున్నత విద్యా సంస్థకు ఛాన్సలర్‌గా రావాలంటే ఎంతో ఉన్నతమైన, ప్రజాబాహుళ్యంలో మెలిగిన వారు మాత్రమే అర్హులు.ఇప్పుడు మొదటిసారి ఆక్స్‌ఫర్డ్ చరిత్రలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్‌ఎన్నికలో సుమారు 3.50 లక్షలమంది పాల్గొంటారు. గతంలో ఇలా ఎవ్వరూ జైలుశిక్షను అనుభ విస్తూఒక ఉన్నత విద్యాసంస్థ అత్యున్నత పదవికిపోటీచేసిన సందర్భాలు లేవు. ఇపుడు ఇమ్రాన్‌తో ఆ సాంప్రదాయానికి తెరతీసినట్లయింది. పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఇమ్రాన్ ఆగస్టు 2018 నుంచి 2022 ఏప్రిల్ వరకూ కొనసాగారు.ఆతర్వాత 13 పార్టీల సంకీర్ణ కూటమి అవిశ్వాసం నోటీసు అందచేయడం,ఇమ్రాన్ ప్రభుత్వం కుప్పకూలడం జరిగిపోయాయి. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ పార్టీ సంకీర్ణప్రభుత్వం అధికారం చేపట్టడం ఆపై ఇమ్రాన్‌ను శరపరంపరలుగా కేసులు వెంటాడటం అందరికీతెలిసిన విషయమే.ఆయనపై తీర్పులు వెలువరించిన కేసుల్లో కొన్ని తొమ్మిదేళ్లకుపైబడి శిక్షవిధించిన కేసులు కూడా ఉన్నాయి.రహస్యపత్రాలను లీక్‌చేసారన్న అభియోగాలతో ఇమ్రాన్‌పై దేశద్రోహం కేసు లు కూడా నమోదయ్యాయి.ఇన్ని కేసులు వెంటాడుతున్న ఇమ్రాన్ అసలుఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు అర్హత ఉందా? అందులోనై శిక్షపడి జైలులో ఉన్ననాయకుడు అత్యున్నత విద్యావ్యవస్థకు ప్రతినిధిగా వస్తే చదువరులకు ఏవిధమైన సంకేతాలువెళతాయి?పూర్వాశ్రమంలో స్వచ్ఛంగా ఉన్న వేళ ఛాన్సలర్‌పదవి చేపట్టినప్పటికీ ప్రస్తుతం ఇమ్రాన్ జైలుశిక్షలో ఉన్నారు. అటువంటి నాయకుడుపోటీచేస్తే నామినేషన్ దశలోనేఆయన అభ్యర్థిత్వాన్ని తీసివేయాలని విద్యావేత్తలు,విద్యారంగ నిపుణులు చేస్తున్న వాదనలో కొంతవరకూ హేతుబద్దత ఉన్నదనే చెప్పాలి. •



ఇమ్రాన్‌ఖాన్

# ప్రకృతితో చెలగాటం మానవాళికి గ్రహచారం



సుంకవల్లి సత్తిరాజు

ధరణిపై తరువులు ఫలాలతో శోభిస్తుంటే, చెట్ల కొమ్మలపై వాలిన పక్షులు ఫలాలను ఆరగిస్తూ, మృదుమధురమైన శబ్దాలతో అలరిస్తుంటే, జలచరాలు నీటిని అంటిపెట్టుకుని ఆహారం కోసం అన్వేషిస్తుంటే,పచ్చిక బయళ్లలో లేగదూడలు గంతులు వేస్తూ పరుగెడుతుంటే, నెమళ్లు పురివిప్పి నాట్యమాడుతూ చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తుంటే,పంచేలు పైర్లతో పుడమికి శోభనిస్తూ,ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తున్న దృశ్యాలు ఇక గతానికే అంకితమేమో! భవిష్యత్తులో ఇలాంటి అద్భుతమైన ప్రకృతి శోభ కానరాదేమో అనే సందేహం బలపడుతున్నది. వర్తమానంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి ప్రకృతి కంట కన్నీరుకాల్వలై ప్రవహిస్తూ,ధరిత్రిపై మానవసమూహ వినాశనానికి దారిచూపుతున్న భావన కలుగుతున్నది. చెట్ల మధ్య, చెలమల మధ్య, పశుపక్ష్యాదుల మధ్య, సకల జీవరాశుల సాహచర్యంలో మమేకమై మనగలిగే మానవజాతి తన వికృత చేష్టలతో మరణాన్ని ఆశ్రయిస్తున్నది. ప్రకృతి ఒడిలో పెరిగి, ప్రకృతి ఎదపైతన్ని వినాశ కాలానికి ఊపిరి పోస్తుంటే, భావి ప్రళయం నరజాతిని నంజుకు తినేందుకు ముందుకొస్తున్నది. ప్రకృతి విధ్వంసంవైపు పరుగులు తీస్తున్న మానవ తప్పిదాలు మరణశాసనాలుగా మారుతున్నాయి. ఇప్పటికే చాలా వినాశనం జరిగింది. ఇకనైనా మేల్కోవాలని చాటి చెప్పడమే ప్రకృతి పరిరక్షణ దినోత్సవప్రధాన లక్ష్యం. ప్రతి యేటా జూన్ 28వ తేదీన ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా మారింది. ఈ నేపథ్యంలో 2024వ సంవత్సరంలో జరిగే 'ప్రకృతి పరిరక్షణ దినోత్సవం' ప్రకృతిలో మానవ తప్పిదాల వలన చోటు చేసుకుంటున్న అవాంఛనీయ పరిణామాలను అరికట్టడానికి మరో ముందడుగు వేయాలి. ప్రకృతిలో లభ్యమయ్యే సహజవనరులను పరిరక్షించడానికి, వాటిని సక్రమమైన పద్ధతిలో వినియోగించడానికి, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి తగిన అవగాహన, చైతన్యం కలిగించాలనే సదుద్దేశ్యంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సమావేశం అంతరించిపోతున్న జీవజాతులు, జీవవైవిధ్య విధ్వంసం వలన ఏర్పడుతున్న పరిణామాలు తరిగిపోయిన పచ్చదనం, పెరుగుతున్న భూ ఉపరితల ఉష్ణోగ్రతలు, కాలుష్యం వలన ధరిత్రి మనుగడకు వాటిల్లుతున్న ప్రమా దాన్ని పర్యావరణ పరిరక్షణ అవశ్యకత గురించి చర్చించి, విశ్లేషించి, భవిష్యత్తులో జరగబోయే విపత్కర పరిణామాలను అరికట్టడానికి యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలబడవలసిన అవశ్య కతను చాటి చెప్పాలి. ప్రకృతిని పదిలంగా కాపాడాలంటే ప్రకృతిలో పచ్చదనంతోపాటు, అన్ని రకాల జీవజాతుల మనుగడను కూడా కాపాడాలి. మానవ స్వార్థంతో మానవేతర జీవజాతులెన్నో అంతరించిపోయాయి. మరి కొన్ని జీవరాశులు అంతరించడానికి దగ్గర దశలో ఉన్నాయి. కోట్ల సంవత్సరాల క్రిందట అంత రించిపోయిన డైనోసార్ల గురించి ఇంకా అధ్యయనాలు జరుపుతున్నాం. ఉన్నవో లేవో తెలియని జీవజాలం గురించి తర్జన భర్జనలు పడుతున్నాం. ప్రస్తుతం జీవిస్తూ సమీప భవిష్యత్తులో మనుగడ ప్రశ్నార్థకంగా మారిన ఎన్నో పక్షులు, సరీసృపాలు, క్షీరదాల సంగతి గురించి ఆలోచిం చడం లేదు. గతించిన జీవజాలం గురించి ఆలోచనలు మాని, ప్రస్తుత ఉనికిలో ఉన్న జీవజాతుల గురించి, వాటి పరిరక్షణ గురించి ఆలోచన చేయాలి. ప్రకృతి జీవవైవిధ్యా నికి నిలయం. ప్రకృతిలో అన్ని రకాల జీవరాశులు వివిధ మార్గాల్లో జీవించడానికి అనుకూలమైన పరిస్థితులు సహజ సిద్ధంగా సృష్టించబడ్డాయి. 80 లక్షలకు పైగా జీవజాలం ఈ ప్రకృతిలో మమేకమై ఉన్నట్టు అంచనా.అయితే ఇందులో కేవలం సుమారు ఎనిమిదో వంతు మాత్రమే గుర్తింపులో ఉన్నట్టు జీవశాస్త్ర పరిశోధకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా భూమిపై సుమారు 87 లక్షల జీవరాశులుండగా, వాటిలో లక్షా ఇరవైవేల జాతులను మాత్రమే శాస్త్రీయంగా గుర్తించారని,




భవిష్యత్తు లో 40వేలకుపైగా జీవజాతులు అంతర్థానమయ్యే అవకాశ మున్నదని అంతర్జా తీయ ప్రకృతిపరిరక్షణ సమితి తన నివేదిక ద్వారా తేట తెల్లం చేసింది. మనుగడ కోసం పోరాటం ప్రతీ జీవికి తప్పనిసరి. ఈక్రమంలోనే ఒక జంతువును మరో జంతువు సంహరించి జీవించడం జరుగుతున్నది. మనిషి కూడా వివిధ జంతువులపైన, మొక్కల పైన, పాడి పంటలపైన ఆధారపడి జీవిస్తున్నాడు. అయితే సమస్త జీవ జాతుల్లో మానవ జాతి అత్యంత తెలివైనది కావడంతో తనకు ఏర్పడే ముప్పుని ముందే పసిగట్టి, అన్ని కాలాల్లోనూ స్వేచ్ఛగా జీవించడానికి అనువైన వాతావరణాన్ని రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకుంది. మానవ ఆలోచనలుఅనేక అద్భుతాలను సృష్టించాయి. క్రూర జంతువుల నుండి కాపా డుకోవడం కోసం పటిష్టమైన నిర్మాణాలతో జనావాసాలను ఏర్పాటు చేసుకుని, ఆయుధాలను సమకూర్చుకుని, వాతా వరణ పరిస్థితులకు అనుగుణమైన ఏర్పాట్లతో తన మను గడను సుస్థిరం చేసుకున్నది. ఆహార కొరత లేకుండా చేసు కోవడం,రోగాలకు వైద్యం కనిపెట్టి ఆయుఃప్రమాణం పెంచుకోవడం, ఇతర జీవరాశుల వలన ఎదురయ్యే ప్రమాదాలను ముందుగానే ఊహించి తదనుగుణంగా పటిష్టమైన యంత్రాంగం రూపొందించు కోవడంతో ఈ సమస్త ధరిత్రిపై మానవ జాతి సురక్షితంగా ఉంది. అయితే తన మనుగడ కోసం ఇతర జీవరాశుల ఉనికిని లేకుండా చేయడం పర్యావరణాన్ని నాశనం చేసి, ప్రకృతి లో లభించే సకల సంపదను కొల్లగొట్టి తన స్వార్థం కోసం ప్రకృతిని విధ్వంసం చేసి, జీవవైవిధ్యాన్ని తునాతున కలు చేసి,ఇతర జీవరాశుల అంతానికి ఆజ్యం పోయడం వలన తుదకు మానవ జాతికి ధరిత్రిపై నివసించే అవకాశం లేకపోవచ్చునేమో అనే సందేహం కలగడం సహజం. ఎన్నో రకాలైన పక్షులు జీవించే మార్గం లేక వేరే ప్రాంతాలకు వలసపోతున్నాయి. అడవుల్లో జీవించాల్సిన జీవజాలం మానవ దుష్కృత్యాలతో రోడ్లపైకి వస్తున్నాయి. జనా రణ్యంలోకి వన్యప్రాణులు చొరబడుతున్నాయి. మానవ స్వయంకృతాపరాధం మానవాళికి శాపంగా మారింది. జీవ సమతుల్యం లోపించడం వలన మానవాళి అనేక సమస్య లను ఎదుర్కొంటున్నది. ఈ ప్రపంచంలో మానవాళికి ప్రాణవాయువు అందించే పచ్చదనం నశించి పోతున్నది. వాయుకాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. దుమ్ము, ధూళి, దుర్గంధాలతో, కాలుష్యకారకాలతో జనజీవ నం రోగగ్రస్థమై అలమటిస్తున్నది.మనకు మేలు చేసేఅనేక పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు అంతర్థానమైపోతున్నాయి. ఇతర జీవరాశుల అంతర్థానంతో తలెత్తిన పరిస్థితులను చక్కదిద్దకుండా రసాయనాల వినియోగాన్ని పెంచడంవలన కొండనాలుకకుమందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మానవ జీవితం మరింత దుర్భరంగా తయారైనది. గ్రీన్‌హౌస్ వాయవులు శాతం పెరగడంవలన భూతలం నరకతుల్యంగా మారింది. గ్లోబల్ వార్మింగ్ దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటున్నాయి. అడవులను నరికివేయడం వలన సంభ విస్తున్న విపత్కర పరిస్థితులను ఇకనైనా అరికట్టాలి.ఖగోళంలో స్థిరపడాలనుకునే మానవుడు ముందుగా భూగోళాన్ని కాపాడుకోవాలి. వాతావరణంలో నెలకొంటున్న మార్పులను గమనించాలి. పరిశుభ్రమైన వాతావరణం కావాలంటే, కాలుష్యం లేని ప్రపంచం సాకారం కావాలంటే అడవులను నరికివేయడం మానాలి. ప్రాణి కోటి మనుగడ కోసం నీటి వనరులను కాపాడాలి. సృష్టిలో మానవుడు పదికాలాలు సురక్షితంగా జీవించాలంటే మానవ జీవనాధారానికి అత్యంత అవశ్యకాలైన గాలి,నీరు, స్వచ్ఛంగా ఉండాలి. నీటి ద్వారా పచ్చదనం పెంపొందుతుంది. తద్వారా పర్యావరణం కూడా పరిరక్షించబడుతుంది. నీరు ప్రకృతిలో ఒక భాగం. నీటి వనరులను కాపాడితేనే సకల జీవరాశులు ఈ ధరిత్రిపై మనుగడ సాగించగలవు. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం. జలంతో ముడిపడిన జీవితాలను జలవనరుల పరిరక్షణతో కాపాడాలి. ప్రకృతి అక్షయపాత్ర లాంటిది. ప్రకృతిలో లభ్యమయ్యే అన్ని వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి. ప్రకృతిని విస్మరించి పర్యావరణాన్ని భక్షించి, మానవ మనుగడను ధరిత్రిపై దుర్లభంగా మార్చడం తగదు. •


# కేంద్ర,రాష్ట్రాల సమష్టికృషితోనే 'వికసిత్ భారత్'

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 27:** రాష్ట్రాల సమష్టికృషితోనే కేంద్రం వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధించగలదని ప్రధానినరేంద్రమోడీ అన్నారు. నీతి ఆయోగ్ 9వ పాలకవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి రాష్ట్రాలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం ముందు వికసిత్‌భారత్ 2047 అన్న భారీ లక్ష్యం ఉందని ఈలక్ష్యసాధనలో రాష్ట్రాలు కలిసి రావాలని, ఉమ్మడి సమష్టికృషితోనే మనలక్ష్యం సాధించగలుగు తామన్నారు. వికసిత్ రాష్ట్రాలతోనే వికసిత్ భారత్ లక్ష్యం సిద్ధిస్తుందన్నారు. భారత్ ఈల క్ష్యంకోసం సరైన దిశలోనే ముందుకు పోతున్నదని శతాబ్దంలో ఒక్కసారిగా వచ్చిన మహమ్మారిని సైతం మనం తట్టుకుని నిలబడగలిగామన్నారు. అంతేకాకుండా మహమ్మారిని సంపూర్ణంగా ఓడించామన్నారు. 2047నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతుందని, ఆనాటికి సంపూర్ణ అభివృద్ధిచెందిన దేశంగా భారత్‌ను నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్‌భారత్ అనేది ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ఈ కలల సాకారంలో రాష్ట్రాలకు కీలక పాత్ర ఉంటుందన్నారు. ఈ దశాబ్దంలో మనం చెప్పుకోదగిన స్థాయిలో సాంకేతిక, భౌగోళిక మార్పులను చవిచూసామని వీటితోపాటు అవకాశాలు కూడా మనకు వెదుక్కొంటూ వచ్చాయని ప్రధాని అన్నారు. ఇది మార్పులతో కూడిన దశాబ్దమని, సాంకేతికంగాను, భౌగోళికంగాను అవకాశాల పరంగా మనం ఎన్నో మార్పులను చూసామన్నారు. ఈఅవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకునేందుకు సరళీకృత విధివిధానాలు ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామన్నారు. ఈ కార్యాచరణలోనే మనం సత్వరమే భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మలుచుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు, విధివిధానాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని రాష్ట్రాల ప్రతినిదులకు పలు సూచనలు చేసారు. దేశంలో ప్రతి ఇంటికి తాగు నీరు, విద్యుత్‌సదుపాయాల కల్పనపైనే ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృత చర్చలుజరిగాయని, సైబర్ సెక్యూరిటీలో అమలుచేయాల్సిన సాంకేతికతపైనా చర్చలు జరిగాయని సమావేశం అనంతరం నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా అత్యంత కీలకమైన ఈ సమావేశానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు హాజరుకాలేదు. అలాగే మిత్రపక్షం అయిన బీహార్‌సీఎం తానుకాకుండా డిప్యూటిసిఎంలను పంపించారు. జెఎంఎం అధినేత హేమంత్ సోరెన్ సైతం హాజరుకాలేదు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ముఖ్యమంత్రులు ఈ సమావేశాన్ని బాయ్ కాట్ చేసారనే చెప్పాలి. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమావేశానికి హాజరయినా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ కట్ చేసారని నిరసన తెలుపుతూ నీతి ఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్ చేసారు. సమావేశంలో హాజరయిన రాష్ట్రాలు కూడా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు తమ పరిధిలోని ప్రణాళికలు, వారి అభిప్రాయాలను కూడా వెల్లడించినట్లు నీతి ఆయోగ్ సిఇఒ తెలిపారు.

# 23న ప్రధాని మోడీ ఉక్రెయిన్ పర్యటన



**న్యూఢిల్లీ, జులై 27:** రష్యా దండయాత్రతో గత రెండేళ్లకుపైగా యుద్ధభూమిలో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనకు వెళ్లనున్నారు. వచ్చే నెలలో ఆయన క్యీవ్ పర్యటనకు వెళుతున్నట్లు సమాచారం వెలువడింది. ఆగస్టు 23వ తేదీ మోడీ ఉక్రెయిన్‌కువెళ్లి దేశాధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ కానున్నట్లు సమాచారం. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టిన తర్వాతప్రధానిమోడీ క్యీవ్ పర్యటనకువెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగాజరిగిన జి7శిఖరాగ్రసదస్సులోభాగంగా మోడీ జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. అంతకు ముందు భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. తీరిక చేసుకుని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆయన కోరారు. ఈ క్రమంలోనే భారత ప్రధాని క్యీవ్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కాగా ఈనెల ఆరంభంలోనే ప్రధాని మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రెండురోజులపాటు సాగిన ఆ పర్యటనలో ఆ దేశాధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ఆలింగనం చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ పరిణామాలు తీవ్ర నిరాశ కలిగించాయని అన్నారు.



# కేంద్ర మంత్రికి లోక్‌సభ స్పీకర్ మందలింపు!

**న్యూఢిల్లీ, జులై 27:** సభలో సభ్యుల నడవడిక, ప్రవర్తనకు సంబంధించి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచనలు చేశారు. కేంద్ర మంత్రి ఒకరు జేబులో చేయి పెట్టుకుని సభలో మాట్లాడుతుండటాన్ని గమనించిన ఓం బిర్లా ఆయనను మందలించారు. జేబులో నుంచి చేయి తీసివేయాలని ఆదేశించారు. సభలో ఎవరైనా సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు వారి ఎదుట నుంచి సభ్యులు వెళ్లరాదని సూచించారు. అలా వెళ్లటం సహా మర్యాదకు భంగం కలిగించడమేనని స్పష్టం చేశారు. లోక్‌సభలో 10 శాతం సీట్లను 35 ఏళ్ల వయసు లోపు వారికి రిజర్వు చేయాలని కోరే ప్రైవేట్ బిల్లును కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దిగువసభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ట్రాన్స్ జెండర్లకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లును కూడా శశిథరూర్ సభ ముందుకు తెచ్చారు. మరో 30 ప్రైవేట్ బిల్లులను కూడా పలువురు సభ్యులు సభలో ప్రవేశపెట్టారు. సిపిఐ సభ్యుడు సంతోష్‌కువార్ జాతీయ కృత్రిమమేధ సాంకేతికత నియంత్రణ ప్రాధికార బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. కేరళకు చెందిన సిపిఐ సభ్యుడు జాన్ బ్రిటాస్ యూజిసి సవరణ బిల్లు, రాష్ట్ర మంత్రుల సిఫార్సులకు గవర్నర్లు కట్టుబడి ఉండాలని సూచిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రైవేట్ సభ్యుల బిల్లులుగా సభ ముందుకు తీసుకొచ్చారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు ఎగువ సభలో వీగిపోయింది. ఈ బిల్లుపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

## 633 మంది భారత్ విద్యార్థులు
# విదేశాలలో మృత్యువాత

### గత ఐదేళ్లలో వారిసంఖ్య పెరిగిందన్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులు అకాల మరణాలతో మృత్యువాత పడుతున్నారు. హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. గత అయిదేళ్లలో ఇప్పటివరకు 633 మంది భారత విద్యార్థులు విదేశాల్లో మరణించినట్లుగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం గత అయిదేళ్లలో మొత్తం 633 మంది ప్రాణాలు కోల్పోగా అత్యధికంగా కెనడాలో 172 మంది మృతి చెందారు. ఆ తర్వాత యుకెలో 58, ఆస్ట్రేలియాలో 57, రష్యాలో 37, జర్మనీలో 24, పాకిస్తాన్‌లో ఒకరు చొప్పున విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల విదేశాల్లో భారత విద్యార్థులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో విదేశీయుల దాడిలో కెనడాలో తొమ్మిది మంది, యుఎస్‌లో 6, ఆస్ట్రేలియా, చైనా, యుకెలో ఒక్కొక్కరు చొప్పున 19 మంది మృతిచెందినట్లు మంత్రి పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడి భారత కార్యాలయాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాయని, నేరస్థులకు శిక్ష పడేలా చూస్తాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన వందేభారత్ మిషన్, ఆపరేషన్ గంగా, ఆపరేషన్ అజయ్ ద్వారా ప్రపంచదేశాల్లో ఇబ్బందులు పడుతున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చామని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఎంఎడిఎడి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే వారి సమస్యల విషయంలో మన ఏజెన్సీలు వెంటనే స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 1.33 మిలియన్ల మంది భారత విద్యార్థులు విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో, ఇతర విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నట్లుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# బహిష్కరణ నేత హోంమంత్రి..

### అమిత్ షాపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ ఘాటు వ్యాఖ్యలు!



**ముంబయి, జులై 27:** కేంద్ర మంత్రి అమిత్ షా, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్‌ల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దేశంలోనే ఆయన అత్యంత అవినీతిపరుడంటూ షా తనపై చేసిన వ్యాఖ్యలపై శరద్ తీవ్రంగా స్పందించారు. గతంలో ఓ కేసు వ్యవహారంలో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లపాటు బహిష్కరించిందంటూ కేంద్ర మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల అమిత్‌షా నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. దేశంలోని అవినీతి పరులందరికి నేనొక ముఠా నాయకుడినంటూ అసత్యాలు పలికారు. అయితే చట్టాన్ని దుర్వినియోగం చేశారంటూ ఓ కేసు విషయంలో సుప్రీంకోర్టు ఆయనను రెండేళ్లపాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. అలాంటి వ్యక్తి నేడు మనదేశానికి హోంమంత్రిగా కొనసాగడం నిజంగా విచిత్రంగా ఉంది. కాబట్టి, మనదేశం ఎలాంటి వారి చేతిలో ఉందో మనమంతా ఆలోచించుకోవాలని. ఇలాంటి వారు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారనడంలో సందేహం లేదు. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరముంది' అంటూ శరద్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. 2010లో సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో అమిత్ షానుసుప్రీంకోర్టు గుజరాత్ నుంచి రెండేళ్లపాటు బహిష్కరించింది. ఆ తర్వాత 2014లో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. తనపై షా చేసిన వ్యాఖ్యలకు స్పందించిన శరద్ పవార్ ఈ విషయాన్ని గుర్తు చేస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్రలోని రాజకీయ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈసారి కూడా అధికారం తమదేనంటూ ఎన్డీఏ కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఎలాగైనా సిఎం పీఠాన్ని దక్కించుకునేందుకు ఎంవిఎ తీవ్రంగా యత్నిస్తోంది.

# భారత్‌మైన్మార్ సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత స్థాపన

### మైన్మార్‌ప్రధాని మిన్‌ఆంగ్ హ్లాయిన్‌ను కలిసిన అజిత్‌దోవల్



**నాయ్‌పైథా(మైన్మార్), జులై 27:** మైన్మార్, భారత్ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలతోపాటు రెండుదేశాలమధ్య పరస్పర సహకారం మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందని భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. మైన్మార్‌లో జరిగిన బిమ్‌స్టెక్ దేశాల భద్రతా చీఫ్‌ల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న అజిత్‌ధోబాల్ మైన్మార్ సైనిక జనరల్ ఆంగ్ హ్లాయింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని చర్చలు జరిపారు. దోవల్‌కు సైనిక జనరల్ సాదర స్వాగతం పలికారు. మైన్మార్‌లో రాజకీయ ప్రగతి, ప్రజాస్వామ్య బద్ధంగా నిష్పాక్షికంగా బహుళ పార్టీలు పాల్గొనే విధంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, సరిహద్దుప్రాంతంలో శాంతి, సుస్థిరత స్థాపన వంటివి వీరిమధ్య చర్చల్లో వచ్చాయి. భారత్‌తో ఉన్న సరిహద్దుల్లో మైన్మార్ కూడా శాంతియుత వాతావరణం ఏర్పాటుకు సహకరిస్తున్నది. రెండుదేశాలమధ్య సుమారు 1643 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. మిజోరమ్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలమీదుగా ఈ సరిహద్దు కొనసాగుతుంది. బిమ్‌స్టెక్‌దేశాల సెక్యూరిటీ చీఫ్‌ల నాలుగో వార్షిక సదస్సుకు గాను భారతప్రతినిది బృందానికి అజిత్‌దోవల్ నాయకత్వం వహించారు. ఆయన ఆధ్వర్యంలోనే ప్రతినిధిబృందం మైన్మార్‌కు వెళ్లింది.

# కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

### యుఎస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, జులై 27:** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన ఫైర్‌ఫైటర్ కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను' అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్‌పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ ఫైర్‌ఫైటర్ కోరీ గౌరవార్థం సభను నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.



# అసోం సమాధులకు యునెస్కో వారసత్వ హోదా

### ఈశాన్య భారతం నుంచి తొలిసారి చోటు

**న్యూఢిల్లీ, జులై 27:** అసోంలో అహోమ్ రాజవంశీకులు నిర్మించిన సమాధులను యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అస్సాంలోని పిరమిడ్ల వంటి మట్టి సమాధులను మోయిదమ్ అంటారు. 600 ఏళ్లపాటు అస్సాంను పాలించిన టాయ్ అహోం రాజవంశం తమ పూర్వీకులను చరాయ్ దేవ్‌లో మట్టితో పిరమిడ్ ఆకృతిలో నిర్మించిన దిబ్బ సమాధి చేసేది. ఈ సమాధి దిబ్బలపై పచ్చగడ్డి పెరిగి హరితకళ ప్రసరిస్తుంది.


# నకిలీ కేన్సర్ మందులు విక్రయిస్తున్న బీహార్ వ్యక్తి అమెరికాలో అరెస్టు



**టెక్సాస్, జులై 27:** కేన్సర్ మందులు పేరిట నకిలీ ఔషధాలు విక్రయిస్తున్న భారతీయుడు ఒకరిని అమెరికా పోలీసులు అరెస్టుచేసారు. కేన్సర్ ఇమ్యునో థెరపీకి వినియోగించగదినదంటూ క్ట్రీఊడా అనే ఔషధాన్ని విక్రయిస్తున్నట్లు తేలింది. బీహార్‌కు చెందిన సంజయ్ తనపై ఆరోపణలు రుజువయితే 20 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభ వించాల్సి ఉంటుంది. టెక్సాస్‌లోని హూస్టన్ ఫెడరల్‌గ్రాండ్ జ్యూరీ ఈ 43ఏళ్ల బీహార్ వ్యక్తిపై విచారణకు అనుమతించింది. బోగస్, నకిలీ ఆంకాలజీ మందులు విక్రయిస్తూ అమెరికాలో వేలాదిగా డాలర్లు కూడబెట్టినట్లు అభియోగాలు నమోదుచేసారు. అతనిపై ఐదు కౌంట్స్ అభియోగాలు నమోదయినట్లు తేలింది. అవన్నీ రుజువైతే మొత్తం 100 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. సంజయ్‌కుమార్‌తోపాటు ఆతనికి సహకరించిన మరికొందరు కూడా ఈకేసులో ఉన్నారు. ఆంకాలజీ ఔషధ ఉత్పత్తులకు అసలుకు బదులు నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు తేలింది. వాటిలో కీట్రూడా అనే మందు కూడా ఉంది. ప్రస్తుతం సంజయ్ కుమార్‌పై ఒకే ఒక్క లెక్కించదగిన కుట్ర అభియోగం నమోదయింది. శిక్ష అంటూ పడితే బీహార్ వ్యక్తి గరిష్టంగా 20 ఏళ్లు జైలుశిక్ష అనుభవించాలి. ఐదు కౌంట్లు పరిగణనలోనికి శిక్ష వేస్తే వందేళ్లపాటు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. ఈనెల 26వ తేదీ కుమార్‌ను హూస్టన్‌లో అరెస్టు చేసారు. అమెరికాలో తన నకిలీ మందు కీట్రూడాను విక్రయించేందుకు మార్కెట్ విస్తరణ కోసం వచ్చినట్లు తేలింది. కీట్రూడాను 19 రకాల కేన్సర్ సంకేతాలకు వినియోగిస్తారు.

మెలనోమా, లంగ్ కేన్సర్, బ్రెయిన్, తల, నెక్ కేన్సర్, హాడ్కిన్ లింఫోమా, గ్యాస్ట్రిక్ కేన్సర్, సెర్వికల్ కేన్సర్,బ్రెస్ట్ కేన్సర్ వంటి వాటికి ఈ ఔషధం వినియోగిసానతరు. అమెరికాలో అయితే అక్కడి సంస్థమెర్క్ షార్ప్ అండ్ ధోమ్ ఎల్ఎల్‌సి ఈ కీట్రూడా ఉత్పత్తి, అమ్మకాలకు ఎఫ్‌డిఎ అనుమతులు పొందింది.

# గర్ల్‌ఫ్రెండ్‌ను హత్యచేసి పొదల్లో పడేసి పరార్



**ముంబయి,జులై 27:** ముంబయి మహానగరంలో మహిళలపై దాష్టీకాలు పెరిగిపోతున్నాయి. 20 ఏళ్ల యువతిని ఆమె బాయ్‌ఫ్రెండ్ 20 సార్లు కత్తితో పొడిచి హత్యచేయడంతోపాటు ఆమె మృతదేహాన్ని పొరుగుననే ఉన్న ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలోని చెట్ల పొదల్లో పారేసి పరారయ్యాడు. రాత్రి రెండు గంటలప్రాంతంలో ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక బాలిక మృతదేహం ఉందన్న సమాచారం మాకు అందిందని వెంటనే ఆప్రాంతానికి తమ బృందం వెళ్లి పరిశీలించి చూడగా ఆమె శరీరంపై లెక్కలేనన్ని గాయా లున్నట్లు గుర్తించారని నవీ ముంబయి డిప్యూటి కమిషనర్ వివేక్ పన్సారే తెలిపారు. ఈ యువతిని యశశ్రీషిండే అనే యువకుడే హత్య చేసినట్లు నిర్ధారణ అయిందని, అతని ఆచూకీ తెలియడం లేదని,ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు.

# టీనేజి యువతిపై బిల్డర్ దాడి

## భవనం పైకప్పునుంచి పడిపోయిన యువతి

**న్యూఢిల్లీ,జులై 27:** ఒక భవనంపై బిల్డర్‌తోజరిగిన వాగ్వాదంలో ఒక టీనేజి బాలికపై బిల్డర్ చేయి చేసుకోవడంతోపాటు బాలిక ఆ ఇంటిపైకప్పు నుంచి కిందికి పడిపోయింది. బిల్డర్‌తో ఇంటి విషయమై వివాదం నడుస్తున్నదని ఈ వాగ్వాదంలోనే బిల్డర్ అసహనంతో యువతిపై చేయిచేసుకుని తోసివేసాడని పోలీసులు తెలిపారు. ఈ వాగ్వాదంలో బిల్డర్ చేతివాటం ప్రదర్శించాడు. ఆతడు యువతిని తోసి చేయి చేసుకోవడంతో ఆరు అడుగుల ఎత్తులో ఉన్న పైకప్పునుంచి ఆమె కిందికి పడిపోయింది. ఈ సంఘటన ఈనెల 25వ తేదీ ఢిల్లీలోనికిరారి ప్రాంతంలో జరిగింది. ఈసంఘటన వైరల్ కావడంతోపోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఆమన్ విహార్‌పోలీసులు బిల్డర్‌పై కేసు నమోదు చేసారు. స్థిరాస్తి వివాదం లోనే బిల్డర్‌కు టీనేజర్ మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి వెళ్లి బిల్డర్ చేయి చేసుకునేంత వరకూ వెళ్లిందని చెపుతున్నారు. బిల్డర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అధికారులు ఆతడిని పట్టు కునేందుకు ప్రత్యేక బృందాలను కూడా రంగంలోకి దించారు. మహిళలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలు రానురాను పెరుగుతున్నాయి. గత ఏడాది 12శాతం పెరిగాయి. ఎక్కువ కేసులు దేశ రాజధానిలోనే నమోద య్యాయి. 14,158 కేసులు మహిళలపై హింసకు సంబంధించిన కేసులున్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది ప్రతి గంటకు దేశంలో 50 కేసులు మహిళలక సంబంధించినవే ఉంటున్నాయి. ప్రతి వెయ్యిమంది మహిళల్లో 186.9కేసులు వారి పైనే నమోదవుతున్నట్లు ఎన్సీఆర్బీ డేటా చెపుతోంది.ప్రస్తుతం ఢిల్లీకేసు ఈ జాబితాలోనిదేనని చెప్పక తప్పదు.



# ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి ఇమ్రాన్ ఖాన్ పోటీ



**ఇస్లామాబాద్, జులై 27:** ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీ పడనున్నట్లు సమాచారం. పలు కేసుల్లో దోషిగా తేలడం, మరికొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన ప్రస్తుతం రావల్పిండిలోని అదియాలా జైల్లో ఉన్న విషయం తెలిసిందే. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఛాన్సెలర్‌గా 21 ఏళ్ల పాటు సర్వీసులో ఉన్న లార్డ్ ప్యాటెన్ రాజీనామాతో ఆ పదవి ఖాళీ అయింది. దీంతో ఈ పదవికి ఇమ్రాన్ పోటీ చేయనున్నట్లు ఆయన అంతర్జాతీయ వ్యవహారాల సలహాదారు జుల్ఫీ బుఖారీ ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఈ రేసులో ఖాన్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. జైల్లో ఉన్నప్పటికీ ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఇమ్రాన్ తరఫు న్యాయవాది తెలిపారు. 1972లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ విద్యనభ్యసించిన ఇమ్రాన్ ఖాన్ 2005నుంచి 2014 వరకు బ్రాడ్ ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఛాన్సెలర్‌గా పనిచేసినట్లు తెలిపారు.



# జపాన్‌లో భర్తలకు భార్యలు పాకెట్ మనీ

**టోక్యో, జులై 27:** ఉద్యోగం పురుష లక్షణం అనేది మన పెద్దలు చెప్పే మాట. ఆ మాటకు తగ్గట్టుగానే గతంలో భర్త ఉద్యోగం చేస్తే, భార్య ఇంటి బాధ్యతను తీసుకునేది. పురుషులు ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బును ఇంట్లోని ఆడవారికి ఇస్తే వారు పొదుపుగా ఖర్చు చేసి, మిగిలింది ఆదా చేసేవారు. కానీ నేటి సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ ఉద్యోగాలు చేస్తూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉంటున్నారు. అయితే ఈ రెండు పరిస్థితులకు భిన్నంగా జపాన్‌లోని చాలా ప్రాంతాల్లో మరో సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. జపాన్‌లోని ఓ ప్రాంతంలో భర్తలు సంపాదించే మొత్తం డబ్బులను భార్యల చేతిలో పెడతారట. స్త్రీలు ఆ డబ్బును ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, సేవింగ్స్ వంటి విషయాలకు ఉపయోగిస్తూ వాటిలో నుంచి నెలనెలా తమ భర్తలకు పాకెట్‌మనీ ఇస్తారట. అయితే భార్య ఎంత పాకెట్ మనీ ఇస్తే భర్తలు అంతే వినియోగించుకోవాలి. ఈ సంప్రదాయాన్ని జపాన్‌లో 'కొజుకై' అని అంటారు. ఇటీవల విడుదలైన ఓ నివేదిక ప్రకారం జపాన్‌లో 74 శాతం మంది మహిళలు ఇంటి పనులు చూసుకుంటూ డబ్బును ఆదా చేస్తున్నారు. వీరు ఈ విధంగా భార్యలకు డబ్బు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1. పురుషులు ఉద్యోగ బాధ్యతలు తీసుకుంటే స్త్రీలు ఇంటి ఆర్థిక నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలనేది వారి సంప్రదాయం. 2. సంపాదించిన డబ్బు అంతా భార్యకు ఇవ్వడం వల్ల వైవాహిక బంధంలో భార్యభర్తల మధ్య నమ్మకం, పారదర్శకత పెరుగుతుంది. 3. ఇంటి బడ్జెట్‌ను నిర్వహించడంలో స్త్రీలకు బాధ్యతనివ్వడం వల్ల అనవసర ఖర్చులు నివారించబడతాయి. ఈ సంప్రదాయం గురించి యోషిహిరో నోజావా (36) అనే వ్యక్తి మాట్లాడుతూ 'నేను ప్రతినెలా నా కష్టార్జితాన్ని నా భార్య చేతిలో పెడతాను. అందులోంచి అన్ని ఖర్చులూ పోగా కొంతమొత్తాన్ని ఆమె నాకు పాకెట్ మనీగా ఇస్తుంది. ఆ డబ్బును మాత్రమే నేను వినియోగించుకుంటాను.

మా పిల్లల చదువులు, ఇంటి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. పురుషులు చేసే అన వసర ఖర్చులను అరికట్టడమే ఈ సంప్రదాయం వెనక ఉన్న ముఖ్య ఉద్దేశం' అని పేర్కొన్నారు.



## మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి ఘనంగా నివాళులర్పించారు. శనివారం సిఎం నివాసంలో సలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు అబ్దుల్ కలాంను స్మరించుకున్నారు. ఒక శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో, అంతరిక్ష పరిశోధనా రంగంలో కలా చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని సిఎం పేర్కొన్నారు. తన రచనలతోనూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని సిఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో అబ్దుల్‌కలామ్‌కు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి నివాళులు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బిజెపి నేతలు ఆయన చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## 158 మంది మందుబాబులకు జైలుశిక్ష

### 12 మంది వాహనదారుల లైసెన్స్‌ల సస్పెన్షన్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** జంట నగరాలలో గడచిన 15 రోజుల వ్యవధిలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 158 మంది మం దు బాబులకు ఆయా ప్రాంతాల కోర్టులు ఒక రోజు నుంచి 15 రోజుల జైలు శిక్షను విధించాయి. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శనివారం నాడు మీడియా కు వివరాలు వెల్లడించారు. మొత్తం మీద 2483 మంది ద్విచక్ర వాహనదారులకు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా 158 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు తేలిందని ఆయన తెలిపారు. ఇందులో ఒకరికి 15 రోజులు, ఇద్దరికి 10 రోజులు, మరొకరికి ఎనిమిది రోజులు, ఆరుగురికి వారం రోజులు, నలుగురికి ఆరు రోజులు, నలుగురికి ఆరు రోజులు, ఏడుగురికి ఐదు రోజులు, 96 మందికి నాలుగు రోజులు, 12 మందికి మూడు రోజులు, 20 మందికి రెండు రోజులు, తొమ్మిది మందికి ఒక రోజు జైలు శిక్ష పడిందని ట్రాఫిక్ చీఫ్ తెలిపారు. దీంతో పాటు ఐదుగురి లైసెన్స్‌లు ఆరు నెలలు, ముగ్గురి లైసెన్స్ నాలుగు నెలలు, నలుగురి లై సెన్స్ మూడు నెలల పాటు సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మందు బాబుల నుంచి 34 లక్షల రెండు వేల 300 రూపాయల జరిమానాను వసూలు చేశామని ఆయన వెల్లడించారు. 26వ తేదీన నిర్వహించిన డ్రంకన్ డ్రైవిం గ్‌లో 70 మంది మందు బాబులకు జైలు శిక్ష పడిందని విశ్వప్రసాద్ తెలిపారు. 97 మంది వాహ నదారులు వంద మిల్లీగ్రాముల నుంచి 200 మిల్లీగ్రాముల వరకు మద్యం సేవించినట్లు తేలిందని ఆయన వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినంగా వుంటామని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలకు మద్యం తాగి వాహనాలు నడపడం ప్రధాన కారణమని, ఈ విషయంలో వాహనదారులు మద్యపానానికి దూరంగా ఉండాలని ఆయన కోరారు.

## ఆగస్టు 7 నుంచి పిఇ సెట్-2024 కౌన్సెలింగ్

### 31న నోటిఫికేన్ జారీ.. ఆగస్టు 20న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీపీఈడీ, డీపీఈడీ కాలేజీల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈ సెట్-2024 కౌన్సెలింగ్ ఆగస్టు 7 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 31న జారీ చేయనున్నారు. ఎడ్ సెట్, పీఈ సెట్‌ల అడ్మిషన్ల కమిటీ సమావేశం శనివారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు హాజరయ్యారు. పీఈ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 31న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఆగస్టు 7 నుంచి 14 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఆగస్టు 13, 14 తేదిల్లో నిర్వహిస్తారు. కౌన్సెలింగ్‌కి అర్హుల వారి జాబితాను ఆగస్టు 14న ప్రకటిస్తారు. ఆగస్టు 16, 17 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 18న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఆగస్టు 20న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఆగస్టు 21 నుంచి 24 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 27 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు.



ప్రసంగిస్తున్న ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వెన్నెల

## స్మితాసబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

### సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వెన్నెల

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 27, ప్రభాతవార్త:** దివ్యాంగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మీతా సభర్వాల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వెన్నెల డిమాండ్‌చేశారు. శనివారం అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. స్మీతాసభర్వాల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రముఖ విద్యావేత్త, సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి అధినేత్రి బాలలత చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించారు నేడు సమాజంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన ప్రవర్తించిన వారి పట్ల చర్యలు తీసుకోవాలని, తాను గద్దర్ కుమార్తెగా సంపూర్ణంగా అండగా నిలుస్తామన్నారు. బాధ్యతగల ఉన్నతాధికారిగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండగా దివ్యాంగులకు వ్యతిరేకంగా మాట్లాడడం పట్ల ప్రజలపై తీవ్రంగా ప్రభావం ఉంటుందన్నారు. ఉన్నతస్థాయి అధికారి హోదాలో బాధ్యతా రాహితంగా మాట్లాడడం విచారకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరంగా నిబంధనలు సవరించాల్సి న ఎంతైనా ఉందన్నారు.

# కాంగ్రెస్ అంటే దోకా X కెసిఆర్ అంటేనే మోసం

### హరీశ్‌రావు వర్సెస్ భట్టి

### అసెంబ్లీలో ఢీ అంటే ఢీ

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ మంత్రి హరీష్‌రావు ఢీ అంటే ఢీ అన్నట్లుగా విమర్శలు గుప్పించారు. అన్ని విధాలా ప్రభుత్వం ధోకా చేసిదంటూ మాజీ మంత్రి హరీష్‌రావు అంటే, అన్ని రంగాలకు కేటాయింపులు చూసి ఈర్షతో బిఆర్ఎస్ విమర్శలు చేస్తున్నారంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలు వాడీవేడిగా కొనసాగాయి. ఇటు విపక్షం, అటు అధికార పక్షం ఇద్దరు కౌంటర్, ఎన్‌కౌంటర్‌ల వేస్తూ సభలో వేడిపుట్టించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ మంత్రి హరీష్‌రావు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. శనివారం శాసనసభలో బడ్జెట్ పద్దుపై చర్చ సందర్భంగా మొదట హరీష్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు బిఆర్ఎస్ టార్గెట్‌గానే బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు.



ప్రభుత్వం పచ్చి అబద్దాలు ఆడుతుందన్నారు. ఎనిమిది నెలలో ప్రభుత్వం ఎన్ని పథకాలకు మంగళం పాడిందో దోకా అంటూ మండిపడ్డారు. ధోకా లేకుండా ఉన్న తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ధోకా ఇచ్చిందన్నారు. ప్రతి మహిళలకు నెలకు రూ.2500, రైతు భరోసా కింద రైతన్నలకు, కౌలు రైతుకు రూ.15వేలు, డిసెంబరు 9న రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ, అన్ని పంటలకు మద్దతు ధరపై రూ.500 బోనస్, విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ఆటో డ్రైవర్లకు రూ.12వేల ఆర్థిక సాయం, ప్రతి రోజు సిఎం ప్రజాదర్బార్ దోకా, దోకా, దోకా దోకా కాంగ్రెస్ అంటూ దోకా అంటూ హరీష్‌రావు విమర్శలు గుప్పించారు.

దీనిపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. హరీష్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నాన్రన్నారు. బిఆర్ఎస్ నేతలు ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారన్నారు. హరీష్‌రావుకు బడ్జెట్ అంటే కంటగింపులా ఉందన్నారు. ఎంత దొరికితే అంత దోచుకోవాలనే ఆలోచన బిఆర్ఎస్‌ది అన్నారు. సభ్యులు హరీష్‌రావు మాట్లాడుతూ మద్యంపై ఏడు వేల కోట్ల ఆదాయం ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. మద్యం ధరలు పెంచి ఈ ఆదాయం సమకూర్చుకుంటారా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ ఆదాయం పెంచడం అంటేమద్యాన్ని ప్రోత్సాహించడమే అన్నారు. ఈ



విషయంపై భట్టి విక్రమార్క మాట్లాడుతూ టానిక్ లాంటి మద్యం షాపులు పెట్టి ప్రభుత్వాన్ని ఆదాయం రాకుండా కొద్ది మంది కుటుంబాల చేతుల్లో బిఆర్ఎస్ నాయకులు పెట్టాలన్నారు. పలు అంశాలపై రెండు గంటల పాలు ఢీ అంటే ఢీ మాటల యుద్ధం కొనసాగింది.

## సామాజిక భద్రత పెన్షన్లలో అనర్హుల వాటా ఎక్కువ

### పెన్షన్ ఆలస్యం జులై 2020 నుంచే మొదలైంది

### మహిళా శిశుసంక్షేమం, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** సామాజిక భద్రత కోసం ఇచ్చే పెన్షన్‌లను గత ప్రభుత్వం ప్రభుత్వ సర్వీసులలో పదవీవిరమణ పొంది 24వేలు 30వేలు పెన్షన్ తీసుకొనేవారికి కూడా ఇచ్చి ప్రభుత్వ ధనం దుబారా చేసిందని, సుమారు ఐదు వేల మందికి రెండువేల పెన్షన్ కూడా ఇచ్చారని సీతక్క సభకు తెలిపారు. అసెంబ్లీలో హరీశ్‌రావు నాలుగువేల పెన్షన్ మే నెల నుంచి రావడం లేదని జూన్, జులై నెలలు ఇప్పటికే గడిచాయని, ఇక ఆగస్టు కూడా వస్తుం దని అనడంతో సీతక్క హరీశ్‌కు దీటుగా సమాధానం ఇచ్చారు.

2020 జులై నెలలో పెన్షన్ ఇవ్వడం నెల రోజులు లేటైందని అప్పటి నుంచి అది ఒక నెల ఆలస్యంగా ఇస్తున్నారని నా దగ్గర ఆన్ రికార్డు ఉందని అధికారులు తెలి పారని ఆమె చెప్పారు. 2018 ఎలక్షన్‌లో పెన్షన్ వయస్సు 65 యేళ్ల నుంచి 55 యేళ్లకు కుదిస్తామని మూడున్నరేళ్ల తరువాత ఆనాటి బిఆర్ఎస్ ప్రభు త్వం అమలు చేసిందని ఆమె గుర్తు చేశారు.

అర్హులకు కాకుండా అనేకమంది అనర్హులకు పెన్షన్ ఇచ్చారని కార్పొరేషన్ చైర్మన్‌లు ఉంటూ చైర్మన్ అలవెన్స్ తీసుకొంటూ ఆరువేల పెన్షన్ కూడ తీసుకున్నవి ఆరువేల వరకు ఉన్నాయని ఆమె తెలిపారు. అద్భుతంగా అబద్ధాలను మా మీద ప్రచారం చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మీరు ఉన్నప్పుడు కూడా 31తేదీ 16వ తారీఖు, 26వ తారీఖు, 27వ తారీఖు పెన్షన్లు ఇచ్చారని గుర్తు చేశారు. 2014 నుంచి మొత్తం డేటా నావద్ద ఉందని, మీరేదో.. మీరు చెప్పింది కరెక్టు ఇతరులు



చెప్పింది తప్పు అని.. మేంతప్ప దేశంలో ఎవ్వరు సరిగా పాలించరని అనుకుంటున్నారని ఆమె అన్నారు.

దీనికి హరీశ్‌రావు సమాధానం చెబుతూ మీరు ఎంతసేపు మావి చెబుతున్నారు.. మేం తప్పు చేశాం కాబట్టి ప్రతిపక్షంలో జనం కూర్చొబెట్టారు.. మీరు అదే తప్పు చేస్తారా అలా అయితే మీరు ఇక్కడికి వస్తారు మేం అక్కడ కూర్చొంటాం అని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి

### ఆర్టీసీ సమ్మెలో కార్మికులపై పెట్టిన కేసులను కూడా..

### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 21 జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసిన పేదలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే ఆర్‌టీసీ సమ్మె సందర్భంగా కార్మికులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, జి నాగయ్య, పి ప్రభాకర్ శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారానికి వచ్చిన సందర్భంగా ఇంటింటి సర్వేలో 31 లక్షల మంది పేదలున్నారని ప్రకటించిందని.. గత 10 సంవత్సరాలుగా పేదలకి ఇండ్ల స్థలాలుగానీ, ఇళ్లుగాని నిర్మించి ఇవ్వలేదన్నారు. 2022 నుంచి 2024 వరకు 21 జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకున్నారని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆ గుడిసెలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చివేసిందని.. అరెస్టులు చేసి, అక్రమంగా కేసులు పెట్టిందని తెలిపారు. కేసులు పెట్టినా పేదలు అక్కడే ఉంటున్నారని సీపీఎం నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వరంగల్, హన్మకొండ, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, జగిత్యాల జిల్లాల్లో జగిత్యాల, కోరుట్లలో పేదలపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా 307 లాంటి సెక్షన్లతో అక్రమ కేసులు బనాయించారు. సీపీఎం ప్రతినిధి బృందం రెండుసార్లు తమరిని కలిసిన సందర్భంగా, పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని కోరగా తమరు సానుకూలంగా స్పందించి అసెంబ్లీలోనే పెట్టి కేసులు రద్దు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కేసులు రద్దుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఎం నేతలు కోరారు.

## గ్రూప్-4 మెరిట్ జాబితాలోని మానసిక దివ్యాంగ అభ్యర్థులకు 30 నుంచి పరీక్షలు

### ఆగస్టు 5 వరకు ఎర్రగడ్డ

### ఆస్పత్రిలో పరీక్షల నిర్వహణ

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షల ఫలితాల అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన మెరిట్ జాబితాలను ఇప్పటికే కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వారిలో పీపుల్స్ విత్ డిజేబుల్డ్ (పీడబ్ల్యూడీ) మెంటల్ హెల్త్(ఎంహెచ్) హ్యాండీ క్యాప్‌లుగా ఉన్న వారికి ఈ నెల 30 నుంచి ఆగసు 5 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటిజం, మెంటల్ ఇల్‌నెస్, ఇంటెక్చువల్ డిజెబుల్టీ క్యాండిడేట్స్‌కి సంబంధించి ఎర్రగడ్డలోని మెంటల్ కేర్ ఆసుపత్రిలో పరీక్షలను నిర్వహించనున్నారు.

అభ్యర్థులకి ఉదయం 9.15 గంటల నుంచి పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఏ రోజు ఎంత మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరు కావాలనే వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు అధికారులు పేర్కొన్నారు. ఆయా తేదీల వారీగా అభ్యర్థులు పరీక్షలకి హాజ రు కావాలని సూచించారు.

పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు ఒకరిని సహాయకులుగా తెచ్చుకోవడానికి అనుమతించారు. అభ్యర్థులు తమ గ్రూప్-4 హాల్ టికెట్స్‌తోపాటు.. ఇతర కమిషన్ సూచించిన సర్టిఫికెట్స్‌తో పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022 డిసెంబర్ 1వ తేదిన నోటిఫికేషన్ నంబర్ 19-2022ను టీజీపీఎస్‌సీ జారీ చేసింది. జులై 2023లో పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

## వ్యవసాయంపై ఒక్క మంత్రికి అవగాహన లేదు : మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** వ్యవసాయంపై రాష్ట్రంలోని ఒక్కమంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి, నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారన్నారు. అమేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలతో కలిసి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడారు. నీళ్ల ఎలా లిఫ్ట్



చేయాలో తెలిసే కెసిఆర్ కన్నేపల్లి వద్ద పంప్‌హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతుందని ఇప్పుడు మేడిగడ్డవద్ద నీరు వృథాగా పోతున్నాయని తెలిపారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్ల లేక ఎండిపోతున్నాయని.. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్లకోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డిఎస్‌ఎ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతుందని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్ల ఇచ్చేఉద్దేశ్యం లేదని కాంగ్రెస్ బిజెపిలు కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డిఎఎస్‌ఎ హైదరాబాద్ రాకుండానే ఢిల్లీ నుంచే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పినట్లు రిపోర్టు ఇచ్చిందని విమర్శించారు.

**మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు ఇవ్వలేదు : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు ఇప్పటికి ఇవ్వలేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒకటోతేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు గొప్పగా చెబుతుందని అవన్నీ తప్పుడు ప్రకటనలే అన్నారు. అధికారంలోకి వచ్చాక 3నెలల పెన్షన్‌కూడా ఎగ్గొట్టిందని మండిపడ్డారు.

## ఇవి చార్జింగ్ హబ్‌తో వాహనదారులకు ఎంతో మేలు

### ఒకేసారి 102 కార్లు చార్జింగ్ చేసే సదుపాయం : జయేష్ రంజన్

**శంషాబాద్, జులై 27, ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంతంలో ఏర్పాటు చేసిన గ్లిడ వివి చార్జింగ్ హబ్‌ను తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ప్రారంభించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఆవరణలో గ్లీడా ఇవి చార్జింగ్ సంస్థ ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వెహికల్స్ చార్జింగ్ సెంటర్‌ను జయేష్‌రంజన్ శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం వలన వాతా వరణ కాలుష్యం తగ్గి పోతుందని దానితోపాటు కార్ల వినియోగ దారులకు డీజిల్ పెట్రోల్ విని యోగం నుండి ఊరట లభిస్తుందని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి మార్కెట్లోకి వచ్చిన ఈవీ కార్ల వలన ఇంధనం ఎంతో ఆదా అవుతుందని తెలిపారు. అనేక మంది క్యాబ్ డ్రైవర్లు ఇంతర వినియోగ దారులకు అందుబాటులో ఉండే విధంగా ఇవి చార్జింగ్ హబ్బు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్లీడా ఈ చార్జింగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎలక్ట్రానిక్ వెహికల్స్ చార్జింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న జయేష్‌రంజన్

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బడ్జెట్‌లకు తేడా లేదు

### బడ్జెట్‌లో ఏ జిల్లా పేరు ఉచ్చరించలేదని జిల్లాలో నిరసన చేపట్టాలా?

### యేటా తొమ్మిది లక్షల కోట్ల బడ్జెట్ పెడితే కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు అవకాశం

### ఫసల్‌బీమా ప్రీమియం గడువు ముగుస్తున్నా స్పందలేని రేవంత్ ప్రభుత్వం

### సర్పంచ్ ఎన్నికలు తక్షణమే నిర్వహించండి.. లేదా గ్రామాలకు నిధులైనా మంజూరు చేయాలి: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాల పేర్లు ఉచ్చరించ లేదని ఆయా జిల్లాలలో నిరసనలు చేపట్టాలా? కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి దినమే యూనియన్ బడ్జెట్‌పై సమాఖ్యస్ఫూర్తికి భంగకలిగే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చ ప్రారంభించి కేంద్రప్రభుత్వంతో గత పాలకులవలే ఘర్షణవాతావర్ణంకు బీజం వేశారని అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బిజెపి పార్టీకి చెందిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా తొమ్మిది లక్షల కోట్లతో బడ్జెట్ పెడితేనే కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేసేందు వీలవుతుందని ప్రస్తుత కేటాయింపులు వేటికి సరిపోవని ప్రజలను భ్రమ పెట్టడమే అని అన్నారు.

ఇప్పటికైనా తెలంగాణ ఆర్థిక పరిస్థితి వివరించి ప్రజలకు క్షమాపణ చెప్పి అలవికాని ఆశలతో వండి వార్చిన పథకాలు అటుకెక్కించాలని పాయల్‌శంకర్ సూచించారు, కేంద్ర బడ్జెట్ విషయంలో బిఆర్ఎస్ చేసిన పొరపాటును కాంగ్రెస్‌పార్టీ చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి అధికారికంగా రావాల్సి న అన్ని నిధులను కేంద్రం అందిస్తుందని అనవసరంగా కేంద్రంతో గొడవలు పెట్టుకొని రావాల్సి న నిధులు రాకుండా చేసుకోవద్దని పాయల్ శంకర్‌హితవు చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మూసలోనే కాంగ్రెస్ బడ్జెట్ ఉందని ఆయన ఎగతాళీచేశారు.

రెండు ప్రభుత్వాలు విలువై భూములను అమ్ముకొని ఖర్చుచేసుకోవాలనే వైఖరిలోనే ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 14వేల కోట్లు అదనంగా సమకూరుస్తామని బడ్జెట్ పద్దులో పెట్టారని అంతమొత్తం ఎక్కడి నుంచి తెస్తారని కాంగ్రెస్ ప్రభుత్వంను ఆయన నిలదీశారు. ఋణమాఫికి 76వేల కోట్లపైచిలుకు నిధులు అవసరమవుతాయని కానీ31వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తే మిగితావి ఎలా అని ఆయన ప్రశ్నించారు. మిగితా రుణాలు ఎప్పుడు మాఫీ చేస్తారని ప్రశ్నించారు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తేనే కేంద్రం నుంచి గ్రాంటు వస్తుందని ఇప్పటికైనా ఎన్నికలు జరపండి లేదా గ్రామపంచాయతీ నిర్వహణకు నిధులైనా రాష్ట్రప్రభుత్వం విడుదల చేస్తూ ఆ భారం ఎత్తుకోవాలని సూచిం చారు. గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్, ట్రాక్టర్‌కు డీజిల్ కొనుక్కోవడానికి రూపాయలు లేవని మున్సిపాల్టీలో కూడా కరెంటు బుగ్గలు కొనుగోలు చేసుకొనేందుకు నిధులు లేవని ఆయన అన్నారు. తక్షణమే తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతే గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వచ్చే నిధులు రావని రాష్ట్రనికి ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అమలు చేస్తామని చెప్పిందని జూలై ముగుస్తున్నా ఇంకా అమలు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

రాష్ట్రఆర్థిక పరిస్థితిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, బిసి, కార్పొరేషన్ ద్వారా నిధులు దొరికేవని కానీ పదేళ్ళుగా ఆ కార్పొరేషన్ నుంచి నిధుల యువతకు అందడంలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వలే కాకుండా కాంగ్రెస్ అయినా ప్రజా సమస్యలు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల పాలక వర్గం పదవి కాలం జనవరిలో ముగిసింది స్పెషలన ఆఫీసర్ల పాలనలో గ్రామాలు ఉన్నాయి వీలైనంత తొందరలో పంచాయతీ ఎన్నికలు జరుపాలని అన్నారు.

# గొర్రెలు, చీరెలు, బిఆర్‌ఎస్‌పై విచారణకు సిద్ధమేనా?

## అప్పులు సరే.. అమ్మకాల లెక్కలేవి?

### తెలంగాణ ఆడబిడ్డల సెంటిమెంట్‌తో దోపిడీ

### బడ్జెట్‌పై జరిగిన చర్చలో బిఆర్‌ఎస్‌ను ఘాటుగా విమర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో అవుటర్ రింగ్‌రోడ్ (ఓఆర్‌ఆర్), గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరల అక్రమాలపై విచారణకు సిద్ధమేనా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసి రారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్‌కు గుండు సున్నా ఇచ్చినా ఇంకా బుద్ధి మార లేదని మండిపడ్డారు. శాసనసభలో బడ్జెట్‌పై శనివారం జరిగిన చర్చను పురస్కరించుకుని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు చేసిన విమర్శలపై స్పందిస్తూ బిఆర్‌ఎస్ అన్ని రంగాల్లోనూ అవినీతి చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల విలువైన ఓఆర్‌ఆర్‌ను 7 వేల కోట్ల రూపాయలకు అమ్మిందని ఆరోపించారు. పల్లి బఠాణీలు అమ్మినట్లు ఔటర్ రింగ్ రోడ్డును అమ్ముకునానరని విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకంలో 700 కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని ఆరోపించారు. చివరకు బతుకమ్మ చీరలపై కూడా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. తెలంగాణ ఆడబిడ్డల సెంటిమెంట్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. బతుకమ్మ చీరలని నేతన్నలకు పని కల్పిస్తామని చెప్పి సూరత్ నుండి కిలోల లెక్కన తీసుకువచ్చి పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. కురుమ, యాదవులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి ఇప్పుడు ఇప్పుడు మరొకటి చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిందే 80 వేల కోటల రూపాయలు అయితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని నిన్నా, మొన్నటి వరకూ అన్నారని, ఇప్పుడేమో 94 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మేడగడ్డ ఎఎలా కూలింది, ఇంకేమైనా మిగిలిందా అని చూసేందుకు బిఆర్‌ఎస్ నేతలు నిన్న మేడిగడ్డకు వెళ్లారని సీఎం సెటైర్ వేశారు.



ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరుకు గడచిన పదేళ్లలో ఎక్కువ అన్యాయం జరిగిందని, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి, సంగంబండ, రాజోలి బండ, జూరాల ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి బీఆర్‌ఎస్ నేతల దుర్మార్గం కాదా అని నిలదీశారు. తమ హయంలో అప్పులు చేసి అవి కట్టినాం, ఇవి కట్టినామని లెక్కలను గూర్చి చెబుతున్నారు తప్ప భూముల అమ్మకాల లెక్కలు మాత్రం చెప్పడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో వేల కోట్ల రూపాయల విలువైన భూములు అమ్ముకున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చిందన్నారు. పాలమూరు ప్రజలు ఏం పాపం చేశారని, మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయలేదని నిలదీశారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి జిల్లాలపై మాత్రం ప్రాజెక్టుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం రోడ్డు కాని, కనీసం మురుకాల్వకు కాని నిధులు ఇవ్వ లేదన్నారు. తప్పిదాలు చేసి జిల్లాలో ఉన్న ఆస్తులు అమ్ముకున్నారు కానీ సాగు నీరు మాత్రం ఇవ్వ లేదన్నారు.

బిఆర్‌ఎస్ హయంలో ఎన్ని వేల కోట్ల రూపాయల విలువైన భూములు అమ్మారో లెక్కలు తీస్తామని హెచ్చరించారు. కేసీఆర్‌కు పాలమూరు జిల్లా ప్రజలు ఏం అన్యాయం చేశారని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలోని సాగు నీటి పారుదల ప్రాజెక్టులు పదేళ్లలోనూ పూర్తిగా నిర్లక్ష్యం, వివక్షత చూపారన్నారు. రంగారెడ్డి జిల్లాల్లో భూములను కొల్లగొట్టి, చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం కన్నా ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఎక్కువ జరిగిందని చెప్పారు. సభ్యులు మాట్లాడే తప్పును సరిచేసే బాధ్యత తనపై ఉందని చెప్పారు. సభలో అబద్ధాలు చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. హరీష్‌రావు నోరు తెరస్తే అబద్ధాలు చెబుతున్నారని, వీటిని సహించేది లేదన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను ఇస్తున్నామని తెలిపారు. అబద్దాలను రికార్డుల నుండి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని పేర్కొన్నారు. ప్రజలను బిఆర్‌ఎస్ నేతలు మభ్య పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

## శాసనమండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చ

### రాత్రి పొద్దుపోయాక భట్టి సమాధానం

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్-2024పై శనివారం శాసనమండలిలో చర్చ జరిగింది. సభ ఉదయం 10 గంటలకి ప్రారంభం కాగానే మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ్యులకి స్పెషల్ మెన్షన్స్‌తోపాటు పిటిషన్లకి అవకాశం కల్పించారు. దీంతో కొందరు సభ్యులు తమ తరఫున పిటిషన్లను, స్పెషల్ మెన్షన్స్‌ను సమర్పించారు. అనంతరం బడ్జెట్‌పై చర్చను ప్రారంభించారు. చర్చలో భాగంగా మండలి బీఆర్‌ఎస్‌పక్ష నేత మధుసూదనాచారి, రాజేశ్వరరావు, తాతా మధు, దేశపతి శ్రీనివాస్, కాంగ్రెస్ తరఫున జీవన్ రెడ్డి, తీర్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, బీజేపీ తరఫున ఏవీఎన్ రెడ్డి, ఎంఐఎం తరఫున మీర్జా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ బడ్జెట్ మొత్తం ఆత్మస్తుతి పరనింద లాగా ఉందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయలేదని చెబుతోంది తప్ప తాము ఏమి చేశారో చెప్పడంలేదని ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఇంకా సస్పెన్స్ కాలేదన్నారు. మూసీ ప్రక్షాళన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానసపుత్రిక పథకంగా తాను భావిస్తున్నానని దానిని పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన కొన్ని హామీల అమలుకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపును పొందుపరచలేదని... వాటిని ఎలా అమలు చేస్తారో చెప్పాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవ పరిస్థితులకి దగ్గరగా ఉన్నట్లుగా తాను భావిస్తున్నానని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## అది శ్వేతపత్రం కాదు.. సాకుల పత్రం

### చంద్రబాబు సూపర్‌సిక్స్ కాస్త డకౌట్ అయ్యింది

### వైసిపి మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 27,ప్రభాతవార్త:** ఏపీ ఆర్థిక శ్వేతపత్రంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇది శ్వేతపత్రమా లేక సాకు పత్రమా అని ప్రశ్నించారు. చంద్రబాబు సూపర్‌సిక్స్ కాస్త డకౌట్ అయ్యిందని ఆరోపించారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు శ్వేతపత్రం 30పేజీలకు పైగా ఉందన్నారు. వైట్‌పేపర్‌లో సమస్యలు చెప్పి, వాటిని తాము ఎలా పరిష్కరిస్తామో చెబుతారని కానీ ఇది మాత్రం సమస్యలు చెప్పి చేతులెత్తేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాబట్టి ఇది శ్వేతపత్రం కాదని ..సాకుపత్రం మాత్రమేనని స్పష్టం చేశారు. టిడిపి ఇచ్చిన హామీలకు రూ.2.50లక్షల కోట్లు కావాలని చంద్రబాబు చెప్పున్నారని డేటా లేకుండానే శ్వేతపత్రం ఎలావిడుదల చేశారని ప్రశ్నించారు. మీకు అపారమైన అనుభవం ఉందని కదా ప్రజలు ఎన్నుకున్నది. మీరే చెతులెత్తేస్తే ఎలా అని ..ఇందులో ప్రజా భాగస్వామ్యం కావాలని అడటం ఏంటని నిలదీశారు. గతంలో వైసిపి ప్రభుత్వం అప్పులు చేస్తే రాష్ట్ర అప్పులు పాలైందని టిడిపి నేతలు, ఎల్లోమీడియా పదేపదే మాట్లాడారని, ఇప్పుడు ప్రభుత్వం అప్పులు చేస్తే ఎందుకు మాట్లాడటం లేదని బుగ్గన ప్రశ్నించారు. వైసిపి చేస్తే తప్పు.. తాము చేస్తే నెప్పా అని నిలదీశారు.

## ప్రొ. హరగోపాల్ గొప్ప మానవతావాది

### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 27, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ హరగోపాల్ గొప్ప మానవతావాది అని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. 'సామాజిక చలనం-ప్రజాస్వామిక ప్రతిస్పందన'(సామాజిక చలనంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆలోచనలు-ఆరు పుస్తకాల పరిచయం-ఒక రోజంతా సభ-ప్రసంగ పాఠాలు' పుస్తకావిష్కరణ సభ శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక రాజేంద్రబాబు అర్వాణి అధ్యక్షతన జరిగింది. ఆయన వెలువరించిన ఆరు పుస్తకాలలో ఆకర్షణీయమైన విషయాలను పొందుపరిచారన్నారు. ప్రొఫెసర్ ప్రసంగాలు, రచనల వల్ల విప్లవాత్మక మార్పు రాకున్నా కొంతవరకైనా మార్పు వస్తుందని, రాజ్యాంగాన్ని కొంతలోకొంతైనా రక్షించబడుతుందన్నారు. సంఘం, సౌభ్రాతృత్వం, సమానత్వం గురించి మాట్లాడితే ప్రస్తుత పరిస్థితుల్లో 'అర్బన్ నక్సలైట్స్' అంటున్న పరిస్థితి దాపురించిందన్నారు. రాజ్యాంగం విషయంలో ప్రొఫెసర్ హరగోపాల్ గత 60 సంవత్సరాలుగా మాట్లాడుతున్నారని, అర్థంచేసుకున్న వారు గౌరవిస్తున్నారని, ఆయన రచించిన పుస్తకాలలోని సారాంశం ఆకర్షణీయమైన పుస్తకాలుగా పేరును సంపాదించాయన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పాతబస్తీ మెట్రో నిర్లక్ష్యం

### హైదరాబాద్ నగరం మెట్రో రైల్‌కు నేనే కారణం

### ఆక్రమణకు గురవుతున్న వక్ఫ్ ఆస్తులను కాపాడండి

### అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** పాతబస్తీకి మెట్రో రైల్‌ను తీసుకొచ్చే విషయంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. హైదరాబాద్ అంతా మెట్రో తిరుగుతోంది కానీ, పాతబస్తీకి మాత్రం రాలేదని విమర్శించారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హైటెక్ సిటీ, గచ్చిబౌలిని అభివృద్ధి చేసింది కానీ, పాతబస్తీని మాత్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్నిసార్లు కోరినా పాతబస్తీ అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణలకు గరవుతున్నాయనీ, వక్ఫ్ బోర్డులో ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయిన ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలన్నారు. రాజధాని హైదరాబాద్ నగరంలో విలువైన వక్ఫ్ భూములు ఉన్నాయనీ, వాటిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం సైతం సమకూరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పాతబస్తీలో రాత్రి పది గంటలు దాటితే పోలీసులు దుకాణాలు బంద్ చేయిస్తున్నారనీ, దీనిపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

**సీఎం రేవంత్‌ను చూస్తే గర్వంగా ఉంది...**

అసెంబ్లీలో ప్రసంగం సందర్భంగా అక్బరుద్దీన్ సీఎం రేవంత్ రెడ్డిపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిగా సభాధ్యక్షుడి స్థానంలో రేవంత్ రెడ్డిని చూడటం గర్వంగా ఉందని అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు.

## హాఫ్ నాల్జెడ్‌పై రగడ.. మద్యంపై వివాదం

### గందరగోళంగా సభా వ్యవహారాలు

### భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, హరీశ్ మధ్య మాటల తూటాలు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** శాసనసభలో అధికార, విపక్ష బిఆర్‌ఎస్ మధ్య మాటల తూటాలు పేలాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాస్పద వ్యాఖ్యలు చేసుకోవడంతో సభలో వాతావరణం వేడెక్కింది. హాఫ్ నాలెడ్జ్ పదంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హరీష్‌రావుకు మధ్య హాట్ హాట్ కామెంట్లతో రగడ నెలకొంది. ఇక మద్యం విషయంలో మరో మంత్రి మల్లు భట్టి విక్రమార్క, హరీష్‌రావు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. శాసనసభలో శనివారం బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాలకు చట్ట బద్ధ



కల్పిస్తామని దాన్ని పక్కన పడేశారన్నారు. నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. గోచి ఊడగొడతా, తొడ కొడతా అని సీఎం అంటారని చెప్పారు. 100 రోజుల్లో గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని సంతకాలతో సోనియా బొమ్మతో పంపిణీ చేసి ఇప్పుడు పరువు తీశారని ఎద్దేవా చేశారు. గ్రూప్ 2 వాయిదా వేయమంటే సన్నాసులని వ్యాఖ్యానించి, మళ్లీ ఆ పరీక్షలను వాయిదా వేశారని, ఎవరు సన్నాసులని ముఖ్య మంత్రి నుద్దేశించి వ్యాఖ్యానించారు. సిఎం స్థాయిలో ఉన్నప్పుడు బాధ్యతగా మాట్లాడితే పదవికి, రాష్ట్రానికి గౌరవం వస్తుందన్నారు. వీటిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసు కుని 2001లో బిఆర్‌ఎస్ పార్టీ పెట్టినప్పుడు రాష్ట్రం ఏర్పడితే మొట్టమొదటి సిఎం దళితు డవుతారని చెప్పారని, లేకుంటే మెడమీద తల తీసుకుంటానని అన్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూంలు, 24 గంటల కరెంటు అంతా అబద్ధ మన్నారు. మోసాలు, దగా, కుట్రలు, కుతం త్రాలు, అబద్దాలు అన్నీ బిఆర్‌ఎస్ పార్టీ పుట్టిన తర్వాతే పుట్టాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతలో పశువుల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే లను కొనుగోలు చేశారన్నారు. హరీష్‌రావు మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమ ర్శించారు. వారిదగ్గర సబ్జెక్ట్ లేదని ఎద్దేవా చేశారు.

## తెలంగాణకే వన్నెతెచ్చిన ఆణిముత్యం సినారె

### రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

### ప్రముఖ కవి యాకూబ్‌కు సినారె పురస్కారం ప్రదానం



డా. సినారె సాహితీ పురస్కారంతో డా. యాకూబ్‌ను సత్కరిస్తున్న చిన్నారెడ్డి, శివారెడ్డి, వెంకన్న, చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 27, ప్రభాతవార్త :** పుట్టింది రాజన్న సిరిసిల్లా జిల్లా, హనుమాజీపేటలోనైనా యావత్ తెలంగాణ రాష్ట్రానికే వన్నెతెచ్చిన ఆణిముత్యం డా. సి.నారాయణరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సినారె స్మృతిని పదిలపరిచేలా తనవంతు సంపూర్ణ కృషిచేస్తానని భరోసానిచ్చారు. సినారె పురస్కారమందుకున్న ప్రముఖకవి యాకూబ్ కవిగా, తెలుగు అధ్యాపకునిగా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. శనివారం రాత్రి డా. సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని పరిషత్తు ప్రతీయేటా ప్రదానం చేస్తున్న ప్రతిష్టాత్మక డా. సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కార ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. డా. జి.చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా, శాసనమండలి సభ్యుడు ప్రజాకవి గోరటి వెంకన్న తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రముఖకవి, విమర్శకుడు డా. యాకూబ్‌ను ఘనంగా సత్కరించి డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం, పురస్కారం కింద 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో యాకూబ్‌ను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసంలో యాకూబ్ తన కవితల ద్వారా సినారే శుభాశీస్సులు, ప్రశంసలు అందుకున్న అదృష్టవంతుడని అన్నారు. ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో డా. సి.నారాయణరెడ్డి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. పురస్కార స్వీకర్త యాకూబ్ కవిసంగమం ద్వారా తెలుగు కవిత్వానికి ఒకతరాన్ని తయారుచేసి అందించడం గొప్ప విశేషమన్నారు.

## బడ్జెట్‌లో విజన్ లేదు.. విషయం లేదు

### ఇదో అవాస్తవాల రాజకీయ పత్రం

### అసెంబ్లీలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విజన్ లేదని, విషయం అసలే లేదని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల టి హరీష్‌రావు విమర్శించారు. తమ పార్టీపై ఆరోపణలతోనే బడ్జెట్ ప్రసంగం నిండి ఉందని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీయే పెద్ద ధోకా అని వ్యాఖ్యానించారు. శాసనసభలో శనివారం వార్షిక అంచనా బడ్జెట్‌పై మాట్లాడుతూ ఇదో అవాస్తవాల రాజకీయ పత్రం అన్నారు. రాష్ట్ర ప్రజలకు మీ ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజల కళ్లలో దుమ్ముకొడుతున్నారని వ్యాఖ్యానించారు. రాహుల్, సోనియా గౌరవం, పరువు తీశారని చెప్పారు. మహలక్ష్మి పథకానికి నిధులు కేటాయింపులు లేవని, వారికిచ్చిన హామీలు నెరవేర్చకపోతే మహలక్ష్మిలే మహాకాళిలవుతారని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరుగుతోందని అంటూనే మరోవైపు రాష్ట్ర బడ్జెట్‌లో 26 వేల కోట్ల రూపాయలు వస్తుందని ఎలా అంచనా వేశారని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గుతుంటే 4 వేల కోట్ల రూపాయలు ఎక్కువగా వస్తుందని అంచనా వేయడం సరికాదన్నారు. ఎక్సైజ్ రాబడి 5,700 కోట్ల రూపాయలు ఎలా పెరుగుతుందని, బెల్ట్ షాపులు ఎత్తేస్తామని మ్యానిఫేస్టోలో పెట్టి ఇప్పుడు ఈ ఆదాయం కోసం గల్లీ గల్లీకి ఒకటి ఏర్పాటు చేస్తారా అని నిలదీశారు. ప్రభుత్వ భూములు అమ్మ కూడదని చెబుతూనే బడ్జెట్లో మాత్రం 24 వేల కోట్ల రూపాయలు వస్తాని ఏవిధంగా అంచనా వేస్తారని అడిగారు. రుణ మాఫికి 41 వేల కోట్ల రూపాయల నుండి 26 వేల కోట్ల రూపాయలకు కోత పెట్టారని, డిసెంబరు 9 తర్వాత వడ్డీ కడితేనే మాఫీ చేస్తామని బ్యాంకులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## స్టాన్‌ఫోర్డ్ వర్సిటీలో అడ్మిషన్ ఇప్పిస్తామని రూ.3.25 కోట్ల మోసం

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ ఇప్పిస్తామంటూ హైదరాబాద్‌కు చెందిన పాలడుగు రఘునాథ్, సునీత దంపతులు మోసానికి పాల్పడ్డారు. మాదాపూర్‌కు చెందిన బాధితుడు చాట్ల సంజీవ్ కుమార్ ఫిర్యాదు మేరకు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే..సంజీవ్ అతని కుమారుడికి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేషన్ కోసం అడ్మిషన్ ఇప్పిస్తామని నమ్మించిన నిందితులు..అతడి నుంచి రూ.3.25 కోట్లు తీసుకున్నారు. అమెరికా వైట్ హౌస్‌లో తమకు తెలిసిన వ్యక్తి ఉన్నారని ఆయన్ని నమ్మించారు. ఎప్పటికీ ఈ ప్రక్రియలో పురోగతి లేకపోవడంతో సంజీవ్ వారి ని నిలదీశారు. అమెరికాలో ఉన్నట్లుగా మైసూర్ నుంచి వాట్సాప్ కాల్ మా ట్లాడారు. ఇదంతా మోసమని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయిం చాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద స్మార్ట్ మీటర్లు

### బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గపు ఒప్పందాలు

### వాటిపై సభలో బయటపెట్టిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గపు ఒప్పందాలతో విద్యుత్ సంస్థల మెడ మీద కత్తి వేలాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒప్పందాలు అమలు చేయకపోతే అగ్రిమెంట్ ఉల్లంఘించినందుకు కేంద్రం చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విధిలేని పరిస్థితుల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద స్మార్ట్ మీటర్లు పెట్టాల్సి న పరిస్థితి వచ్చిందన్నారు. ఈ విషయంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశార న్నారు. ఇప్పటికైనా నిజాలు ఒప్పుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సూచించారు. శనివారం అసెంబ్లీలో హరీశ్‌రావు మాట్లాడిన అంశాలపై సిఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతు న్నారని, ఇది అబద్ధం, వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదన్నారు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశ పెట్టారు. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని జనవరి 4,2017న ఒప్పందం చేసుకున్నారన్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమారెడ్డి, ఎ.గోపాల్‌రావు సంతకం పెట్టారన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కెసిఆర్ ఒప్పందం కుదుర్చుకు న్నారన్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీశ్‌రావు... వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడా లన్నారు. 2017లో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉదయ్ అగ్రిమెంట్‌లో చేరిందని, అప్పటి ఒప్పందాలను సిఎం రేవంత్ బయటపెట్టారు. ఈ ఒప్పందం ప్రకారం... 2017 జూన్ 30... ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడతామని, 2018,డిసెంబర్ 31లో 500 యూ నిట్లు విద్యుత్ వాడే వినియోగదారుల వద్ద స్మార్ట్ మీటర్లు,200 యూనిట్ల విద్యుత్ వినియోగదారుల వద్ద 2019 డిసెంబర్ 31లోపు మీటర్లు పెడతామని అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుందన్నారు.

## డిగ్రీ విద్యార్థిపై ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడి

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

**పాల్వంచ రూరల్, జులై 27, ప్రభాతవార్త:** పాత కక్షలో మనసులో పెట్టుకున్న విద్యార్థులు ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఒకరిద్దరి నుంచి అయితే తప్పించుకోవచ్చు కాని సుమారు ఐదుపది మంది విద్యార్థులు ఒక్కసారిగా దాడి చేయడంతో సదరు విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉంది... పాల్వంచ మండలం యానంబైలు గ్రామానికి చెందిన అల్లూరి విష్ణు అనే విద్యార్థికి గతంలో ఇంటర్ విద్యార్థులతో ఏం గొడవ జరిగిందో ఏమో తెలియదు కానీ శనివారం సదరు విద్యార్థులు మూకుమ్మడిగా దాడికి వచ్చారు. ఈ దాడిలో విష్ణు పరిస్థితి విషమించడంతో గమనించిన విద్యార్థులు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించిన అనంతరం విష్ణు హృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## దమ్ముంటే మా ప్రభుత్వాన్ని కూల్చండి.. రామ్మోహన్

### స్పీకర్‌ను చర్చలోకి లాగొద్దన్న శ్రీధర్‌బాబు

### అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**హైదరబాద్, జులై 27,ప్రభాతవార్త:** అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దమ్ముంటే మా ప్రభుత్వాన్ని కూల్చండని తొడగొట్టారు. తమ ప్రభుత్వాన్ని పదే పదే బిఆర్‌ఎస్ నేతలు పడగొడుతాం అని మాట్లాడుతున్నారు దమ్ముంటే కూల్చేయండి అని సవాల్ చేశారు. పరిగి ఎమ్మెల్యే శనివారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా



మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాను వికారాబాద్‌ను విడగొట్టి ప్రత్యేక జిల్లా చేయడం వల్ల తలసరి ఆదాయం 1లక్షా 80వేలకు పడిపోయిందని ఆవేదన చెందారు.రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయ 8లక్షలు ఉంటుందని చెప్పారు. వికారాబాద్ జిల్లాను జోగులాంబా జోన్‌లో చేర్చి గత ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతంలోకి నెట్టి వేయగా దానిని చార్మినార్ జోన్‌లోకి పోరాటాల ద్వారా మార్పుచేశామని అన్నారు. రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కూడా జిల్లా ఏర్పాటు,జోనల్ వ్యవస్థ అంశాలపై చేసిన పోరాటాలు గత ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులు కూడా ఉఠంకిస్తూ ఆయన గత అనుభవాలను నెమరేసుకున్నారు. దీనితో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి లేచి వికారాబాద్ జిల్లా ఏర్పాటు కోసం మనం ఎన్నో దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తున్నాం అది సాకారం అయింది. వికారాబాద్ జిల్లా కావాలని ప్రతి మనిషి గుండె కోరుకుంది స్పీకర్‌గారు రంగారెడ్డిజిల్లాలో వికారాబాద్ జిల్లాను విలీనం చేయాలనేది మీ అభిప్రాయమా అని సబిత ప్రశ్నించగా శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు వెంటనే లేచి "చర్చలోకి స్పీకర్‌ను కలుపొద్దు... చర్చలోకి స్పీకర్‌ను లాగొద్దు "సీనియర్ సభ్యురాలైన సబిత గారికి తెలియంది కాదు. బ్రాడ్‌గా జిల్లా విభజన సరిగా లేదని సభ్యుడి అభిప్రాయం అని అని శ్రీధర్‌బాబు అన్నారు. రాంమెహ్మన్‌రెడ్డి మాట్లాడుతూ 14వేల జనాభాకు మండలం చేశారని కొన్ని చోట్ల 70వేల జనాభాకు మండలం ఉందని మండం,జిల్లా విభజన శాస్త్రీయంగా జరగలేదని అన్నారు.

## శ్రీలంకను చిత్తుచేసిన టీమిండియా




### 43పరుగుల తేడాతో తొలి టి20 మ్యాచ్ విక్టరీ

**పల్లెకేలే(శ్రీలంక), జులై 27:** పొట్టిప్రపంచకప్ విజేత భారత జట్టు మరోసిరీస్‌ను విక్టరీతో షురూచేసింది. ఆతిథ్య శ్రీలంకను చిత్తుగా ఓడించింది. పల్లెకెలె స్టేడియంలో హిట్టర్లు దంచేయడంతో టీమిండియా 213 పరుగులుచేసింది. కెప్టెన్‌గా తొలిమ్యాచ్‌లోనే సూర్యకుమార్ యాదవ్ 58 అర్ధశతకంతో విరుచుకు పడ్డాడు. రిషబ్‌పంత్(49 )ఓపెనర్ యశస్వి జైస్వాల్ (45) పరుగులుచేసి వీరవిహారంచేసారు.దీనితో శ్రీలంకకు టీమిండియా భారీ లక్ష్యం నిర్దేశించింది.ఛేదనలో లంకను 170 పరుగులకే ఆలౌట్‌చేసిన భారత్ 43 పరుగుల తేడాతో గెలిచింది. మూడుటి20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకుపోయింది. భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని లంక ఓపెనర్లు పథుమ్ నిశాంక79 పరుగులు, కుశాల్‌మెండిస్‌లు దాటిగా ప్రారంభించారు. పవర్‌ప్లేలో భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ బౌండరీల మోత మోగించారు. దాంతో లంక స్కోరుబోర్డు పరుగులుపెట్టింది. తొలి వికెట్‌కు 84 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారుతున్న ఈ జంటను అర్ష్‌దీప్‌సింగ్ విడదీశాడు. దాంతో లంకస్కోరు నెమ్మదించింది. కుశాల్ పెరీరా 20 పరుగులతో అండగా నిశాంక రెచ్చిపోవడంతో భారత్‌కు కొంత గుబులు రేగింది. 15వ ఓవర్ తొలిబంతికి బౌల్డ్ అయ్యాడు. అదే ఓవర్‌లో రెండు ఫోర్లు బాదిన పెరీరాకూడా వెనుదిరిగాడు. ఇక లంక పతనం ఆరంభం అయింది. బిష్ణోయ్ బౌలింగ్‌లో కెప్టెన్ చరిత అసలంక ఔట్ కాగా తర్వాత రియాన్‌పరాగ్‌వేసిన ఓవర్‌లో ఆతిథ్యజట్టు దసున్‌శనక కమిందుమెండిస్ 12పరుగులవద్ద ఔట్ కావడంతోమ్యాచ్‌చేజారింది. ఇక భారత్ బ్యాటర్లలో యువ ఓపెనర్లు యశస్విజైస్వాల్ 40, శుభ్‌మన్‌గిల్ 34 పరుగులతో ఆరంభం షురూచేసారు. తొలి ఓవర్‌నుంచే బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు కొట్టడంతో ఐదు ఓవర్లకే స్కోరు 50 దాటింది. అయితే దిల్షాన్ మధుశనక ఈ జోడీని విడదీశాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో రెండు ఫోర్లు ఒక సిక్సర్ బాది చివరి బంతికి క్యాచ్ ఇచ్చాడు. దాంతో తొలి వికెట్‌కు 74 పరుగుల భాగసామ్యానికి తెరపడింది. తర్వాత బంతి అందుకున్న వనిందు హసరంగ డేంజరస్ యశస్విని బోల్తా కొట్టించాడు. డిఫెన్స్ ఆడబోయిన యశస్విని వికెట్‌కీపర్ కుశాల్‌మెండిస్ స్టంపౌట్‌చేసాడు. దాంతో టీమిండియా 74 పరుగులవద్దనే రెండు వికెట్లు నష్టపోయింది. ఓపెనర్లు ఇద్దరూ ఔట్ కావడంతో లంకబౌలర్లు బతికిపోయామనుకున్నారు. కానీ తర్వాత సునామిలా సూర్యకుమార్‌యాదవ్58 పరుగులుచేసి లంక బౌలర్లను హడలెత్తించాడు. ట్రేడ్‌మార్క్ సుప్లా షాట్లతో అలరిస్తూ మళ్లీ స్కోరుబోర్డులో ఊపుతెచ్చాడు. అర్ధసెంచరీతో చెలరేగిన సూర్యకు రిషబ్‌పంత్ చక్కని సహకారం అందించాడు. పథిరన ఓవర్‌లో సూర్య వెనుదిరిగాక గేర్‌మార్చినపంత్‌మెరుపుషాట్లతో విరుచుకుపడ్డాడు. అర్ధసెంచరీకిచేరువైన పంత్‌ను వెనక్కిపంపిన ఈ యార్కర్‌కింగ్ నాలుగు వికెట్లతో రాణించాడు. దాంతో భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 213 పరుగులుచేశఇంది. టి20ల్లో శ్రీలంకపై టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు.

# 'తుఫాన్' ప్రి రిలీజ్ వేడుక



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలిత, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తుఫాన్ సినిమాను ఆగస్టు 2న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటలు, పాట రచయిత భాష్యశ్రీ మాట్లాడుతూ, తుఫాన్ ఆగస్టు 2న థియేటర్స్‌లోకి వస్తోంది. మంచి స్క్రీన్ ప్లే ఉన్న చిత్రమిది. తుఫాన్ సినిమాకి పనిచేసే అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనీ, డైరెక్టర్ విజయ్ మిల్టన్‌కి థాంక్స్ అన్నారు. సింగర్ సాకేత్ కొమండూరి మాట్లాడుతూ, తుఫాన్ సినిమాకు అచ్చు రాజమణి చేసిన మ్యూజిక్ విని హ్యాపీగా ఫీలయ్యాను అన్నారు. నిర్మాత జి. ధనుంజయన్ మాట్లాడుతూ, మా తుఫాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వచ్చిన దర్శకుడు కరుణాకరన్‌కి థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అచ్చు రాజమణి మాట్లాడుతూ, తుఫాన్ సినిమాలో నాతో వర్క్ చేసిన సింగర్స్, లిరిసిస్ట్‌లకు థాంక్స్. మాగ్జిమమ్ ఎఫర్ట్స్ ఈ సినిమా కోసం పెట్టాం. ఈసినిమా చూసి నా మ్యూజిక్ ఎలా ఉందో చెప్పండి అన్నారు. డైరెక్టర్ విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, తుఫాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన సత్యరాజ్, నా ఫేవరేట్ డైరెక్టర్ కరుణాకరన్‌కి థాంక్స్ అన్నారు. తుఫాన్ సినిమాను థియేటర్స్‌లో ఆగస్టు 2న చూస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ కరుణాకరన్ మాట్లాడుతూ, డైరెక్టర్ విజయ్ మిల్టన్ నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచి మంచి మిత్రుడు అన్నారు. హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, తుఫాన్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన సత్యరాజ్, కరుణాకరన్‌కి థాంక్స్. సత్యరాజ్ ఈ సినిమాలో ఓమంచి రోల్ చేశారు. ఆయన మామూవీలో భాగమవకుంటే ఇది అసంపూర్తి అయ్యేది అన్నారు. యాక్టర్ సత్యరాజ్ మాట్లాడుతూ, తుఫాన్ సినిమా తమిళ ట్రైలర్ లాంచ్‌లో నా స్పీచ్‌కు చాలా మీమ్స్ వచ్చాయిఅన్నారు. ఈ మూవీలో లాస్ట్ మినిట్ నేను జాయిన్ అయ్యాను. నా క్యారెక్టర్‌ను దర్శకుడు విజయ్ మిల్టన్ చాలా జాగ్రత్తగా డిజైన్ చేశారు అన్నారు. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్.

# 'వీరాంజనేయులు విహారయాత్ర' టీజర్

నవరసరాయ డా.నరేష్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'వీరాంజనేయులు విహారయాత్ర'. అనురాగ్‌పలుట్ల దర్శకత్వంవహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ టీజర్ రిలీజ్ చేశారు. యాక్ట్రెస్ పవిత్ర లోకేష్ టీజర్‌ని లాంచ్‌చేశారు. డైరెక్టర్ సందీప్ రాజ్, వినోద్, ప్రవీణ్ కంద్రేగుల, హీరో తిరువీర్ పాల్గొన్న టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. వీరాంజనేయులు అస్థికల చెంబుకు బ్రహ్మానందం చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ హిలేరియస్‌గా ఉంది. కుటుంబమంతా కలిసి చూసే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ అనురాగ్ ఈ చిత్రాన్ని మలిచారని టీజర్ చూస్తే అర్థమవుతోంది. నరేశ్ కామెడీ టైమింగ్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రియా వడ్లమాని, రాగ్ మయూర్ పాత్రలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయి. మ్యూజిక్, విజువల్స్ ఉన్నతస్థాయిలో ఉన్నాయి. మొత్తానికి టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డా.నరేశ్ వికె మాట్లాడుతూ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అనే మాటకు నిదర్శనం రామోజీరావు. ఆయన కృషితో ఒక లెజెండ్‌గా ఎదిగి తెలుగు సినిమాని ప్రపంచ సినిమా చరిత్రపుటలో పెట్టి నవ్వుతూ వెళ్లిపోయారు. నా బండికి నాలుగు చక్రాలు. విజయ నిర్మల, కృష్ణ, జంధ్యాల, రామోజీరావు. రామోజీ రావుని చాలా మిస్‌అవుతున్నా. ఉషాకిరణ్ మూవీస్ శ్రీవారికి ప్రేమ లేఖతో హీరోగా స్టార్ట్‌అవ్వడం నా అదృష్టం. అప్పటినుంచి ఆకుటుంబంలో ఒకరిగానే భావిస్తాను. శ్రీవారికి ప్రేమలేఖ సినిమాతో బాపినీడుతో పరిచయం. వీరాంజనేయులు విహారయాత్రకి ఆయన బ్యాక్‌లోన్. ఎక్కడా లోటు లేకుండా అద్భుతంగా సినిమాని నిర్మించారు. అనురాగ్ చాలా ప్రతిభున్న దర్శకుడు. స్క్రిప్ట్ విన్నాక జంధ్యాల, త్రివిక్రమ్, వివేక్ ఆత్రేయ అలాంటి వినూత్నమైన ఒరవడి తనలో కనిపించిందిఅన్నారు. యాక్ట్రెస్ పవిత్ర లోకేషన్ మాట్లాడుతూ, రామోజీరావు గ్రేట్ విజనరీ. ఆయన సేవలు మరువలేనివి. గ్రేట్ విజన్‌తో రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించారు. నరేష్ గ్రేటెస్ట్ యాక్టర్ ఇన్ ఇండియన్ సినిమా. ప్రతి పాత్రకు ఆయన చేసే హోంవర్క్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంటుంది అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ, ఈసినిమాలో చాలామంది ఫ్రెండ్స్ పని చేశారు. ఈ కథ నాకు తెలుసు. చాలా మంచి కథ. అనురాగ్ ఎప్పుడు డైరెక్టర్ అవుతాడా అనుకునేవాడిని, ఆగస్టు 14 తనకి స్వాతంత్రం. టీజర్ చాలాబావుంది. చాలా మంచి సినిమా. రిపీట్‌గా చూసే సినిమా అవుతుంది అన్నారు. దర్శకుడు అనురాగ్ పాలుట్ల మాట్లాడుతూ, వీరాంజనేయులు విహారయాత్ర నాలుగు కాలాల పాటు గుర్తుండే సినిమా అవుతుంది. ఇది పొగరుతో కాదు ప్రేమతోచెబుతున్నాను. చాలా ప్రేమతో ఈ సినిమా చేశాం. అందరూ చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. అందరికీ థాంక్స్ అన్నారు. యాక్టర్ రాగ్ మయూర్ మాట్లాడుతూ, ఈ అవకాశం ఇచ్చిన ఇటివి విన్ యాజమాన్యం, బాపినీడుకి థాంక్స్. ఇలాంటి కథ తెలుగు ప్రేక్షకులు చూసిఉండరు. ఫ్యామిలీ రోడ్ ట్రిప్ చాలా కొత్తగా ఉంటుంది. ఆడియన్స్ చాలాఎంజాయ్ చేస్తారు. నరేష్ నా ఫేవరేట్ యాక్టర్. ఆయనతో పని చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. అందరికీ థాంక్స్ అన్నారు. హీరోయిన్ ప్రియా వడ్లమాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అతిథులందరికీ థాంక్స్, ఆగస్టు 14న సినిమా రిలీజ్ అవుతుంది.



# 'యావరేజ్ స్టూడెంట్ నాని' లిరికల్ వీడియో

మెరిసే మెరిసే సినిమాతో దర్శకుడిగా ఆరంగేట్రం చేసిన పవన్‌కుమార్ కొత్తూరి సక్సెస్ అందుకున్నారు. పవన్‌కుమార్ తన రెండో సినిమా 'యావరేజ్ స్టూటెంట్ నాని'తో హీరోగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. శ్రీ నీలకంఠం మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఆల్రెడీ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. గతంలో విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్‌లుక్ పోస్టర్, ఫస్ట్ సింగిల్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్‌సింగిల్‌లోనే తన ఎక్స్‌ప్రెషన్స్, పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. పవన్‌కుమార్ సెకండ్ సింగిల్ 'ఏమైందో మనసే' అనే పాటను రిలీజ్ చేశారు. పూర్తి రొమాంటిక్ మోడ్‌లో సాగే ఈ మెలోడీ పాటకు కార్తీక్ బి కొడకండ్ల మంచి బాణీని అందించారు. శక్తి శ్రీ గోపాలన్ గానం వినసొంపుగా ఉంది. కృష్ణవేణి మల్ల వజ్జల సాహిత్యం ఆకట్టుకునేలా ఉంది. ఈ పాటలో పవన్, సాహిబా భాసిన్ స్టీమీ కెమిస్ట్రీ అదిరిపోయింది. ఈ చిత్రానికి సజీవ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీ అందించారు. ఉద్ధవ్ ఎస్‌బి ఈ సినిమాకి ఎడిటర్. నటీనటులు: పవన్‌కుమార్ కొత్తూరి, స్నేహామాల్వియ, సాహిబాభాసిన్, వివియా సంత్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, ఖలేజా గిరి తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ హౌస్: శ్రీనీలకంఠ మహదేవ ఎంటర్టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, నిర్మాతలు:పవన్‌కుమార్ కొత్తూరి, సంగీతం: కార్తీక్ బి కొడకండ్ల, డిఒపి: సజీష్ రాజేంద్రన్.



# జులై 28న 'మెకానిక్ రాకీ' గ్లింప్స్



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రవి తేజ ముళ్లపూడి రైటింగ్, డైరెక్షన్ వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలై ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ డేట్‌ని అనౌన్స్ చేశారు. జులై 28న మెకానిక్ రాకీ గ్లింప్స్‌ని లాంచ్ చేయనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విశ్వక్‌సేక్ లుక్ అదిరిపోయింది. ట్రైయాంగిల్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధ శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. హై బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. మనోజ్ కటసాని డీవోపీ, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతిప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. నటీనటులు: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్. సాంకేతికసిబ్బంది: రచన: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్‌బ్యానర్:ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ.

# 'డబుల్ ఇస్మార్ట్' థర్డ్ సింగిల్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్‌ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ మ్యూజిక్ ప్రమోషన్‌లు బ్లాక్‌బస్టర్ నోట్‌లో స్టార్ట్‌అయ్యాయి. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్‌కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సింగిల్ మార్ ముంత చింత బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. డబుల్ ఇస్మార్ట్ థర్డ్ సింగిల్ క్యా లఫ్డా జులై 29న రిలీజ్ కానుంది. రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీని వండర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన అనౌన్స్‌మెంట్స్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు. సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ బాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఫ్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది:రచన,దర్శకత్వం: పూరిజగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్: ఫ్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సిఇఒ: విషు రెడ్డి, సంగీతం: మణి శర్మ.



## కృతి శెట్టి నయా లుక్



# 'కమిటీ కుర్రోళ్లు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. అంతా కొత్త వారితో చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికీ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'నన్ను పిలిచి ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగమయ్యేలా చేసిన నిహారికకి థాంక్స్. ఇది చిన్న చిత్రం కాదని అర్థమైంది. అసలు చిన్న సినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. ఓ సినిమాకు తక్కువ ఖర్చు పెడతాం, ఎక్కువ ఖర్చు పెడతామంతే. ఇది చాలా పెద్ద బడ్జెట్‌తో తీసిన పెద్ద సినిమాలా కనిపిస్తోంది. విజువల్స్ బాగున్నాయి. ఇలా కొత్త వారితో ఇంత మంచిగా చిత్రాన్ని తీయడం అంటే మామూలు విషయం కాదు. యదుకి ఇది మొదటి సినిమాలా అనిపించడం లేదు. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. నిహారిక మల్టీ టాలెంటెడ్. నటిస్తున్నారు నిర్మిస్తున్నారు, షోలు చేస్తున్నారు. ఆమెకు ఈ చిత్రం పెద్ద హిట్ అయిన భారీ లాభాల్ని తెచ్చి పెట్టాలి. ఇలాంటి మంచి చిత్రాలు వస్తే ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. పెద్ద హిట్ చేస్తారు అని అన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ, షూటింగ్ ఉన్నా కూడా పిలిచిన వెంటనే వచ్చిన సిద్దు గారికి థాంక్స్. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ లేకపోతే సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. టీం అంతా కలిసి కష్టపడి సినిమా చేశాం. మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరూ బెస్ట్ ఇచ్చారు. అందరికీ థాంక్స్. కమిటీ కుర్రోళ్లు అంతా కూడా మూడేళ్లు సినిమా కోసం పని చేస్తూనే ఉన్నారు. అందరూ వారి వారి పాత్రలకు ప్రాణం పోశారు. ఆగస్టు 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన సిద్దుకి థాంక్స్. మా సినిమాలో నటించిన 11 మందికూడా సిద్దులానే ఎంతో కష్టపడుతుంటారు. మా టెక్నికల్ టీం సపోర్ట్ వల్లే సినిమాను ఇంత బాగా తీయగలిగాను. సినిమా చూస్తే చాలా రీఫ్రెష్‌గా, నోస్టాల్జిక్‌గా అనిపిస్తుంది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ, మా కమిటీ కుర్రోళ్లు టీంకు కంగ్రాట్స్. చాలా మంచి చిత్రాన్ని తీశం. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ కాంగ్రాట్స్. మా ఈవెంట్‌కు వచ్చిన సిద్దు గారికి థాంక్స్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. సినిమా కూడా అందరికీ నచ్చుతుంది. యదు మంచిసినిమాను తీశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మంచి యూత్ ఫుల్ సినిమాను తీశారు. ఇలాంటి సినిమాకు సిద్దు గారిలాంటి హీరో గెస్టుగా రావడం ఆనందంగా ఉంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ దేవ్ మాట్లాడుతూ, మా ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సిద్దుకి థాంక్స్. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మా దర్శక, నిర్మాతలకు థాంక్స్, ఇప్పటివరకు రిలీజ్ చేసిన సాంగ్స్ అందరికీ నచ్చాయి. ట్రైలర్ కూడా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ఇంత మంచి సినిమాకు పని చేయడం ఆనందంగాఉంది అన్నారు. కెమెరామెన్ రాజు మాట్లాడుతూ, మా సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు గెస్టుగా వచ్చిన సిద్దుకి థాంక్స్. యదు మంచి కథను రాశారు. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నా విజువల్స్‌ను మ్యూజిక్ డైరెక్టర్ మరో లెవెల్‌కు తీసుకెళ్లారు. ఆగస్టు 9న మా చిత్రం రాబోతోంది.



# 'షణ్ముఖ' అక్టోబర్‌లో విడుదల!

నవ్యమైన కథకు, ఆసక్తికరమైన స్క్రీన్‌ప్లేను జోడించి, ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ ఉంటుంది. ఆ నమ్మకంతోనే రూపొందుతున్న పాన్ ఇండియా డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికీ సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఆది సాయికుమార్, అవికాగోర్ ఉత్కంఠగా నడిచివస్తున్న ఈ పోస్టర్‌లో అందరిలోనూ ఆసక్తిని పెంచుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక డివోషనల్ థ్రిల్లర్. ప్రతి సన్నివేశంలోనూ ఓ పాజిటివ్ వైబ్, మ్యాజిక్ ఉంటుంది. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్‌తో మెస్మరైజ్ చేసే విధంగా ఉంటుంది. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి అక్టోబర్‌లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.



# నాగలి పట్టి కుటుంబానికి అండగా..





**అతనో పేద రైతు.. ఏడుగురు కూతుళ్లకు తండ్రి రెక్కలుముక్కలు చేసుకుని కుటుంబాన్ని పోషించాడు.** ఇక ఒంట్లో సత్తువలేక మంచంపట్టాడు. ఆ సమయంలో నీకు నేనున్నాను అంటూ నాగలి పట్టుకుని కుటుంబానికి అండగా నిలిచింది అతని నాలుగో కూతురు చల్లూరి శ్రీలత.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సమీపంలోని కాసింపల్లి గ్రామానికి చెందిన చల్లూరి లక్ష్మీమల్లు, సావిత్రి దంపతులు వ్యవసాయం చేస్తూ కుటుంబానిన పోషించేవారు. నలుగురు కూతుళ్లకు పెళ్లిళ్లు చేశారు. కానీ మూడేళ్లుగా ఆ దంపతులకు ఆరోగ్యం సహకరించకపోవడంతో పొలం దున్నేవారు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తండ్రి కష్టాన్ని అర్థం చేసుకుని నాగలి పట్టింది శ్రీలత. ఉన్న ఎకరం పొలంతోపాటు మరో అరెకరం కౌలుకు తీసుకుని మూడేళ్లుగా వ్యవసాయం చేస్తోంది. స్వయంగా దుక్కి దున్నుతోంది. జంబు కొడుతోంది. ఎరువులు చల్లడం, పురుగు మందు పిచికారీ చేయడం వంటి అన్ని పనులూ చేసుకుంటోంది. మగవాళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా పంటలు పండిస్తోంది. శ్రీలత పదోతరగతి చదివి ఆపేసినా, చెల్లెళ్ల చదువు ఆగనివ్వలేదు. ఒక చెల్లెల్ని ఎంఎ, బిఇడి వరకూ చదివిస్తే.. మరో చెల్లెలికి పెళ్లి చేసింది. ఇంకో చెల్లిని ల్యాబ్ టెక్నీషియన్ చేసింది. తల్లిదండ్రులనూ దగ్గరుండి చూసుకుంటోంది.

# అమ్మకు సమర్పించే నైవేద్యం బోనం



**ఆషాఢమాసంలో** వచ్చే బోనాల పండుగకు తెలంగాణలో ఎంతో ప్రాచుర్యం ఉంది. ఆడపడుచులు తలపై బోనం ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లే వేడుక అంగరంగవైభవంగా సాగుతుంది. ఆషాఢం, శ్రావణ మాసాల్లో జరిగే ఈ బోనాల ఉత్సవాలు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలతో సందడిగా జరుగుతాయి. ముఖ్యంగా ఆదివారాల నాడు మట్టికుండకు పసుపురాసి కుంకుమబొట్లు పెట్టి అందులో పసుపు అన్నం లేదా పొంగలిని వండి, మరో పాత్రను పెట్టి వేపాకులతో అలంకరించి, దానిపైన దీపాన్ని వెలిగిస్తారు. మట్టి పాత్ర స్థానంలో రాగి లేదా ఇత్తడి పాత్రలను కూడా వాడతారు. ఇలా తయారుచేసిన బోనాన్ని మహిళలు తలపైన పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నివేదిస్తారు. తమ కుటుంబాన్ని, ఊరినీ కాపాడమంటూ వేడుకుంటారు. బోనం అంటే అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని అర్థం. భోజనం ప్రకృతి అయితే బోనం వికృతి. శివసత్తుల పూనకాలతో, పోతురాజుల నృత్యాలతో, ఘటాల ఊరేగింపుల మధ్య మహిళలు తలపై బోనాలు పెట్టుకుని తరలి వచ్చి శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. ఈ వేడుకకు కొన్ని వందల సంవత్సరాల చరిత్ర ఉంది. కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు గోల్కొండకోటలోని జగదాంబిక ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేవాడని, ఆ క్రమంలోనే బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని కథ ప్రాచుర్యంలో ఉంది. అలాగే హైదరాబాద్‌లో ఈ ఉత్సవాల ప్రారంభం వెనుక మరో ఆసక్తికరమైన కథ కూడా ఉంది. వందల సంవత్సరాల క్రితం భాగ్యనగరంగా పిలువబడే హైదరాబాద్‌లో ప్లేగువ్యాధి విపరీతంగా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు చనిపోయారు. దాంతో అమ్మవారు ఆగ్రహించడం వల్లే ఈ వ్యాధి వ్యాపించిందని భావించి జాతరలు జరిపిస్తే దేవి శాంతిస్తుందని నమ్మి ఈ బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని చెబుతారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం వచ్చే ఆషాఢమాసంలో తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మాసంలో అమ్మవారు పుట్టింటికి చేరుకుంటుందనే నమ్మకంతో తమ ఇంటి ఆడపడుచులను పుట్టింటివారు తమ ఇళ్లకు ఆహ్వానిస్తారు. వారితో కలిసి పండుగ జరుపుకుంటారు. బోనాల ఉత్సవాలు మొదట గోల్కొండలోని జగదాంబికా ఆలయం నుండి ప్రారంభమై బల్కంపేట రేణుకా ఎల్లమ్మ ఆలయం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి ఆలయాలలో నిర్వహించే లష్కర్ బోనాలు, లాల్‌దర్వాజాలోని సింహవాహిని మహాంకాళితో పాటు ధూల్‌పేట ఇలా





జంటనగరాల్లోని చుట్టుపక్కల ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడతాయి. గోల్కొండలో చివరి బోనం సమర్పించడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ వేడుకల్లో భాగంగా రంగం పేరుతో చెప్పే భవిష్యవాణికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. అమ్మవారి పూజారిణిగా ఉండే మహిళ బోనాల రోజు నిష్టగా ఉపవాసం ఉండి రంగమెక్కి భవిష్యవాణి పలుకుతుంది. శక్తిస్వరూపిణి అయిన అమ్మను ఎల్లరను కాపాడే అమ్మ ఎల్లమ్మగా, పొలిమేరలో ఉండే అమ్మను పోలేరమ్మగా, ఊరిని రక్షించే అమ్మను ఊరడమ్మగా, ఈతచెట్ట రక్షకురాలిగా ఉండే అమ్మను ఈదమ్మగా, ఒడ్లమీద నిలిపిన అమ్మను ఒడ్డెమ్మగా, పంటలు ఇచ్చే తల్లిని భూమవ్వగా, మనుషులకు బలాన్నిచ్చే తల్లిని బాలమ్మగా, కోటలను, చెరువులను రక్షించే అమ్మను మైసమ్మగా కొలుస్తారు.

**- బూర మీనాక్షి**

# వానొచ్చెనంటే బొమ్మొచ్చెనంట !

**వర్షాలు పడుతున్నప్పుడు మన రోడ్లను అస్సలు ఊహించుకోలేం.** కొద్దిపాటి వర్షానికే మోకాల్లోతు నీళ్ల నిలిచిపోయి కాలు బయట పెట్టే పరిస్థితి ఉండదు చాలా చోట్ల. అదే దక్షిణ కొరియా రాజధాని సియోల్ రోడ్లు



మాత్రం వర్షాకాలంలో చూడ్డానికి ఎంత బాగుంటాయో. రంగు రంగుల బొమ్మలతో కాన్వాసులా మారిపోయి కళ్లకు కనికట్టు చేస్తుంటాయి. అలాంటప్పుడు ఏడాదంతా చూడొచ్చు కదా..కేవలం వర్షాకాలంలోనే ఆ రోడ్లను ఎందుకు చూడాలి అనే సందేహం రావచ్చు. అక్కడే ఉంది విశేషం. మామూలు రోజుల్లో తారు రోడ్డులానే కనిపిస్తాయి సియోల్ రహదారులు. నాలుగు చినుకులు పడగానే ఆ రోడ్లపైన అందంగా మెరిసిపోయే బొమ్మలు ప్రత్యక్షమై ప్రతి ఒక్కర్నీ ఆకట్టుకుంటాయి. అలాగని అదేమి ప్రకృతి వింతో విచిత్రమో కాదు. మామూలు రోజుల్లో పారదర్శకంగా ఉంటూ, తడి తగలగానే కాంతినిరోధకంగా మారిపోయే హైడ్రోక్రోమిక్ పెయింట్‌తో రోడ్డుపైన ఆ బొమ్మలను చిత్రించడమే అందుకు కారణం. వర్ష పడినప్పుడు ప్రయాణమంటే చాలామదికి చిరాగ్గా ఉంటుంది. అలా సియోల్ వాసులు ఇబ్బంది పడటం చూసిన పాంటోన్ అనే పెయింట్ కంపెనీ ప్రాజెక్ట మాన్సూన్ పేరుతో రోడ్ల మీద హైడ్రోక్రోమిక్ పెయింట్లతో రకరకాల చిత్రాలను గీయించింది. అందుకే వర్షం పడగానే అక్కడి రోడ్లు మేజిక్ చేస్తుంటాయి.



# ఉత్సాహం పొందేదెలా ?



**కెరియర్‌లో ఏదో ఒక దశలో** ఇలా అనిపించడం సహజమే. మీరు దాన్ని గుర్తించి, మార్పు రావాలని కోరుకోవడం మంచి ఆలోచన. అయితే, చాలామంది ఉద్యోగులకు వారాంతం తర్వాత ఆఫీసుకి వెళ్లాలంటే నిరుత్సాహపడుతుంటారు. కొంతమంది అయితే, జీతం కోసమే పనిచేస్తున్నామనీ అంటుంటారు. అందుకు కారణం పనిలో కొత్తదనం లేదని వాళ్లు భావించడమే. అలా అనుకుని పనిచేస్తే మాత్రం దీర్ఘకాలంలో ఏ ఉద్యోగమూ సంతోషాన్ని ఇవ్వదు. పైగా మనం రోజులో ఎక్కువ సమయం ఆఫీసులోనే ఉంటాం. కాబట్టి, చేసే పనిని నచ్చేలా చేసుకునే బాధ్యత మనదే. కొందరికి ఎక్కువ సమయం కూర్చొనే పనిచేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితి కూడా విసుగుకీ, డీమోటివేషన్‌కీ కారణమే. అలాంటప్పుడు.. మీరు శరీరాన్ని యాక్టివ్ చేసుకోవడానికి కొంత సమయం కేటాయించుకోండి. రోజుకి కనీసం అరగంటైనా సరే.. ఏదైనా వర్క్‌వుట్ చేయండి. శారీరక శ్రమ వల్ల ఎండార్ఫిన్లు విడుదలై నూతనోత్సాహం వస్తుంది. దాంతోపాటు మరీ విసుగ్గా అనిపిస్తే, పనికి కొంత విరామం తీసుకుని మళ్లీ మొదలుపెట్టండి. కుదిరితే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నించండి. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్లో అనేక సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీ ఉద్యోగార్హతను పెంచే లేదా మిమ్మల్ని ఉత్సాహపరిచే మరే కోర్సులో అయినా చేరి, నేర్చుకోవడం ప్రారంభిం చండి. ఇలా చేయడం వల్ల మనలో కొత్త ఉత్సాహం నిండుతుంది. తిరిగి పనిలో నిమగ్నమవ డానికీ ఉపయోగపడుతుంది.

# కీడుకు ప్రతికీడు చేయవద్దు

అంతర్వాణి



'అందుకు రాజు- సెరూయా కుమారులారా, మీకును నాకును ఏమి పొందు? వానిని శపింపనియ్యుడు, దావీదును శపింపుమని యెహోవా వానికి సెలవియ్యగా-నీవు ఈలాగుననెందుకు చేయుచున్నావని ఆక్షేపణ చేయగలవాడెవడని చెప్పి...యెహోవా నా శ్రమను లక్ష్యపెట్టునేమో, వాడు పలికిన శాపమునకు బదులుగా యెహోవా నాకు మేలుచేయునేమో' (2 సమూయేలు 16:10). ఈ మాటలు దావీదు మహారాజు అన్నాడు. దావీదు తన కుమారుడైన అబ్షాలోము తనను చంపేందుకు కుట్రపడినప్పుడు కుమారుడి నుంచి తప్పించుకుని పారిపోతున్న సమయంలో షిమీ అనే వ్యక్తి దావీదుకు కలిగిన కష్టాన్ని బట్టి, అతడిని శపిస్తూ, దూషించాడు. ఆ సమయంలో సెరూయా కుమారుడైన అబీషై షిమీపై కోపాన్ని తెచ్చుకుని, అతడిని హతమార్చమంటావా? అని దావీదును అడిగాడు. ఈ సమయంలో మనమే అక్కడ ఉండివుంటే ఏం చేసేవారం? 'శభాష్ అతడు నన్ను తిట్టడమా, దూషించడమా! పైగా నేను ఒక ఉన్నతాధికారిని అని, వాడు నాశనం కావాలి' అని చెప్పేవారమేమో! తెలియదు. అయితే దావీదు దేవుడి హృదయానుసారుడు కాబట్టి కీడుకు ప్రతికీడు చేయలేదు, పగకు ప్రతీకారం తీర్చుకోలేదు. పైగా అబీషైనే గద్దించాడు. దేవుడే షిమీకి నన్ను శపించమని ఆజ్ఞాపిస్తే దాన్ని కాదనే అధికారం మనకు లేదు. కాబట్టి అతడి జోలి (షిమీ)కి వెళ్లవద్దని చెప్పాడు. తర్వాత దావీదు షిమీని క్షమించాడు. మన అనుదినజీవితంలో మనల్ని దూషించేవారు, మనపై చెడ్డగా మాట్లాడేవారు, మనల్ని అపార్థం చేసుకునేవారు, ఇంకా చెప్పాలంటే నిత్యం మనపై కోపాన్ని ప్రదర్శించేవారు ఉంటారు. వీరిమధ్యలోనే మన జీవితాన్ని కాదుకాదు విశ్వాసాన్ని కాపాడుకోవడం చాలాకష్టం. అయినా దేవుడికి 'స్తోత్రం', ఆయనే వీటన్నిటినీ భరించేశక్తిని ఇస్తాడు. షిమీ దావీదును శపిస్తుంటే, ఆ శాపం తనకు మేలు చేస్తుందని దేవుడిపై తనకున్న అపారమైన భక్తిని, విశ్వాసాన్ని చాటుకున్నాడు. మనం కూడా ఇలాంటి ఓర్పు, సహనాన్ని కలిగి జీవించాలి. మనకు నష్టం కలిగించినవారిని, మనమంటే గిట్టనివారిని మనం ఏమీ చేయలేం. వారిగురించి తప్పకుండా ప్రార్థించాలి. వారు మారుమనసు పొంది, రక్షించబడాలనే భారం మనకుండాలి. అపొస్తలుడైన పౌలు ఒక చక్కటి మాటను చెప్పాడు 'మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21). వీలైనంతవరకు వారిపట్ల మనం మేలు చేసేందుకు ప్రయత్నించాలే తప్ప వారికి కీడు జరగాలని, ఇబ్బంది పడాలని మాత్రం కోరుకోకూడదు. బహుశా వారిగురించి మనం ప్రార్థించాలనే దేవుడి సంకల్పం ఏమో తెలియదు. కాబట్టి ప్రభువు మనల్ని క్షమించినట్లుగా మనం కూడా ప్రతివారిని క్షమిస్తూ, వారిగురించి ప్రార్థిస్తూ, ముందుకు సాగిపోదాం.

**-పి.వాణిపుష్ప**

# ఇంట్లోనే దాబా రుచులు

రాత్రిపూట అలా టెర్రస్ మీద కబుర్లు కలబోసుకుంటూ అన్నం తింటే ఎంత బాగుంటుందో కదూ! సరదాగా దాబాకు వెళ్లే.. ఇంకా భేషుగ్గా ఉంటుది. దాబా స్టైల్ వంటలు మనింట్లోనే చేసి.. దాబా తింటే.. అదిరిపోదూ! ఇవి ప్రయత్నించండి మరి !

## మటన్ కర్రీ ..



**కావలసినవి :** మ్యారినేషన్ కోసం : మటన్- అర కిలో, పెరుగు-4 చెంచాలు, ఉప్పు-పావు చెంచా, కారం-చెంచా, పసుపు-అర చెంచా కూర చేసేందుకు: ఉల్లి తరుగు, టొమాటో ముక్కలు-అర కప్పు చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, నూనె-3 చెంచాలు, ధనియాల పొడపొడి, జీలకర్ర, జీలకర్రపొడి, గరంమసాలా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా చొప్పున, కారం, పసుపు-అర చెంచా చొప్పున, ఉప్పు- రుచికి తగినంత, వెల్లుల్లి తరుగు-ఒకటిన్నర చెంచా, కరివేపాకు- రెబ్బలు, ఎండుమిర్చి-2, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** మటన్ బాగా కడిగి, నీళ్ల వడకట్టాలి. అందులో పెరుగు, కారం, పసుపు, ఉప్పు వేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత కుక్కర్‌లో మాంసం, కొనినన నీళ్లు, కారం, పసుపు, ఉప్పు వేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత కుక్కర్‌లో మాంసం, కొన్ని నీళ్లు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా వేసి కలియతిప్పి, ఉడికించాలి. పాన్‌లో నూనె వేడయ్యాక.. జీలకర్ర, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను ఒక్కొక్కటిగా వేయాలి. గోధుమ రంగులోకి మారాక.. టొమాటో ముక్కలు జతచేసి, మెత్తగా అయ్యే వరకూ వేయించాలి. అందులో మసాలాతో ఉడికించిన మాంసాన్ని జతచేసి.. సన్న సెగ మీద ఉడికించాలి. పావు గంట తర్వాత దించేసి కొత్తిమీద తరుగు వేస్తే సరి. ఇక 'మటన్ కర్రీ' తిని ఆనందించడమే తరువాయి.

## సిమ్లా మిర్చి బేసన్ కర్రీ...



**కావలసినవి :** క్యాప్సికం-పావు కిలో, ఉల్లి తరుగు-ముప్పావు కప్పు, టొమాటో ముక్కలు- కప్పు, నూనె-4 టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి ముద్ద, శనగపిడి-టేబుల్ స్పూన్ చొప్పున, జీలకర్ర- చెంచా, ఇంగువ-చిటికెడు, ఉప్పు-రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావు కప్పు మసాలా కోసం: కశ్మీరీ కారం, ధనియాల పొడి-టేబుల్ స్పూన్ చొప్పున, మెంతి ఆకుల పొడి, గరంమసాలా-చెంచా చొప్పున, పెరుగు-అర కప్పు, పసుపు- అర చెంచా.

**తయారీ :** క్యాప్సికం కడిగి, ముక్కలు కోసుకోవాలి. పెరుగులో ధనియాల పొడి, మెంతి ఆకుల పొడి, కశ్మీరీ కారం, ఉప్పు, గరంమసాలా కలిపి.. మసాలా పేస్టు తయారుచేసి పక్కనుంచాలి. పాన్‌లో టేబుల్ స్పూన్ నూనెలో క్యాప్సికమ్ ముక్కలను మెత్తగా అయ్యేదాకా వేయించి, తీయాలి. అదే పాన్‌లో మిగిలిన 3 టేబుల్ స్పూన్ల నూనె వేసి.. జీలకర్ర, ఇంగువ, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి ముద్దలను వేయించాలి. లేత గోధుమ రంగులోకి మారాక.. శనగపిండి, టొమాటో ముక్కలు, ఉప్పు వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా అయ్యాక, అర కప్పు నీళ్లు, మసాలా పేస్టు జతచేయాలి. మూడు నిమిషాల తర్వాత వేయించిన క్యాప్సికమ్ ముక్కలు వేయాలి. ఇంకో రెండు నిమిషాలుంచి దించేసి.. కొత్తిమీర తరుగు చల్లితే సరి.. ఘుమఘుమలాడే 'సిమ్లా మర్చి బేసన్ కర్రీ' తయారైపోతుంది.

## శామ్ సవేరా కోఫ్తా



**కావలసినవి :** పనీర్-పావు కిలో, పాలకూర తరుగు-2 కప్పులు, ఉల్లి తరుగు - అరకప్పు, టొమటో ముక్కలు-ముప్పావు కప్పు, పిచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, వెన్న-4 చెంచాలు, పంచదార, మిరియాల పొడి, గరంమసాలా, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా చొప్పున, జీడపప్పులు-10, ఉప్పు-రుచికి తగినంత, జీలకర్ర, కారం, మెంతి ఆకుల పొడి-2 చెంచాల చొప్పున, బిర్యానీ ఆకు-1, యాలకులు-2, దాల్చినచెక్క-అంగుళం ముక్క, నూనె-6 చెంచాలు, వేయించిన శనగపిండి-చారెడు.

**తయారీ :** పనీర్‌ను సన్నగా తరగాలి. పాలకూరలో తగినన్ని నీళ్లు, పంచదార వేసి ఒక నిమిషం ఉడికించాలి. చల్లారాక.. గ్రైండ్ చేయాలి. పాన్‌లో 2 చెంచాల నూనె వేడయ్యాక.. చెంచా జీలకర్ర, పాలకూర పేస్టు, వేయించిన శనగపిండి, కారం వేసి కలిపి, సన్న సెగ మీద ఉడికించాలి. ఒక పళ్లెంలో పనీర్ తరుగు, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మెత్తటి పిండలా అయ్యాక..చిన్న ఆల్స్‌లా చేసుకోవాలి. వీటిని పాలకూర మిశ్రమంలో వేసి కలియతిప్పి.. దగ్గరగా అయ్యాక దించేయాలి. కడాయిలో సంగం వెన్న వేడయ్యాక మిగిలిన జీలకర్ర, బిర్యానీ ఆకు, యాలకులు, దాల్చినచెక్క వేయాలి. అవి వేగాక.. అల్లం వెల్లుల్లి ముద్ద,ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలను వేయించాలి. దానికి జీడిపప్పులు, టొమాటో ముక్కలు, ఉప్పు, మిరియాల పొడి, గరంమసాలా, ఒకటిన్నర కప్పుల నీళ్లు జతచేసి ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో మిగిలిన నూనె, వెన్న వేసి..టొమాటో మిశ్రమాన్ని వేయించాలి. నిమిషం తర్వాత.. ధనియాల పొడి, మెంతి ఆకులపొడి జతచేసి కలపాలి. ఇందులో పాలకూరగ్రేవీతో సమా కోఫ్తాలను వేసి..రెండు నిమిషాల తర్వాత దించేస్తే సరిపోతుంది.

## పనీర్ భుర్జీ...



**కావలసినవి :** టొమాటో ముక్కలు-2 కప్పులు, ఉల్లి తరుగు-కప్పు, సన్నగా తరిగిన క్యాప్సికం ముక్కలు-అర కప్పు, పనీర్-పావు కిలో, వెన్న-3 చెంచాలు, నూనె-2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర-చెంచా, శనగపిండి-2 చెంచాలు, అల్లం వెల్లుల్లి ముద్ద-టేబుల్ స్పూన్, గరంమసాలా, జీలకర్రపొడి-అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కారం, ధనియాల పొడి, మెంతి ఆకులపొడి- చెంచా చొప్పున, ఉప్పు- రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావు కప్పు.

**తయారీ :** పనీర్‌ను తరిగి ఉంచుకోవాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి ముద్దలను దోరగా వేయించాలి. అందులో పసుపు, శనగపిండి, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి జతచేసి సన్న సెగ మీద వేయించాలి. మంచి వాసన వస్తుండగా.. టొమాటో ముక్కలు, అవి కాస్త వేగిన తర్వాత క్యాప్సికం ముక్కలు వేయాలి. మెత్తగా ఉడికిన తర్వాత.. కప్పు నీళ్లు జతచేయాలి. చికనకబడ్డాక.. పన్నీర్ తరుగు, గరంమసాల , మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి.. కలియ తిప్పాలి. రెండు నిమిషాల తర్వాత దించేస్తే.. వారెవా అనిపించే పన్నీర్ భుర్జీ' రెడీ.

## సేవ్ టమాటర్ సబ్జీ..



**కావాలసినవి :** టొమాటో గుజ్జు-4 కప్పులు, ఉల్లి తరుగు-2 కప్పులు, కారప్పూస (సేవ్)- కప్పున్నర , అల్లం తరుగు-2 చెంచాలు, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, కారం, ధనియాల పొడి, ఆవాలు, జీలకర్ర, జీలకర్రపొడి, మెంతి ఆకుల పొడి-చెంచా చొప్పున, పసుపు-అర చెంచా, ఎండుమిర్చి-2, ఇంగువ-పావు చెంచా, పంచదార-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు-అరకప్పు, ఉప్పు-రుచికి తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** పాన్‌లో నూనెవేడయ్యాక ఆవాలు వేయాలి. అవి చిటపట లాడుతున్నప్పుడు జీలకర్ర, ఎండు మిర్చి, అల్లం తరుగు, పచ్చిమర్చి ముక్కలు, ఇంగువ, టొమాటో ముక్కలు వేయాలి. అర నిమిషం తర్వాత.. పసుపు, ధనియాల పొడి, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, మెంతి ఆకుల పొడి, పంచదార, కప్పు నీళ్లు జతచేసి సన్నసెగ మీద ఉడికించాలి. మధ్యలో కలియ తిప్పుతుండాలి. లేదంటే సమంగా ఉడకదు, అడుగంటిపోతుంది కూడా. కూర చక్కగా ఉడికిందనుకున్నాక.. కారప్పూస వేసి మగ్గనివ్వాలి. రెండు నిమిషాల తర్వాత దించేసి..కొత్తిమీర తరుగు చల్లితే సరి.. నోరూరించే 'సేవ్ టమాటర్ సబ్జీ'

## సొరకాయ వైద్యం

♦ పిచ్చి సొరకాయ రసం తల్లిపాలతో కలిపి సమానం. ♦ టిబి వ్యాధి గలవారికి సొరకాయ రసాన్నిస్తే దగ్గుతగ్గి బరువు పెరుగుతారు. ♦ పిచ్చిసొరకాయ రసంలో కొద్దిగా తేనె తీసుకుంటే కడుపులో మంట తగ్గటమే కాకుండా గొంతు సంబంధబాధలు కూడా తగ్గుతాయి. ♦. సొరకాయరసం మూత్ర సంబంధ వ్యాధులను నివారిస్తుంది.

# ఆట



పారిస్‌లో అట్టహాసంగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభోత్స దృశ్యం

# ఒలింపిక్స్‌లో గురి తప్పిన తూటా

## పతక రేసు నుండి భారత్ జోడీ షూటర్లు ఔట్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో తొలి రోజు భారత్ షూటర్లకు శుభారంభం లంభించ లేదు. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనే భారత్ షూటర్ జోడీలు విఫలం కావడంతో ఒలింపిక్స్ పతకాల రేస్ నుండి వైదొలగాల్సి వచ్చింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ విభాగాంలో పోటీపడే అర్హత సాధిస్తాయి. అయితే భారత్ షూటింగ్ జోడీలు ఈ అడ్డంకిని దాటలేకపోయారు. చైనా, కొరియా, కజకిస్థాన్, జర్మనీ టాప్ 4లో నిలిచాయి. ఈ నేపథ్యంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ ఈవెంట్ గోల్డ్ మెడల్ రౌండ్‌లో చైనా-కొరియా అమీతుమీ తేల్చుకోనుండగా, కాంస్య పతక పోరులో కజకిస్తాన్ జర్మనీతో



భారత్ షూటర్లు పూర్తిగా నిరాశపరిచారు. రమిత-అర్జున్ బబుతా, ఎలవెనిల్ వలరివన్-సందీప్ సింగ్ జోడీలు ఫైనల్స్‌కు వెళ్లడంలో విఫలమయ్యారు. ఫలితంగా ఈ ఈవెంట్లలో భారత్ పతక రేసు నుండి నిష్క్రమించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో రమిత-అర్జున్ బబుతా జోడీ ఓవరాల్‌గా 628.7 స్కోర్‌తో ఆరో స్థానంలో నిలిచింది. మరో జోడీ వలరివన్-సందీప్ సింగ్ ద్వయం 626.3 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. దీంతో టాప్-4లో ఉన్నన వారు ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. నిబంధనల ప్రకారం క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-4లో నిలిచిన నాలుగు జోడీలు మాత్రమే పసిడి, రజత, కాంస్య పతకాల కోసం తలపడనుంది. మరోపక్క 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ పురుషుల విభాగంలో సరబ్‌జోత్ సింగ్, అర్జున్ చీమాలు కూడా ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించా లేకపోయారు. ఒక్క పాయింట్ తేడాతో సరబ్‌జోత్ సింగ్ ఫైనల్‌కు క్వాలిఫై కాలేకపోయాడు. ఇక రోయింగ్ మెన్స్ సింగిల్ స్కల్స్ హీట్స్‌లో భారత్ అథ్లెట్ బాలరాజ్ పన్వర్ నాలుగో స్థానంలో నిలిచాడు. హీట్ 1లో అతడు 7:07.11 నిముషాల్లో రేసును కంప్లీట్ చేశాడు. దీంతో నాలుగో స్థానంలో ఉండటం వల్ల రెపిచేజెస్ రౌండ్‌కు చేరుకున్నాడు. అంటే సెమీ ఫైనల్ లేదా ఫైనల్‌కు వెళ్లేందుకు అతడికి మరో ఛాన్స్ దక్కింది.

# శుభ్‌మన్‌కు మళ్లీ ప్రమోషన్

## ఈ సారి బుమ్రాకు షాక్!

**ఢిల్లీ:** ప్రస్తుతం భారత్ జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. దీని తర్వాత టీమిండియా బంగ్లాదేశ్‌కు టూర్ వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిథి బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. అయితే ఈ సిరీస్‌కు ముందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఓ కీలక నిర్ణయం తీసుకుంటోంది. టెస్టు క్రికెట్‌లో టీమిండియా వైస్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ శుభ్ మన్ గిల్‌ను నియమించాలని క్రికెట్ బోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే టీ 20



లు, వన్డేల్లో భారత్ జట్టు వైస్ కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు క్రికెట్ బోర్డుకు ఇప్పటికే అప్పగించింది. అయితే ఆల్‌ఫార్మాట్లలో టీమిండియా వైస్ కెప్టెన్సీ బాధ్యతలను గిల్‌కు అప్పగించే దిశగా భారత్ క్రికెట్ బోరుడ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే టెస్టుల్లో భారత్ వైస్ కెప్టెన్‌గా ఉన్న స్పీడ్ స్టార్ జస్ప్రిత్ బుమ్రాను తప్పించి, గిల్‌ను రోహిత్ శర్మ డిప్యూటీగా నియమించాలని బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. ఇక శ్రీలంకతో టీ 20 సిరీస్ నుండి భారత్ వైట్‌బాల్ వైస్ కెప్టెన్‌గా గిల్ ప్రయాణం శనివారం మొదలైంది. స్టార్ ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యాపై వేటు వేసి మరీ వైఎస్ కెప్టెన్సీ బాధ్యతలను క్రికెట్ బోర్డు శుభ్‌మన్‌కు అప్పగించింది. ఇక కెప్టెన్‌గా కూడా గిల్ ఆకట్టు కున్నాడు. అతడి సారధ్యంలోనే జింబాబ్వేతో టీ 20 సిరీస్‌ను భారత్ 4-1తో సొంతం చేసుకుంది. కాగా శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు సారధ్యం వహిస్తున్నాడు.



# భారత్, శ్రీలంక మధ్య బిగ్ ఫైట్

## నేడే ఆసియా కప్ తుది పోరు

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024 ముగింపు దశకు చేరుకుంది. ఈ నెల 28వ తేదీ ఆదివారం భారత్, శ్రీలంక మధ్య తుది పోరు జరగనుంది. భారత్, పాకిస్థాన్ మహిళా జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ ఉంటుందని భావించినా, అనూహ్యంగా శ్రీలంక తెరపైకి వచ్చింది. పాకిస్థాన్‌తో ఉత్కంఠ భరితంగా జరిగిన సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లో సొంత గడ్డ మీద శ్రీలంక 3 వికెట్ల తేడాతో నెగ్గింది. పాకిస్థాన్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లంక విజయంలో కెప్టెన్ చమరీ ఆటపట్టు 63 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి విజయంలో ప్రధానపాత్ర పోషించింది. మరోవైపు పాక్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగనచేయడంతో లక్ష్య ఛేదనలో శ్రీలంక తొలుత తడబడింది. దీని నుండి కోలుకోవడంతో మ్యాచ్ చివరి ఓవర్‌కు చేరింది. ఫలితంగా ఒక బంతి ఉండగానే శ్రీలంక అనూహ్యంగా విజయం సాధించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్ శ్రీలంకతో టైటిల్ పోరులో తలపడనుంది.

# ఇంగ్లండ్ చివరి టెస్టులో రాణించిన వెస్టిండీస్

## 282 పరుగులతో ఆలౌట్



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతునన చివరిదైన మూడో టెస్టులో వెస్టిండీస్ బ్యాటర్లు అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. విండీస్ బ్యాటర్లు బ్రాత్‌వైట్ 61 పరుగులు, 8 ఫోర్లు, హోల్డర్ 59 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శనివారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన కరేబియన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 75.1 ఓవర్లలో 282 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. మిడిలార్డర్‌లో జోషువా సిల్వా 49 పరుగులు, 3 ఫోర్లుతో రాణించాడు. ఒక దశలో 76/1గా ఉన్న విండీస్ 115/5 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. అనంతరం జోషువా, హోల్డర్లు ఆరో వికెట్‌కు 109 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దారు వోక్స్ (3/69) ఈ జోడీని విడగొట్టి విండీస్ పతనానికి శ్రీకారం చుట్టాడు. అట్కిన్సన్ (4/67) కీలకమైన వికెట్లు తీసి విండీస్ ఆట కట్టించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 38 పరుగులు చేసింది. కాగా మూడు టెస్టులు ఆడేందుకు వెస్టిండీస్ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ?ఇందులో భాగంగా తొలిరెండు టెస్టుల్లో ఆతిథ్య ఇంగ్లండ విజయ భేరి మోగించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో మూడో టెస్టులోనైనా గెలిచి క్లీన్ స్వీప్ గండం నుండి తప్పించుకోవాలని వెస్టిండీస్ పట్టుదలగా ఉంది. అందుకు అనుగుణంగా బర్మింగ్‌హాంలో అడుగులు వేస్తోంది.

# క్వాలిఫయర్స్‌లో మనూ అదుర్స్

## సింగిల్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లిన షూటర్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అందరూ ఆదిలోనే వెనక్కి తిరగ్గా, ఎట్టకేలకు ఎయిర్ పిస్టల్ ఈ వెంట్‌లో ఒకరు ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. భారత్ షూటర్ మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటలో క్వాలిఫయర్స్‌లో అద్భుతమైన ప్రదర్శతో అదరగొట్టి ఫైనల్‌కు అర్హత సాధించింది. 580.27 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఎయిర్ పిస్టల్ సింగిల్స్‌లో 20 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన భారత్ షూటరూ మను రికార్డు సృష్టించింది. మనూ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆరు సిరీస్‌లకు సంబంధించి మొదటి సిరీస్‌లో 97 పాయింట్లు, రెండో సిరీస్‌లో 97 పాయింట్లు, మూడో సిరీస్‌లో 98 పాయింట్లు, నాల్గో సిరీస్‌లో 96 పాయింట్లు, ఐదో సిరీస్‌లో 96 పాయింట్లు, ఆరవ సిరీస్‌లో 96 పాయింట్లు సాధించింది. మొదటి మూడు సిరీస్‌లలో సాధించిన పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో చేరింది. అనంతరం అదే జోరు కొనసాగించిన మనూ మూడో స్థానం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను బాకర్ సాధించిన 27 బుల్‌సీలే అత్యధికం, ఇతర షూటర్లు ఈ స్థాయిలో బుల్‌సీలు సాధించ లేకపోవడం గమనార్హం. కాగా 2004 ఒలింపిక్స్‌లో ఇదే విభాగంలో సుమా శిరూర్ ఫైనల్‌కు చేరింది.

# గోల్డ్ బాండ్స్‌తో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 27:** భారతదేశంలో బంగారం వినియోగం తారాస్థాయిలో ఉంటుంది. ముఖ్యంగా ప్రపంచ దేశాలతో పోటీపడేలా భారత్‌లో బంగారం వినియోగం ఉంటుంది. ఇతర దేశాల్లో ఆభరణాల కింద తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి మార్గంగానే వినియోగిస్తూఉంటారు. కానీ భారతదేశంలో తరతరాలు ఆభరణాల బంగారం వినియోగం మాత్రమే అధికంగాఉంది. దీంతో కేంద్రప్రభుత్వం భౌతిక బంగారానికి ప్రత్యామ్నాయంగా పెట్టుబడి మార్గంగా ఉపయోగపడేలా సావరిన్ గోల్డ్ బాండ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బాండ్స్ బంగారం ధర ఆధారంగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ బాండ్స్ కొనుగోలు చేస్తే వార్షిక రాబడి వస్తుంది. అలాగే బంగారం ఆభరణాలు చేయించుకుంటే తరుగు, మజూరీ ఛార్జీలను కూడా ఆదా చేసుకోవచ్చు.



ఈ నేపథ్యంలో తక్కువ కాలంలో ఈ బాండ్లు అధిక ప్రజాదరణ పొందాయి. అయితే కేంద్ర బడ్జెట్ ప్రభావంతో బంగారం ధర 10 గ్రాములకు దాదాపు మూడు వేలు తగ్గింది. అయితే ఈబాండ్లు కొనుగోలు చేసిన వారికి ధర తగ్గడం వల్ల నష్టం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌జిబిల వల్ల వచ్చే రాబడితోపాటు ప్రయోజనాలను తెలుసుకుందాం. ఎస్‌జిబికి సంబంధించిన యూనిట్ ఒకగ్రాము బంగారాన్ని సూచిస్తుంది. అలాగే ఇవి పెట్టుబడిదారులకు అంతర్లీన బంగారం విలువపై ఆదాయాన్ని పొందే అవకాశాన్ని అందిస్తాయి. ఎస్‌జిబిలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. అలాగే పెట్టుబడిదారులకుజారీచేసిన బాండ్ ముఖ విలువలో 2.5శాతం వడ్డీ ఆదాయాన్ని అందిస్తాయి. అందువల్ల భౌతిక బంగారంపై పెట్టుబడితో పోలిస్తే ఎస్‌జిబిలు మెరుగైన లాభాన్ని అందిస్తాయి. ఈ నేపథ్యంలో 10గ్రాముల ఫిజికల్ గోల్డ్ రాబడితో 10యూనిట్ల ఎస్‌జిబిల కొనుగోలుతో వచ్చే లాభనష్టాలను పరిగణలోకి తీసుకుంటూ నాలుగేళ్ల క్రితం పది గ్రాముల బంగారం విలువ జిఎస్‌టితో కలిపి రూ.56,450గా ఉంది. మనం అప్పుడు బంగారం ధరను ఇప్పటి ధరను పోలిస్తే ప్రస్తుతం బంగారం ధర రూ.75,280గా ఉంది. అంటే నాలుగేళ్లలో రూ.18,830 రాబడిని అందించింది. ఇక బాండ్ల విషయానికి వస్తే బంగారం ధర పెరుగుదలకు అనుగుణంగా రాబడిని అందించినా బంగారం పెట్టుబడిపై పెట్టుబడిదారులకు 2.5శాతం సొమ్ము వడ్డీగా లభించింది.

# ఆగస్టు 1న ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ!

**ముంబై, జులై 27:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 1న ఇది ఐపిఒకు వచ్చేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఈ ఇష్యూ ఆగస్టు 2 నుంచి ఆగస్టు 6వరకు పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే అవకాశం ఉందని, అలాగే మార్కెట్లో లిస్టింగ్ ఆగస్టు 9న జరగవచ్చని సంబంధిత వర్గాల వారు తెలిపారు. అయితే ఈ విషయంపై ఓలా ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు రావాలని విస్తృతంగా ఎదురుచూస్తుంది. దీని కోసం తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని డిసెంబర్ 22, 2023న మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దాఖలు చేసింది. అప్పటి నుంచి వివిధ కారణాలతో ఐపిఒ వాయిదా పడుతూ రాగా, తాజాగా ఆగస్టు 1న వస్తుందని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేశాయి. ఈఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9.52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెట్టిన ఆల్ఫైన్, మ్యాట్రిక్స్ 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారావచ్చిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జులై 27:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడడానికి భారత్ కృషి చేస్తున్న తరుణంలో దానికి మద్దతుగా విదేశీ పెట్టుబడిదారులు కూడా భారీగా భారత్ ఈక్విటీల్లో కొనుగోళ్లు జరుపుతున్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ నుంచి వచ్చిన తాత్కాలిక డేటా ప్రకారం, జులై నెలలో 26నాటికి ఈక్విటీలో రూ.33,688కోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అలాగే డెట్ మార్కెట్లోకి రూ.19,222 కోట్లు వచ్చాయి. దీంతో

# ఈక్విటీల్లోకి రూ.33వేల కోట్ల ఎఫ్‌పిఐలు




మొత్తం ఈ నెలలో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు రూ.52,910 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. భారత్ ఆర్థికవ్యవస్థ మెరుగ్గా ఉండడం, ఎన్నికల అనంతరం కేంద్రంలో ప్రధాని మోడీ నేతృతంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి రావడం, యూనియన్ బడ్జెట్ 2024-25 కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీగా ఇన్వెస్ట్ చేశారు. అయితే ఇటీవల బడ్జెట్‌లో స్వల్ప కాలిక మూలధన లాభాలపై పన్నును 15శాతంనుంచి 20శాతానికి, దీర్ఘ కాలిక మూలధన లాభాల పన్నును10శాతంనుంచి 12.5 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. దీంతో ఇది ఎఫ్‌పిఐలకు పెద్ద అడ్డంకిగా మారి తమ పెట్టుబడులు తిరిగి ఉపసంహరించుకునే అవకాశం ఉంది. అయితే ఈ ధోరణి స్వల్ప కాలికంగా మాత్రమే ఉంటుందని, రాను రాను ఈక్విటీల్లోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఎన్నికల ఆందోళనలతో మే నెల రూ.25,586 కోట్లు, ఏప్రిల్‌లో రూ.8,700 కోట్లకుపైగా ఎఫ్‌పిఐలు తమ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.

**ముంబై, జులై 27:** ప్రస్తుతం పరారీలో ఉన్న బిలియనీర్ విజయ్ మాల్యాపై భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి కఠిన చర్యలు తీసుకుంది. ఆయన దేశాన్ని విడిచిపెట్టిన దాదాపు 8యేళ్ల తర్వాత ప్రస్తుత చర్యలు వచ్చాయి.

# విజయ్ మాల్యాకు సెబి కఠిన ఆంక్షలు



తాజా ఆంక్షల ప్రకారం విజయ్ మాల్యా తప్పుడు లావాదేవీలకు పాల్పడినందుకు మూడేళ్లపాటు స్టాక్ మార్కెట్లలో ఎటువంటి లావాదేవీలు చేయకుండా నిషేధం విధించినట్లు సెబి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. విదేశీ సంస్థలు, బ్యాంకుల ద్వారా అక్రమ లావాదేవీలు జరిపి లాభాలు ఆర్జించడం ద్వారా విజయ్ మాల్యా తన కంపెనీల షేర్ల ధరలను పెంచారని సెబి పేర్కొంది. మాల్యాపై నిషేధం విధించడంతో పాటు భారతదేశంలోని షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో విజయ్ మాల్యా వాటాలను సెబి స్తంభింపచేసింది. దీనికి తోడు ఇప్పుడు మాల్యా దేశంలోని ఏ లిస్టెడ్ భారతీయ కంపెనీకి డైరెక్టర్‌గా చేరటం కుదరదని సెబి నిషేధించింది. సెబి నిబంధనల ప్రకారం భారతదేశం వెలుపల నివాసం ఉన్న వ్యక్తులు మాత్రమే ఎఫ్ఐఐ ద్వారా భారత మార్కెట్లో పెట్టుబడి పెట్టవచ్చు. అయితే విజయ్ మాల్యా ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది. విజయ్ మాల్యా రిజిస్టర్డ్ సంస్థల ద్వారా తన పేరు, గుర్తింపును దాచిపెట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడులను దుర్వినియోగం చేశారని సెబి తన విచారణలో గుర్తించింది. జనవరి 2006 నుంచి డిసెంబర్ 2008 వరకు మాల్యా మోసపూరిత లావాదేవీల ద్వారా 5.7 మిలియన్ డాలర్లు సంపాదించినట్లు సెబి తన దర్యాప్తులో కనుగొంది. దేశంలో కింగ్‌ఫిషర్ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్‌లో 68యేళ్ల విజయ్ మాల్యాకు 8.1శాతం వాటాను కలిగి ఉన్నారు. అలాగే స్మిర్నాఫ్ వోడ్కా తయారీ సంస్థ యునైటెడ్ స్పిరిట్స్‌లో 0.01శాతం వాటాను కలిగి ఉంది. విజయ్ మాల్యా బ్యాంకులకు దాదాపు రూ.9వేల కోట్లు బకాయిపడగా వీటిని చెల్లించకుండా 2016 మార్చిలో దేశం విడిచి యూకే వెళ్లిపోయారు. ప్రస్తుతం రూ.180 కోట్ల రుణ ఎగవేత కేసులో విజయ్ మాల్యాపై ప్రత్యేక సిబిఐ కోర్టు జులై 1న నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని తెలిసింది.

**ముంబై, జులై 27:** ప్రైవేట్ ఈక్విటీ మేజర్ అడ్వెంట్ ఇంటర్నేషనల్ నుంచి భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్ (బిఎస్‌వి) లిమిటెడ్‌లో 100శాతం వాటాను సుమారు రూ.13,630 కోట్లకు కొనుగోలు చేయడానికి కచ్చితమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ తెలిపింది. 'ఈ వ్యూహాత్మక చర్య మ్యాన్‌కైండ్ ఫార్మాకు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఇది


# బిఎస్వీలో మ్యాన్‌కైండ్ వాటా కొనుగోలు..

భారతీయ మహిళల ఆరోగ్యం, సంతానోత్పత్తి ఔషధాల మార్కెట్‌లో మార్కెట్‌లీడర్‌గా నిలిచింది. అలాగే క్లిష్టమైన సంరక్షణలో ఇతర హై ఎంట్రీ బారియర్ ఉత్పత్తులను స్థాపించిన సంక్లిష్టమైన ఆర్అండ్‌డి టెక్ ప్లాట్ ఫారమ్‌లతో యాక్సెస్ చేస్తుంది అని మ్యాన్‌కైండ్ తెలిపింది. మెరుగైన రోగి ఫలితాలను అందించిన అనేక మొట్టమొదటి రకం దేశీయంగా అభివృద్ధి చెందిన సంక్లిష్ట చికిత్సలను కలిగి ఉన్న కొన్ని భారతీయ కంపెనీలలో ఒకటిగా మేము గర్విస్తున్నాము. ఈ సముపార్జన అత్యాధునిక ఉత్పత్తులను తీసుకురావడం, భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది రోగులకు మా యాక్సెస్‌ను విస్తరించడంలో మా నిబద్ధతను బలపరుస్తుంది అని బిఎస్‌వి సిఇఒ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ నవాంగుల్ అన్నారు. విశిష్ట వ్యాపారాలను గుర్తించడం, పెంపొందించడం, అధిక-నాణ్యత నిర్వహణ బృందాలతో కలిసి పని చేయడం, ఈ వ్యాపారాలను గౌరవప్రదమైన పరిశ్రమగా నిర్మించడం వంటి మా విధానానికి నిదర్శనం. నాయకులు, బిల్డింగ్ బ్లాక్స్ స్థానంలో, మ్యాన్‌కైండ్ ఫార్మా, బిఎస్‌వి మేనేజ్‌మెంట్ బృందం భారతదేశంలోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒక దానిని నిర్మించడానికి వేగవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని మేము విశ్వసిస్తున్నాము అని మేనేజింగ్ పార్టనర్, అడ్వెంట్ ఇండియా హెడ్ శ్వేతా జలన్ తెలిపారు.




**న్యూఢిల్లీ, జులై 27:** భారత్‌లో ఆన్‌లైన్ విడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మార్కెట్ 2028 నాటికి దాదాపు రూ.1.08 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తుందని ఒక నివేదిక తెలిపింది. రానున్న నాలుగేళ్లలో ఈ పరిశ్రమలో 2.8 లక్షల ఉద్యోగాలు వస్తాయని పేర్కొంది. నివేదికలోని వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో విడియో మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ రంగంలో సేవలందిస్తున్న

# విడియో స్ట్రీమింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు..



కంపెనీలు అమలు చేస్తున్న ప్రీమియం వల్ల విడియో ఎంటర్‌టైన్‌మెంట్ ఎకానమీ 2028 నాటికి 8శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా. 2018లో ఈ ఇండస్ట్రీ మార్కెట్ విలువ రూ.27 వేల కోట్లుగా ఉంది. 2023లో ఇది రూ.48 వేల కోట్లకు పెరిగింది. 2028 నాటికి విడియో స్ట్రీమింగ్ మార్కెట్ విలువ రూ.1.08 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. దాని వల్ల దాదాపు 2.8లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.